
# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 9 ★ సెప్టెంబరు 1978




## ఇదా ఆదర్శం?

అంత చిన్న
వయసు నుండే
అబ్బాలట దైవభక్తి।
పురాణాల
సారమంత
పురిటిలోనే
పోయాలట।
వర్ణాశ్రమ
ధర్మాలను
నిర్ణయించి
చెప్పాలట।
భజనలు సంకీర్తనల్ని
భక్తి మీర
నేర్వాలట।
బాబా తిరు మంత్రాలే
భావి దీర్పు బాటలట।
ఆహా.... యేం
ఆదర్శం।
ఓహో .... యేం
అభ్యుదయం।

-శ్రీ డి.ఎస్.ఆర్.

ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక
EDUCATIONAL MONTHLY

# ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## ఆకులవారి వీధి, విజయవాడ - 2

## గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ - ముఖ్యమంత్రిగారికి

# సమస్యల పత్రము

అయ్యా,

ఉపాధ్యాయులకు లోగడ ప్రభుత్వము యిచ్చిన అనేక హామీలు అమలు జరుపకపోవుట ప్రభుత్వోద్యోగులకు ఉన్న సౌకర్యములు స్థానిక సంస్థల మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు లేకపోవుటవలన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు

వాటిని పరిష్కరించుకోవాలని 1978 ఫిబ్రవరి 13 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరు కార్యాలయములముందు రెండువేలమంది ఉపాధ్యాయులు ధర్నాచేసి తమ కోర్కెలు పరిష్కరింపమని కోరిరి. అయినా చాలా సమస్యలు అపరిష్కృతంగానే వున్నవి. చివరకు 1978 సెప్టెంబరు 8న ఉపాధ్యాయులు అసెంబ్లీ ముందు ప్రదర్శన చేయాలని నిర్ణయించుకొన్నారు. వెంటనే తాము జోక్యము కల్పించుకొని సమస్యలు పరిష్కరింపకోరుచున్నాము.

## పరిష్కరించవలసిన సమస్యలు

1. విద్యాబిల్లు ఉపాధ్యాయసంఘాల సూచనలతో వెంటనే చట్టం చేయాలి.

2 రిటైర్‌మెంటు వయసు 60 సం॥లకు పెంచాలి.

3. పే కమిటీ తాత్కాలిక రిపోర్టు తక్షణంరప్పించి అమలు జరపాలి. పూర్తి రిపోర్టు త్వరలో ప్రకటించాలి.

4. 1968 పూర్వపు ఎరియర్సు వెంటనే విడుదలచేసి ఉపాధ్యాయులకు చెల్లించాలి

5. ఎయిడెడ్ టీచర్లకు నెలమొదటి తేదీకి చెక్కులద్వారా జీతాలు చెల్లించాలి. కుటుంబ సంక్షేమ పథకం అన్వయించాలి. 1958 రీఫిక్సేషన్‌కు ఉత్తర్వులివ్వాలి.

6. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక పాఠశాలల్లో 1:20, సెకండరీ స్కూళ్ళల్లో 1:30 ఏజన్సీ స్కూళ్ళల్లో 1:10గా నిర్ణయించి అమలు జరపాలి.

7. అన్‌ఎయిడెడ్ పాఠశాలలన్నింటిని ఎయిడెడ్‌లోనికి వెంటనే మార్చి అక్కడ పనిచేయు టీచర్లకు అన్ని సౌకర్యాలు అన్వయించాలి.

8. అన్ని మేనేజిమెంట్లలోని పాఠశాలలన్ని ప్రభుత్వం తీసుకొని చట్టబద్ధమైన విద్యాబోర్డులకు అప్పగించాలి.

9 1969 నుండి లిబరలైజ్‌డ్ పెన్షన్ అమలు పరచాలి. రిటైరైన రోజునే గ్రాట్యుటీ, పెన్షన్ ఆర్డర్లు ఇవ్వాలి. ఇచ్చేవరకు సర్వీసు కంటిన్యూ చేయాలి. దఫదఫాలుగా రెండుసార్లు పెరిగిన డి ఎ పెన్షనర్లకు చెల్లించాలి. మినిమం పెన్షన్ రు.100/-అమలు పరచాలి. అక్టోబరు 1 తర్వాత రిటైరైన వారిని విద్యా సంవత్సరం ఆఖరు వరకు కంటిన్యూ చేయాలి.

10. అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడ్ వర్తింపజేయాలి. 1974 నుండి నేటివరకు రావలసిన పోస్టులు విడుదల చేయాలి.

11. అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు పూర్తి జీతంపై ట్రయినింగు ఇవ్వాలి. వెంటనే అదనపు ట్రయినింగు సెంటర్లు నెలకొల్పి శిక్షణావకాశాలు కల్పించాలి.

12. మిగిలిన ఇన్‌సర్వీసు బి.యి.డి.లను వెంటనేఅప్‌గ్రేడ్ ...76నుండి వర్తింపజేయాలి.

... అన్ని యు.పి. స్కూళ్ళలో గ్రేడ్ II హిందీ, తెలుగు పండిట్స్ పోస్టులు సృష్టించాలి పార్ట్‌టైం హిందీ పండితులను ఫుల్‌టైం పండిట్స్‌గా నియమించాలి. జడ్ పి లో ఖాళీ పోస్టులు వచ్చినప్పుడల్లా నియామకాల్లో వారికి ప్రాధాన్యతనివ్వాలి

14. బిడ్డల విద్యా సౌకర్యములను ఆదాయ పరిమితి లోగడ పెంచినఆరువేలు అందరికివర్తింపజేస్తూ, దానిని పదివేలకుపెంచాలి.

15. పి.యఫ్. ఎకౌంట్లు సమితులలో ఉంచి, వడ్డీ రే... పెంచాలి.

16 నాన్ డి యస్ సి. ఉపాధ్యాయుల సర్వీసు నియామ... తేదీనుండి రెగ్యులరైజ్ చేయాలి.

17, ఉపాధ్యాయులందరికీ ఇంటిఅద్దె అమలు జరపాలి.

18. ఆర్ట్, క్రాఫ్ట్ తదితర ఉపాధ్యాయులకు గ్రేడ్ I ప్రమోషన్‌కు అవకాశాలు కల్పించాలి.

19. అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.

20. తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల హెడ్మాస్టర్స్ ప్రమోషన్లలో రేషియో పద్ధతి కొనసాగింపబడుచున్నది అందువల్ల సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. ప్రస్తుత రేషియో పద్ధతి కొనసాగిస్తూనే అదే సర్వీసుగల ప్రభుత్వోపాధ్యాయులందరికి, అదేజీతం గల్గిన అదనపు పోస్టులు సృష్టించి సీనియారిటీకి న్యాయం కల్గించాలి

21. శ్రీ బాపి జు ధర్మసంస్థల విద్యాలయాలను ప్రభుత్వ స్వాధీనంచేసుకొనక పూర్వపు ప్రత్యేకాధికారి పాలనా కాలంలో టీచర్లకు జీతాలు చెల్లింపక బ్రేకువచ్చింది. సదరు కాలం జీతం వెంటనే చెల్లించాలి

22. జూనియర్ కాలేజీ ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధం చేయాలి వారికి యు జి సి. స్కేళ్ళను వర్తింపజేయాలి డిగ్రీకాలేజీ లెక్చరర్ల ప్రమోషన్‌లో ఫస్ట్ ప్రిఫరెన్సు ఇవ్వాలి. జూనియర్ కాలేజీలో పనిచేస్తున్న సెకండరీ స్టాఫ్‌ను వెంటనే ప్రభుత్వ సర్వీ... లోనికి విలీనం చేయాలి.

23. ప్రభుత్వోద్యోగులకున్న సరెండర్ లీవు, పండ... అడ్వాన్స్, నిల్వవున్న శలవు జీతం, మెడికల్ అలవెన్సులు, విద్యా... కన్సెషన్లు వాలంటరీ రిటైర్‌మెంట్, మొదలగు సౌకర్యాలు ఉపాధ్యాయులకు వర్తింపజేస్తూ ఇకపై ఎ.జి ఓ. వెలువడినా అది అన్ని మేనేజిమెంట్ల ఉపాధ్యాయులకు ఒకేసారి వర్తించునట్లు చూడాలి.

24. అన్ని మేనేజిమెంట్లలోను జిల్లాపరిషత్, సమితి మునిసిపల్, డి యి.ఓ ప్రభుత్వ కార్యాలయాల్లో అనేక సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కరింపబడక విపరీత జాప్యం జరుగుతున్నది. వెంటనే ఆ సమస్యలన్నిటినీ పరిష్కరించుటకు తగు చర... తీసుకోవాలి

25. జాతి లక్ష్యలకు అనుగుణంగా శాస్త్రీ... గల్గిన ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని రూపొ... అమలు జరపాలి.

26. ఉపాధ్యాయ సంఘాల సూ... రూపొందింపజేసి అమలు జరపాలి.

కె. నా...

మకాం విజయవాడ ఎ. వెం...

తేది : 21-8-1978 ఆంధ్రప్రదే...

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2
520002

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి

సంపుటి 4 సెప్టెంబరు 1978 సంచిక 9

## సంపాదకీయం

# ఆదర్శ పాఠశాలలు

"దేశభవిష్యత్తు తరగతిగదిలో రూపొందింపబడు తుంద"ని కొఠారి కమిషన్ నివేదికలో ప్రారంభ వాక్యం.

ఆ తరగతిగదుల్లో బోధింపబడేవిద్య, దాని స్వరూప స్వభావాలు ఎలాఉండాలో ఆ నివేదికలో స్పష్టంగావుంది.

"ప్రస్తుత విద్య ఆధునిక నాగరికతకు, ప్రజాస్వామ్యానికి, సోషలిస్టు సమాజానికి అనుగుణమైన విధంగా ఉండాలి. ప్రజల ఆశలను, అవసరాలను తీర్చేదిగా దాన్ని రూపొందించాలి".

— కొఠారి ఆ విధంగా చెప్పటానికి ప్రధాన కారణం, భారత దేశం శాస్త్రసాంకేతిక రంగాల్లో చాలా వెనుకబడివుండి ఎప్పుడూ విదేశాలవైపు చేతులుచాచే దుస్థితిలో వుండటం, విదేశాలు విద్యావైజ్ఞానిక రంగాల్లో మరింతగా పురోగమించటం, భారత దేశానికి ఆ వేగాన్ని అందుకొనే పరిస్థితి దరిదాపుల్లో లేకపోవటం, -ఇవన్నీ ఆయన్ని ఆందోళన పరిచాయి.

దీని నధిగమించాలంటే శాస్త్రీయ దృక్పథంతోకూడిన హేతువాదదృష్టిగల విద్యా విధానాన్ని బాల్యంనుండి అమలు పరచాలని, భావితరాల్ని ఆ విధంగా రూపొందించి, వర్తమానదేశాలతో మనదేశం కూడా సరితూగేట్టు చేయాలని అభ్యుదయ కాముల ఆశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలు నెలకొల్పుతుందనే వార్త పైలక్ష్యాల కనుగుణంగా వుంటుందని భావించటం సహజం. కాని ఆచరణలో బెంగుళూరు సాయిబాబా వైట్‌ఫీల్డ్ కళాశాలలో సనాతన ధర్మశిక్షణ కేంద్రంలో శిక్షణ, భజనల తిరుతెన్నులు, సరఫరాచేసిన సాహిత్యం నిర్వహణ పద్ధతులు పరిశీలిస్తే తీరని ఆశాభంగమే కలిగింది.

అభ్యుదయంపేరుతో పాఠశాలల్ని భజన మందిరాలుగా మార్చి మతమౌఢ్యాన్ని ఛాందసభావాల్ని చిన్నారుల హృదయాలలో చొప్పించి, జాతి అభ్యుదయానికి, వికాసానికి అవరోధాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్టు దానివల్ల స్పష్టమౌతున్నది.

విద్యావిధానంలో, నేటికీ పాఠ్యాంశాలు ఛాందసభావాలు అశాస్త్రీయ విధానాలకు ఆటపట్టయి జాతి అభివృద్ధికి ఉపయోగపడక దేశాన్ని వెనక్కునెట్టే పద్ధతిలోనే వున్నాయి.

వాటిని సరిచేయాలని ఓప్రక్క మేధావులు, విద్యావేత్తలు ఆందోళన చేస్తుండగా, పులిమీద పుట్రలా మళ్ళీ పసివాళ్ళని బాబాల భక్తులుగా మార్చటం, సంకుచిత మతమౌఢ్యాన్ని అలవరచటం జాతినీ, దేశాన్ని మరింత అంధకారంలోకి నెట్టడమే అవుతుంది.

ప్రజల అజ్ఞానాన్ని ఆధారం చేసుకొని గొందికొక బాబా, సందుకొక అమ్మవారూ పుట్టగొడుగుల్లా వెలుస్తూ, ప్రజల బలహీనతలతో ఆటలాడుకొంటూ, స్వార్థ ప్రయోజనాలకై సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న రోజుల్లో, వారి అక్రమాలూ, అన్యాయార్జనలూ, అత్యాచారాలూ అనేకం వెలుగులోకి వస్తూ నాగరిక ప్రపంచం అసహ్యించుకొంటున్న దినాల్లో .... ఆదర్శ పాఠశాలలకు వారు ఆరాధ్యులు కావటం దారుణం.

చైనా సామెత ప్రకారం 'ఒక ఏడాది ముందు చూపుఉంటే ఒక విత్తనాన్ని, పదేళ్ళ ముందుచూపు ఉంటే ఓ పండ్ల చెట్టును, వంద సంవత్సరాలముందు చూపుఉంటే సరియైన విద్యావిధానాన్ని రూపొందించాల్సిఉండగా భావితరాల్ని చీకటిలోకినెట్టేయీ ప్రయత్నం గర్హణీయం.

పేరుకు సెక్యులర్‌స్టేటయినా ఆచరణలో దానికి తిలోదకాలు యివ్వడం, రాజ్యాంగంలో సమ సమాజాన్ని ఇమిడ్చినా విద్యావిధానంలో ఆభావాలే లేకపోవడం జాతిని కలవరపరుస్తున్న విషయాలు.

కాన ప్రభుత్వం ఇప్పటికైనా తన అభివృద్ధివిరోధక విధానాన్ని మానుకొని, జాతిని వెనక్కునడిపే వైఖరి విడనాడి, అభ్యుదయంపేరు సార్థకమయ్యే శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్యావిధానం రూపొందించి సదరు పాఠశాలల్లో అమలుజరపాలని కోరుతున్నాం.

నూతన శాస్త్రీయ విద్యావిధానాని కనుగుణంగా ఆధునిక శిక్షణా కేంద్రాలలో నిపుణులచేత శిక్షణ ఇప్పించాలనీ, ఆదర్శ పాఠశాలలకిచ్చే సౌకర్యాలు అన్ని పాఠశాలలకు కల్పించాలని, జాతి ప్రయోజనాల కుపయోగించే విద్యావిధానాన్ని అమలులోకి తేవాలని యీ సందర్భంగా డిమేండ్ చేస్తున్నాం.

అలాగాక ప్రభుత్వం తనవిధానాలనే మొండిగాపట్టుకువేలాడితే చైతన్యవంతులైన ప్రజలు, సమరశీల శక్తిగల ఉపాధ్యాయులు, అందుకు వ్యతిరేకంగా పోరాడి వెనుకడుగు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ★

సమీక్ష :

# యు. టి. యఫ్. ఆధ్వర్యాన

## అసెంబ్లీ ఎదుట ఉపాధ్యాయుల అపూర్వ ప్రదర్శన

అది 1978 సెప్టెంబరు 8.

యు.టి.యఫ్. ఆధ్వర్యాన దశలవారీ ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలనుండి వచ్చిన 3 వేలమంది ప్రతినిధులు రాజధాని వీధుల్లో బారులుతీరి, క్రమశిక్షణతో, దృఢదీక్షతో తమ కోర్కెల్ని ఎలుగెత్తి చాటిన చారిత్రక దినమది.

"విద్యాబిల్లు వెంటనే చట్టంగావాలి! శాస్త్రీయ విద్యావిధానం అమలు జరపాలి! విభజించి పాలించే విధానం విడనాడాలి! నిరక్షరాస్యత నిర్మూలించాలి! రిటైర్‌మెంట్ వయస్సు 60కి పెంచాలి! ఉపాధ్యాయులందరికీ ఇంటిఅద్దె ఇవ్వాలి! తాత్కాలిక పే కమిటీ నివేదిక వెంటనే ప్రకటించాలి!" మొదలైన వివిధ కోర్కెల్ని దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ అసెంబ్లీవైపు సాగిన అపూర్వ ప్రదర్శన అది.

దోమల్‌గూడాలోని స్కౌట్ అండ్ గైడ్స్ భవనం నుండి బయలుదేరిన ఆ ప్రదర్శన సెక్రటేరియట్, డి.పి.ఐ., ఎ.జి. ఆఫీసు అసెంబ్లీ భవనాల ముందుగా పబ్లిక్‌గార్డెన్స్‌కు చేరి అధికారుల్లో, ఉద్యోగుల్లో, నగరప్రజల్లో మంచి సంచలనం తెచ్చిన ఉజ్జ్వల ఘట్టమది.

వివిధ జిల్లాలకు చెందిన బ్యానర్లతో, కోర్కెల ప్లేకార్డులతో, ఎలుగెత్తిచాటే నినాదాలతో, అపూర్వ క్రమశిక్షణతో సాగిన ఆ ప్రదర్శనకు రాష్ట్రసంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడు శ్రీ మైనేని వెంకటరత్నం, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీ యం.జె. మాణిక్యారావు, శ్రీ యం. మాధవరావుగార్లు నాయకత్వం వహించి నడిపేరు. అగ్రభాగంలో 500మంది మహిళలు బారులుతీరి నినదిస్తూ ప్రదర్శనకు నూతన ఉత్తేజాన్ని, శోభను తెచ్చారు.

### మంత్రుల, ప్రతిపక్ష నాయకుల ప్రసంగాలు

పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో అతిథుల్ని శ్రీ ఎ. వెంకటస్వామి వేదికపైకి ఆహ్వానించగా, శ్రీ కె. నారాయణరావు ముఖ్యమంత్రి డా॥ చెన్నారెడ్డికి విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

దానికి ముఖ్యమంత్రి జవాబుచెప్తూ ఉపాధ్యాయుల ప్రదర్శనలోని ఆవేదనను గ్రహించాననీ, సమస్యలపై ప్రభుత్వం సానుభూతి వైఖరి అవలంబించగలదనీ, టీచర్లకు రిటైర్ అయిన రోజున పెన్షన్ కార్డులూ, గ్రాట్యుటీ మొదలైన సౌకర్యాలు అందించాలని తాను ఆర్థిక మంత్రిగా వున్నప్పటినుండి ప్రయత్నించాననీ, అది న్యాయమైన కోర్కె అనీ, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి తగ్గిస్తేనే విద్యాస్థాయి పెరగ గలదని తన అభిప్రాయమనీ, ఆ దృష్టితోనే ఆదర్శపాఠశాలలు నెలకొల్పుతున్నామనీ, వాటిలక్ష్యాల విషయంలో యు. టి. యఫ్. విభేదిస్తున్న విషయం తనకు తెలుసనీ, అన్ని సమస్యల్ని విద్యామంత్రితో చర్చించి వాటి పరిష్కారానికి తోడ్పడగలననీ చెప్పి ప్రదర్శకులకు తన అభినందనల నందించారు.

శ్రీ విద్యామంత్రి వినతి పత్రంలోని ఒక్కొక్క అంశానికి జవాబు చెప్తూ "విద్యాబిల్లు ప్రస్తుత సమావేశాల్లోనే ప్రవేశ పెట్టగలమనీ, రిటైర్‌మెంట్ వయసు పెంచే విషయం ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తున్నదనీ, పేకమిటీ రిపోర్టు డిశంబరు లోపల వెలువడగలదనీ, 68 పూర్వపు ఎరియర్స్ యీ సంవత్సరం 10లక్షలు మాత్రం విడుదలచేసి, మిగిలింది దఫదఫాలుగా విడుదల చేస్తామనీ ఎయిడెడ్ టీచర్లకు 1వ తేదీ జీతాలు అందించిన తర్వాతే తాము జీతాలు తీసుకోవాలని అధికార్లకు ఆదేశాలు పంపేమనీ, దానిని ఖచ్చితంగా అమలు చేయిస్తామనీ అన్నారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ రోశయ్య, భాట్టం శ్రీరామమూర్తి గౌతు లచ్చన్నగార్లు ప్రసంగిస్తూ విద్యారంగంలో ప్రభుత్వ విధానాలను, వాటిల్లోని అవకతవకల్ని విమర్శించి, ఉపాధ్యాయులకోర్కెలను ఉభయ శాసనసభల్లో తాము బలపరచగలమని హామీయిచ్చారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు 68 పూర్వపు ఎరియర్స్ 10 సం॥లు దాటినా చెల్లించలేదంటే ప్రభుత్వ తాత్సారం, నిర్లక్ష్యం వెల్లడవుతున్నదనీ, విద్యాలయాలన్నిటినీ స్వాధీనం చేసుకొని చట్టబద్ధ విద్యాబోర్డులద్వారా వాటిని నడపాలనీ, రాష్ట్రజిల్లా సమితుల స్థాయిల్లో టీచర్స్ కౌన్సిళ్ళు ఏర్పాటుచేసి, దామాషా పద్ధతిలో ఎన్నికలు జరిపి, ఆ ప్రతినిధుల ద్వారా సమస్యా పరిష్కారానికి ప్రభుత్వంపూనుకోవాలని, చట్టబద్ధమైన బదిలీకోడ్ అమలుపరచాల్సిన అవసరం ఉన్నదనీ, ఉపాధ్యాయులొక్కరే తమకోర్కెల్ని సాధించుకోలేరని, ప్రజాసంఘాల అండతో పోరాటశక్తి పెంపొందించుకొని వీటిని సాధించాలని. దానికి తగినట్లు సమాజసేవలో ఉపాధ్యాయులు త్రికరణశుద్ధితో పాల్గొనాలని, బాలబాలికల్ని విద్యావంతుల్ని చేయటానికితీవ్రకృషి సాగించాలని మౌలిక సూచనలుచేస్తూ ప్రదర్శకుల్ని ఉద్బోధించారు.

పిదప శ్రీ యం. జె. మాణిక్యారావు వినతి పత్రంలోని కోర్కెల పరిష్కారానికి విద్యామంత్రి వెంటనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెల్ని, సమస్యల్ని అధికారుల దృష్టికి తెచ్చారు. శ్రీ యం. మాధవరావు ప్రసంగిస్తూ అపూర్వ సంఘటితశక్తి చూపిన ఉపాధ్యాయవర్గాన్ని, దానికి నాయకత్వం వహించిన యు. టి. యఫ్.ని అభినందించారు.

వేదికపై పాఠశాల విద్యాడైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కొండారెడ్డి, తదితర అధికారులు ఆసీనులై ఉపాధ్యాయుల కోర్కెల్ని సావధానంగా విన్నారు.

### ప్రదర్శకుల అపూర్వ దీక్ష

ప్రదర్శనను దిగ్విజయం చేయటానికి ప్రత్యేక బస్సుల్లో, రైళ్ళల్లో, అందిన ప్రయాణసాధనాల్లో వందలాది మైళ్ళదూరం నుండి ప్రదర్శకులు పట్టుదలతో రావటంజరిగింది. స్పెషల్‌బస్సుల

# వయోజన విద్యావ్యాప్తికి ఉపాధ్యాయులు పూనుకోవాలి

## యు. టి. యఫ్. నూతన జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి

వయోజన విద్యావ్యాప్తి ద్వారా నిరక్షరాస్యతా నిర్మూలనకు పూనుకోవాలనీ, దానికి ఉపాధ్యాయులు దృఢదీక్ష వహించాలనీ, ప్రభుత్వసాయం వున్న కేంద్రాలలోనే గాకుండా మారుమూలనున్న గ్రామాల్లో సైతం స్వంతచొరవతో వయోజన పాఠశాలల్ని, గ్రంథాలయాల్ని నెలకొల్పి ప్రజల్లో చైతన్యదీప్తికి కృషిచేయాలని ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాద్, దోమల్‌గూడాలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో సమావేశమైన యు. టి. యఫ్. నూతన కౌన్సిల్ తన దృఢ సంకల్పం వెల్లడించింది.

ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ కె. నారాయణరావు మనజీవన పరిస్థితుల్ని మెరుగుపరచుకోటానికి పోరాడుతూనే బాలబాలికల్లో సృజనాత్మకశక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కృషి సాగించాలనీ, తద్వారా ప్రజాదరణ లభించగలదనీ, ప్రజల అండతో సమస్యా పరిష్కారం సులువు అవుతుందనీ, కొట్లాది బాలబాలికలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారనీ, అది సరిదిద్దకుండా విద్యాభివృద్ధి అసాధ్యమనీ, సామాజిక ఆర్థిక పరిస్థితులకూ విద్యాభివృద్ధికీ ముడివడి ఉన్నదనీ, అమౌలికసంస్కరణలకోసం ప్రజలతో కలిసి పోరాడాలని అన్నారు.

శ్రీ యం. మాధవరావు (యం.యల్.సి) సభను ప్రారంభిస్తూ 'సమస్యా పరిష్కారానికి సంఘటితశక్తి అవసరమనీ, ఉపాధ్యాయులు కూడా సమాజంలో ఒక భాగమనీ, అశేష ప్రజాసామాన్య ఆదరణ ద్వారా తమ వృత్తి భద్రతను, సంక్షేమాన్ని విద్యాభివృద్ధిని సాధించటానికి ఉపాధ్యాయవర్గం పూనుకోవాలని, టీచర్స్‌కౌన్సిల్స్ ద్వారా సమస్యా పరిష్కారానికి ఐక్య కృషి సాగించాలని, పాఠ్యగ్రంథాల రచన, సిలబస్ రూపొందించటం, పీరియళ్ళ కేటాయింపు మొదలగు వాటిపై గూడా ఉపాధ్యాయులకు సన్నిహిత సంబంధం ఉండాలని, వయోజన విద్యావ్యాప్తికి యు టి.యఫ్. పూనుకోవటం హర్షణీయమనీ అన్నారు.

శ్రీ ఎ. వెంకటస్వామి కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ సంఘ కార్యకలాపాల్ని సమీక్షించి, వివిధ పోరాటాల్ని, అసెంబ్లీకి వేలాది మంది టీచర్లు సాగించిన ప్రదర్శనను దాని ఫలితాలను వివరించారు.

శ్రీ యం. వెంకటరత్నం పత్రికా నివేదికను, శ్రీ యం. నరహరి హైదరాబాద్ సబ్ఆఫీసు నివేదికను సమర్పించారు.

చర్చల్లో వివిధ జిల్లాలకు చెందిన శ్రీయుతులు పి. సత్యనారాయణ, వి.యల్. నరసింహారావు, ఎ. వి. సుబ్బారావు, పి. కృష్ణమూర్తి, పి. చక్రపాణి, యస్. విజయకుమార్, ఎ. భాస్కరశర్మ, బి. వెంకటసుబ్బయ్య, డి. రామిరెడ్డి, వై. యల్. నారాయణ, వి. విశ్వనాధం, కె.కేశవరెడ్డి, యు. రాయన్న, బి.యస్. గోపాలం, వి.సూర్యనారాయణరాజు; యం. కృష్ణమూర్తి, పి. అమరేశ్వరరావు, యన్. రామకృష్ణంరాజు మొత్తం 20 మంది పాల్గొని ఉద్యమాభివృద్ధికి, పత్రికావ్యాప్తికి, తగు సూచనలు చేశారు. చర్చానంతరం నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

శ్రీ జి. లక్ష్మయ్య ఉపాధ్యాయ, విద్యారంగాలకు చెందిన పలుతీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చానంతరం అవి ఆమోదింపబడ్డాయి,

పిదప శ్రీ పి. వి. సుబ్బరాజుగారి పర్యవేక్షణలో నూతన కార్యవర్గ, సంపాదకవర్గ ఎన్నికలు జరిగాయి.

ఖమ్మం మహాసభల వైజ్ఞానిక ప్రదర్శనలలోను, పత్రికా క్యాంపెయిన్లలోను అగ్రస్థానం వహించినవారికి శ్రీ యం. మాధవరావు (యం.యల్.సి) బహుమతి ప్రదానంచేశారు.

ముగింపు సమావేశంలో శ్రీ యం. జె. మాణిక్యారావు (యం. యల్. సి.) సందేశమిస్తూ 'ప్రాంతీయపు అడ్డుగోడల్ని బద్దలుకొట్టి ఐక్య ఉద్యమాన్ని నిర్మించటంలో యు. టి. యఫ్. అగ్రగామి పాత్ర వహించిందనీ, ఎవరు ఏ మోకాళ్ళు అడ్డుపెట్టినా యీ కృషి యింకా దృఢసంకల్పంతో సాగించాలనీ, దానికి తన సహకారం ఎళ్ళవేళలా ఉంటుందని చెప్తూ, అపూర్వ ప్రదర్శన సాగించి ప్రభుత్వం కళ్ళుతెరిపించిన కార్యకర్తల్ని అభినందించారు.

సమావేశ ప్రారంభంలో యీ మధ్యకాలంలో మరణించిన ప్రముఖులందరికీ సంతాపం వెల్లడిస్తూ సభ శ్రద్ధాంజలి ఘటించింది.

నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ కె. నారాయణరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ యన్. సీతారామాచారి, జి. లక్ష్మయ్య, టి. అంజిరెడ్డి, వి. సూర్యనారాయణరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. వెంకటస్వామి, కార్యదర్శులుగా సర్వశ్రీ డి. రామిరెడ్డి కె. తిరుపాలు, యస్. ఆర్. పోలిసెట్టి, యం. నరహరిగార్లు జిల్లాకొక కార్యవర్గ సభ్యుడు మహిళాస్థానానికి కుమారి ఎ. లెనోర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఐక్యఉపాధ్యాయ సంపాదక వర్గంగా శ్రీ మైనేని వెంకటరత్నం (ప్రధాన సంపాదకుడు) శ్రీ కోడూరి నారాయణరావు శ్రీ అప్పారి వెంకటస్వామిగార్లు ఎన్నికయ్యారు.

---

గుంటూరు 10, తూ. గో. 3, ప. గో. 3, నెల్లూరు 2, ప్రకాశం 2, కృష్ణా, అనంతపూర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలనుండి ఒక్కొక్కటి వచ్చాయి. మధ్యలో బస్సులు చెడిపోయి, ఏర్పాటు చేసుకొన్నది అందక వందలాది ప్రతినిధులు వివిధజిల్లా సెంటర్లలో ఆగిపోవటం జరిగింది.

దోమల్‌గూడాలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం, వెంకటరామారెడ్డి హాలు ప్రదర్శకులకు విడుదులుగా ఏర్పాటు చేయబడ్డాయి. కాని అంచనాకుమించి ప్రతినిధులు రావటంతో ఏర్పాట్లన్నీ తలక్రిందులై, సౌకర్యాలులోపించినా దృఢదీక్షతో ఎదురైన ఇబ్బందులన్నిటినీ అధిగమించి ప్రదర్శనను దిగ్విజయం చేయటం జరిగింది.

### అభినందనలు

యు.టి.యఫ్. పిలుపుతో వివిధ జిల్లాలనుండి అనేక వ్యయప్రయాసలకోర్చి, విడిది ఏర్పాట్లలో లోటుపాట్లున్నా వాటిని సర్దుబాటు చేసుకొని అపూర్వ సంఘటిత శక్తిని, చైతన్య స్థాయినిచాటి ఉద్యమ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించిన ఉపాధ్యాయ వర్గానికి రాష్ట్ర కమిటీ తరపున ఇవే జేజేలు!

అలాగే విడుదుల్లో సౌకర్యాల ఏర్పాటుకు సహకరించిన యస్. యఫ్. ఐ. వలంటీర్లకు, నగరశాఖ సభ్యులకు ఇవే అభినందనలు.

# విద్యామంత్రి, విద్యాశాఖాధికారులతో యు.టి.యఫ్. సమన్వయ సమావేశం

## ఎయిడెడ్ ఉపాధ్యాయులకు చెక్కుల ద్వారా జీతాలు చెల్లింపు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన 1978 సెప్టెంబరు 8వ 3 వేలమంది ఉపాధ్యాయులతో రాజధానిలో అపూర్వ ప్రదర్శన జరిగింది. ఉద్యమాలకే గర్వకారణంగా ఉద్యోగుల చరిత్రకు తలమానికంగా ఆ ప్రదర్శన భాసిల్లింది. పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రదర్శకుల నుద్దేశించి ముఖ్యమంత్రి, విద్యామంత్రి, ప్రతిపక్ష నాయకులు ప్రసంగించారు. ఆ సందర్భంగా యు.టి.యఫ్. పక్షాన ముఖ్యమంత్రికి సమర్పించిన కోర్కెల పత్రానికి తగు రీతి సమాధానమిచ్చారు. పూర్తి వివరాలు త్వరలో మీ ప్రతినిధులతో చర్చించుతామని హామీ యిచ్చారు.

దాని ననుసరించి 1978 సెప్టెంబరు 15వ తేదీన విద్యాశాఖ మంత్రి శ్రీ వెంకటరామరెడ్డి యు.టి.యఫ్. ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేశారు. అందు ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ పి. మోహనరావు, విద్యాశాఖ కార్యదర్శిని శ్రీమతి రజేలో, పాఠశాల విద్య డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణ, డిప్యూటీ డైరెక్టరు శ్రీ బి. కొండారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. కోర్కెల పత్రమందలి 28 అంశములపై పూర్తిగా చర్చలు జరిగాయి.

(1) విద్యాబిల్లు యీ శాసనసభ సమావేశాలలోనే ప్రవేశ పెట్టి చట్టంచేస్తామని, (2) రిటైరుమెంటు వయసుపెంపుదల ప్రభుత్వ పరిశీలనలో వుందని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని, (3) పే కమిటీ పూర్తి రిపోర్టు యీ సంవత్సరం ఆఖరులోగా రప్పించి అమలుజరుపుతామని, (4) 1968 పూర్వపు ఎరియర్సు యీ సం॥రం పదిలక్షలు విడుదలచేసి రిటయిరయిన, చనిపోయిన ఉపాధ్యాయులకు చెల్లిస్తామని, ఎక్కువభాగం వచ్చే సంవత్సరం విడుదలచేస్తామని, (5) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నెల మొదటి తేదీకి చెక్కులద్వారా జీతాలు చెల్లిస్తామని, వారికి కుటుంబ సంక్షేమపథకం మద్రాసునుండి వివరాలు రప్పించి అమలు జరుపుతామని, 1968 పే ఫిక్సేషన్ పరిశీలించి అమలుజరుపుతామని, (6) ఎయిడెడ్‌ఏజన్సీ ఉపాధ్యాయులకు జీతములు విడుదలకుగాను 1 : 25; 1 ; 10 నిష్పత్తి అమలు జరుపుటకు ఉత్తర్వులు యిస్తామని, (7) అన్‌ఎయిడెడ్ పాఠశాలలను ఎయిడ్‌లోనికి 2 వ బ్యాచికి ఉత్తర్వులు యిస్తామని, (8) చట్టబద్ధమైన విద్యాబోర్డు ప్రభుత్వ పరిశీలనలో వుందని, (9) 1969 నుండి లిబరలైజ్డు పెన్షన్ త్వరలో అమలు జరుపుతామని, రిటయిరయిన తేదీకే పెన్షన్ గ్రాట్యుటీ ఉత్తర్వులుయిచ్చు కృషి తీవ్రతరం చేస్తామని, రిటయిరు టీచర్లకు రెండు దఫాలుగా పెరిగిన డి.ఎ కు ఉత్తర్వులు యిస్తామని, మినిమం పెన్షన్ రు. 100 లు యిచ్చు విషయం పరిశీలనలో వుందని, అక్టోబరు 1 తరువాత రిటయిరగు వారిని విద్యా సంవత్సరం ఆఖరువరకు కంటిన్యూ చేయువిషయం, కర్నాటకనుండి ఉత్తర్వులు రప్పించి అమలు జరుపుతామని, (10) సెలక్షన్‌గ్రేడ్ పోస్టుల విడుదల విషయం పరిశీలించి ఉత్తర్వులు యిస్తామని, (11) అన్‌ట్రయింగ్ ఉపాధ్యాయుల ట్రయినింగుకు అదనపు సెక్షన్‌లు తెరిచామని, (12) ఇకసర్వీసు వారికికూడా 1-1-78 నుండి అప్‌గ్రేడుకు ఉత్తర్వులు యిస్తామని, (13) సంవత్సరంకు 200 హిందీ పండిట్ పోస్టులు విడుదల చేస్తున్నామని అందు పార్టుటైం వారికి ప్రాధాన్యత ఇస్తామని 1975 కు పూర్వం నియమింపబడిన వారికి డి. యస్. పి. అక్కరలేదని ఉత్తర్వు యిస్తామని, (14) అందరికి ఆదాయ పరిమితి ఆరువేలు వర్తింపజేస్తామని, పదివేల విషయం పరిశీలనలో వుందని, (15) పి. యఫ్. అకౌంటు సమితులలోనే వుంచి, వడ్డీరేటు పెంచు విషయం పంచాయితీరాజ్ డిపార్టుమెంటుతో సంప్రతిస్తున్నామని, తర్వాత అమలు జరుపగలమని, (16) నాన్ డి. యస్. పి. వారిని నియామకపు తేదీ నుండి రెగ్యులరైజ్ చేయుటకు ఉత్తర్వులు యిస్తామని, (17) ఇంటి అద్దె విషయం పరిశీలనలో వుందని, (18) అర్టుక్రాఫ్ట్ ఉపాధ్యాయులకు గ్రేడు I ప్రమోషనుకు ఉత్తర్వులు యిస్తామని, (19) గ్రేడు II పండితులు తదితరులు అందరికి అదనపు అర్హతలను అదనపు యింక్రిమెంట్లకు ఉత్తర్వులుయిస్తామని, (20) సీనియారిటీ, రేషియా విషయం పరిశీలించి నిర్ణయిస్తామని, (21) బాపిరాజు ధర్మసంస్థ కళాశాలలు స్వాధీన పరుచుకుంటామని, అంతకుపూర్వం వారి బ్రేకు పీరియడు జీతాలు చెల్లిస్తామని, (22) జూనియర్ కాలేజి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తామని, (23) ప్రభుత్వ ఉద్యోగులకున్న అన్ని సౌకర్యాలు ప్రభుత్వేతర ఉపాధ్యాయులందరికి వర్తింపజేస్తామని, ఇకముందు యివ్వబోయే ప్రతి ఉత్తర్వు అందరికి సమానముగా వర్తించునట్లు యిస్తామని, (24) అపరిష్కృతసమస్యలు పరిష్కారమునకు ఉత్తర్వులు యిస్తామని, (25) ప్రత్యామ్నాయ విద్యావిధానం గురించి పరిశీలిస్తామని, (26) బదిలీల కోడ్ ముసాయిదా తయారుచేసి యిమ్మని, పరిశీలించి అమలు జరుపుతామని చెప్పిరి.

ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యము గురించి టీచర్స్ కౌన్సిల్సు ఏర్పాటువిషయం పరిశీలిస్తామని మిగిలిన అన్ని విషయాలు సత్వరమే పరిశీలించి తగు నిర్ణయంచేస్తామని చెప్పిరి. చర్చలు సుహృద్భావ వాతావరణములో, పరిష్కారమార్గంలో జరిగినవి.

కొన్ని వ్యక్తిగత సమస్యలపై కూడా మహజర్లు యిచ్చుట జరిగింది. శ్రీ ఆర్. సుందరరావుగారి పెన్షన్ సరిచేయాలని, శ్రీ యన్. నరసింహంగారి బ్రేకుపిరియిడు జీతంచెల్లించాలని, శ్రీ టి. హనుమంతరావు, బదిలీ ఉత్తర్వులు యివ్వాలని, శ్రీ వై. ప్రసాదరావు యస్. ఆర్. తెరవాలని, శ్రీమతి జి. లలితకుమారి బ్రేకు పిరియడు కండోన్ చేయాలని, శ్రీ యం. డేనియల్, శ్రీమతి కె. లక్ష్మిబాయి జీతాలు చెల్లించాలని, మొ॥ వాటిపై చర్చించుట జరిగింది.

అలాగే రాజధానిలో వివిధ ప్రభుత్వ అధికారులను కలిసి అనేక విషయములపై విజ్ఞప్తులు ఇవ్వటం జరిగింది. ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌కు, బి.ఇడి. కరస్పాండెన్సు కోర్సు వెంటనే ప్రారంభించాలని, యల్.యఫ్. డైరెక్టరుకు, అమలాపురం మొదలగు సమితులలో పి.డి. వెంటనే విడుదలచేయాలని, డైరెక్టర్ ఆఫ్ ట్రజరీస్‌ను కలిసి తూ. గో. జిల్లా యందలి మునిసిపాలిటీల గ్రాంటు రిలీజుకు ఉత్తర్వులు యివ్వాలని, పాఠశాలవిద్య డైరెక్టరు, విద్యాశాఖ కార్యదర్శిగార్లను కలిసి ఏజన్సీ ఎలవెన్సు పునరుద్ధరించాలని, ఎడిషనల్ యింక్రిమెంట్ల రికవరీలు నిలుపుదల చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల గ్రాంటు రిలీజు చేయాలని, హిందీ పండితుల సమస్యలు పరిష్కరించాలని మొ॥ అనేక సమస్యలు వారి దృష్టికి తెచ్చి చర్చించుట జరిగింది.

# మతమౌఢ్యాన్ని పురికొల్పే అభ్యుదయ పాఠశాలల విధానాలు విడనాడాలి

## హైదరాబాద్‌లో 1978 సెప్టెంబరు 9, 10 తేదీలలో జరిగిన నూతన కౌన్సిల్ తీర్మానాలు

1. **సంతాప తీర్మానాలు:** ప్రముఖవిద్యావేత్త, అఖిల బెంగాల్ సెకండరీ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ఐక్యసంఘటనా ప్రభుత్వంలో విద్యామంత్రి, పశ్చిమ బెంగాల్ సెకండరీ విద్యాబోర్డు అధ్యక్షులైన శ్రీ సత్యప్రియరాయ్ 12-2-1978 వ తేదీన పరమపదించారు. వారు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రథమ, ద్వితీయ విద్యా మహాసభలను ప్రారంభించిన ఆప్తులు. వారి మరణం సమరశీల ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి తీరనిలోటు. వారి దీక్ష దక్షతలు, త్యాగనిరతి మనకు గీటురాళ్ళు కావాలి. అట్టి ప్రముఖ దేశభక్తుని మరణానికి ఈ కౌన్సిల్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.

2. మాజీలోక్‌సభ స్పీకర్ శ్రీఅనంతశయనం అయ్యంగార్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ డెప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్‌గార్ల మరణానికి ఈ కౌన్సిల్ తన సంతాపాన్ని తెలియ జేస్తున్నది.

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు శ్రీ గుంటూరు బాపనయ్యగారు 23-3-78న దిగంగతులైనారు. వారు తెలుగునాట వ్యవసాయ కార్మికులను సంఘటితపరచి వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించిన ప్రముఖులలో ఒకరు. వారు శాసన మండలి, శాసన సభ్యులలో పీడిత ప్రజల వాణిని ప్రతిధ్వనింపచేసిన శ్రామిక ప్రజానీక ప్రతినిధి. వారి మరణము వ్యవసాయ కార్మిక ఉద్యమానికి తీరనిలోటు. శ్రామికవర్గము ఒక అత్యుత్తమ దేశభక్తుని కోల్పోయింది. వారికి ఈ నూతన కౌన్సిల్ తనశ్రద్ధాంజలి ఘటిస్తున్నది.

4. సుప్రసిద్ధ కవి శ్రీ నాయని సుబ్బారావుగారి మరణానికి ఈ కౌన్సిల్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది.

5. గత కౌన్సిల్ నుండి ఈ కౌన్సిల్ ప్రారంభమువరకు మరణించిన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యకర్తలకు, సభ్యులు, సానుభూతిపరులకు యీ కౌన్సిల్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది.

1. **జనరల్ తీర్మానాలు :** ప్రపంచం విద్యా వైజ్ఞానిక రంగాల్లో శరవేగంతో పురోగమిస్తున్నది. భారతదేశం సాంకేతిక విజ్ఞానాన్ని అరువు తెచ్చుకొనే దౌర్భాగ్య స్థితిలో నేటికి ఉన్నది. ఆధునిక పాఠశాలలు శాస్త్రీయ దృక్పథాన్ని, హేతువాదాన్ని పెంపొందించే స్థాయికి పెరిగితే తప్ప మన వెనుకబాటు తనానికి పరిష్కారంలేదు.

ఈ దశలో అభ్యుదయ పాఠశాలలపేరుతో మతమౌఢ్యాన్ని, కర్మసిద్ధాంతాన్ని చిన్నారుల హృదయాలలోనికి చొప్పించి పాలక వర్గం ఈజాతి అభ్యున్నతికి, వికాసానికి అవరోధాలు కల్పించాలని చేస్తున్న ప్రయత్నాన్ని ఖండించవలసిన అవసరము భావితరాలను తీర్చిదిద్దే బాధ్యతను స్వీకరించిన ఉపాధ్యాయ లోకముపైనున్నది. సిలబస్‌లో అట్టి అంశాలను తొలగించి కొఠారి కమీషన్ సూచనల మేరకు శాస్త్రీయ దృక్పథముతోకూడిన విద్యావిధానాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటా ఆదర్శ పాఠశాలలలో అమలుపరచవలసినదిగా ఈసభ డిమాండ్ చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలకు ఆదర్శపాఠశాలలకు కల్పిస్తున్న సౌకర్యాలన్నింటిని అతిత్వరలో కల్పించాలని ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈమధ్య పనివేళలను ఉ॥ 7-30 గం. ల నుండి 1-30 గం. వరకు మార్పుచేయాలని సంకల్పించింది. పాఠశాలలకు సంబంధించినంతవరకు భౌతిక వసరులలో మార్పులు లేకుండా ఈ మార్పును అమలు చేయుట ప్రయోజనకారి కాదు.

(1) పాఠశాలలకు వచ్చు విద్యార్థి ఆహార విషయములలో అసౌకర్యములు.

(2) ప్రక్కగ్రామాలనుండి వచ్చువిద్యార్థులకు అసౌకర్యము.

(3) మండుటెండలో ఇండ్లకు తిరిగి వెళ్ళవలసిన స్థితి.

(4) సాయంకాలము ఆటపాటలకు వినియోగపడని పరిస్థితి. అందుచే సదరు పనివేళల మార్పు విరమించవలసిదిగా కోరుచున్నాము.

3. **వయోజన విద్య :** స్వాతంత్ర్యము పొంది 31 సంవత్సరాలైనా ప్రపంచములోని నిరక్షరాస్యులలో సగభాగం మన దేశములోనేయున్నారు. అందు ఆంధ్రప్రదేశ్‌ది మరీ అగ్రస్థానం. నిపుణుల పరిశీలనలో అక్షరాస్యుడైన కార్మికుని ఉత్పాదనాశక్తి నిరక్షరాస్యుడైన కార్మికుని ఉత్పాదన శక్తికంటే అధికమని వెల్లడైంది. ఉత్పాదన క్రియలో పాల్గొంటున్న 23 కోట్లమంది నిరక్షరాస్యుల శ్రమ శక్తిని అనుభవిస్తూ వారి అవసరాలను నిర్లక్ష్యం చేయటం సమర్థనీయంకాదు అందువలన వారిని అక్షరాస్యులను చేయుటకు ప్రభుత్వమువారు తీసుకొంటున్నవి అరకొర చర్యలు మాత్రమే. ఉపాధ్యాయులుగా మనము స్వచ్ఛందంగా కదిలి ఈ కార్యక్రమాన్ని వాడవాడలో విజయవంత మగుటకు పాఠశాలలు గ్రంథాలయములు స్థాపించవలసిన అవసరమున్నది. వయోజన విద్యావ్యాప్తి కృషిలో పూర్తి సహకారాన్ని అందించవలసినదిగా ఉపాధ్యాయలోకానికి ఈ కౌన్సిల్ విజ్ఞప్తి చేస్తున్నది.

4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 70 లక్షల రూపాయలు ఖర్చుచేసి విద్యాబిల్లు నొకదానిని రూపొందించింది. ఎయిడెడ్ ఉపాధ్యాయులు చట్టబద్ధమైన రక్షణలులేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయవర్గము వివిధ యాజమాన్యాలక్రింద విభజించబడి సర్వీసు నిబంధనల వ్యత్యాసాలతో ఇబ్బందుల పాలవుతున్నారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ప్రజాతంత్ర పద్ధతులలో చర్చలు జరిపి విద్యాబిల్లును రూపొందించి ఈ శాసనసభా సమావేశ కాలములోనే, చట్టము చేయించవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

5. ఉపాధ్యాయులు అక్రమ బదిలీలకు గురవుతూ నానా యాతనలు పడుచున్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థలో బదిలీల విషయము దారుణ రూపము దాల్చింది. ఉపాధ్యాయుడు ప్రశాంత పరిస్థితులలో పనిచేయుటకు బదిలీల బెడదనుండి రక్షణ కల్పించాలి.

కావున చట్టబద్ధమైన బదిలీల కోడ్‌ను ప్రజాతంత్ర పద్ధతులలో చర్చించి రూపొందించవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

6. ఏజెన్సీ ప్రాంతాలలో పనిచేయు ఉద్యోగవర్గానికి అచ్చటి అనారోగ్య పరిస్థితులు, రాకపోకల సౌకర్యములు మున్నగు వాటిని దృష్టి యందుంచుకొని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పే మరియు అలవెన్సుల మాన్యువల్ మొదటి భాగములోని 12, 13 రూల్స్ ప్రకారము ప్రత్యేక వేతనము నిర్ణయించుట జరిగినది. వివిధ తరగతుల నియామకపు గ్రేడులలోని సరాసరి వేతనము ఆధారముగా ఈప్రత్యేక అలవెన్సును నిర్ణయించబడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రయాణపు భత్యమునకు నిర్ణయించిన వేతనముల రేంజి ప్రకారము ప్రత్యేక అలవెన్సునుకూడ నిర్ణయించింది.

ఈ పునర్వ్యవస్థీకరణ రు. 800/-ల లోపు వేతనముపొందు వారికి గత రేట్లకంటె తక్కువగా నుండి నష్టదాయకముగా పరిణమించినది. 1-1-74 నుండి అమలులోనికి వచ్చుటవలన ఉపాధ్యాయులు రికవరీల బారికి గురియగుట జరుగును.

వెంటనే ఈ ఉత్తరువులను ఉపసంహరించుకొని పూర్వపు రేట్లకంటె మెరుగైన విధముగా ఇవ్వవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

7.(ఎ) ఉపాధ్యాయ వృత్తిలో ప్రోత్సాహాన్ని కలుగచేయుటకు అన్నిగ్రేడులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తదుపరి పైస్కేలును సెలక్షన్‌గ్రేడ్‌గా నిర్ణయించి ఒక స్కేలులో పది సంవత్సరములు పనిచేసిన ఉపాధ్యాయునికి పైస్కేలు సెలక్షన్ గ్రేడ్‌గా ఇవ్వవలిసినదిగా ఈ కౌన్సిల్ కోరుచున్నది.

(బి) గతంలో ఆమోదించినమేరకు బి.ఇడి; భాషాపండితులు సెకండరీగ్రేడ్ మరియు స్పెషలిస్ట్ ఉపాధ్యాయుల స్కేళ్ళలో పనిచేయుచున్న వారికి 1976, 1977, 1978 సంవత్సరములలో సృష్టించవలసిన సెలక్షన్ గ్రేడ్ పోస్టులను వెంటనే విడుదల చేయవలసిందిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

8. కుటుంబ సంక్షేమ పథకము ప్రకారము మరణించినవారి కుటుంబాలకు చెల్లించు 10,000 రూపాయలు మొత్తమును పదవీ విరమణ చేయువారికి కూడా చెల్లించవలసినదిగా ఈ కౌన్సిల్ తీర్మానించు చున్నది.

9. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ పథకాన్ని అమలు చేయవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

10. అన్-ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ పథకము మరియు లిబరలైజ్డ్ పెన్షన్ పథకమును అమలు పరచవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

11. ప్రభుత్వేతర పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులందరికీ సరెండర్ లీవ్ సౌకర్యమును, 3 నెలల మెటర్నిటీ లీవును పొందుటకు ఉత్తరువులను వెంటనే ఈయవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

12. సెకండరీ స్కేలులో పనిచేయుచున్న పట్టభద్రులైన ఉపాధ్యాయులకు 50-120కి రు. 84/- 80-150 లో రు. 100/-లు 96-200లో రు. 126లు హయ్యర్ స్టార్‌గా పరిగణించుట జరిగినది. అనామలీస్ సవరించుటకు విడుదలచేసిన 1818 జి.ఓ.లో 96-200లో 126 రు. లను భవిష్యత్తులో విలీనము కావలసిన అడ్వాన్సు ఇంక్రిమెంట్లుగా పరిగణిస్తూ సరికొత్త అనామలీని సృష్టించుట జరిగినది. రు. 126 ల వేతనమును హయ్యర్ స్టార్‌గా గుర్తిస్తూ వెంటనే ఉత్తర్వులీయవలసినదిగా కోరడమైనది. తక్షణమే రీఫిక్సేషన్ బెడదను తప్పించుటకు జి.ఓ.ను నిలుపుదలచేస్తూ ఉత్తరువు లీయవలసినదని ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

13. ఎయిడెడ్ ఉధ్యాయులకు నెల మొదటి తేదీకి చెక్కుల ద్వారా జీతములు అందించు ఏర్పాటు వెంటనే చేయించవలెనని ఈ కౌన్సిలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించుచున్నది.

14. ప్రభుత్వేతర యాజమాన్యములలో పనిచేయుచున్న అర్హతగల ఉపాధ్యాయుల వయోపరిమితిని 40 సంవత్సరములుగా పెంచి డైరెక్టు రిక్రూట్‌మెంట్‌లో 25 శాతమును తీసికొనుటకు అంగీకరించిరి. కాని వారి పూర్వపు సర్వీసును పరిగణనలోనికి తీసికొనుటలేదు. అన్ని విషయములలోను వారి పూర్వపు సర్వీసునకు ఇన్‌సర్వీసు ప్రమోషన్ పొందిన వారితోపాటుగా గుర్తించవలయునని ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

15. వివిధ కేడర్లలో అదనపు అర్హతలను పెంచుకొను ఉపాధ్యాయులకు ప్రోత్సాహ సూచకముగా క్రాస్ కేటగిరీ ప్రమోషన్స్‌కు అవకాశము కల్పించవలసినదిగా ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

16. (ఎ) తెలంగాణా స్కేల్సులో పనిచేస్తున్న వారికి రాష్ట్రాల పునర్విభజన సందర్భముగా నిచ్చిన వాగ్దానాలను పురస్కరించుకొని, వారిని అర్హమైన స్కేలులోనికి ప్రమోషన్లు ఇవ్వవలసినదిగా ఈకౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

(బి) హైపవర్ కమిటీవారి ఆదేశాల మేరకు 54-98 1/2 స్కేలు పొందుట కర్హులైన మెట్రిక్యులేటు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చుటకు ఉత్తరువులు విడుదలయైనను అమలు పరచుటలో విపరీత జాప్యము జరుగుచున్నది. వెన్వెంటనే వానిని అమలు పరచుటకు తగిన చర్యలు వెంటనే తీసుకొనవలయునని ఈకౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

17. విద్యాశాఖలో వివిధ స్థాయిలలో ఖాళీ స్థానములను భర్తీచేయక సంవత్సరముల తరబడి ఖాళీగా ఉంచుతున్నారు. ప్రమోషన్ అవకాశాలు స్వల్పముగానున్న ఈ శాఖలో ఈ ఖాళీలను సంవత్సరాల తరబడి నింపకపోవుట దారుణము. అందువల్ల ఆయా పదవులలోనున్నవారు బాధ్యత వహించవలసిన విషయములనుగూర్చి అలనా పాలనా లేకుండా పోవుచున్నది. పరిపాలనలో సామర్థ్యాన్ని తగ్గించుటకి జాప్యము తోడ్పడుతుంది. వెంటనే వివిధ స్థాయిలలో నున్న ఖాళీ స్థానాలను (డి. ఇ. ఓ. గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్లు, పరిషత్ విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మొ॥) వానిని భర్తీ చేయవలసినదిగా ఈ కౌన్సిల్‌డిమాండ్ చేస్తున్నది.

18. నల్గొండ జిల్లాలో 1956-59 మధ్య కాలములో నియమింపబడిన 750 మంది ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధము చేయుటకు 1003 జి.ఓ.ను ఇచ్చిన ప్రభుత్వమే దానికి నిలుపుదల ఉత్తర్వును జారీచేయుట హాస్యాస్పదముగా నున్నది. 20 సంవత్సరముల పైబడి సర్వీసుగల ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్స్ జరుగకపోవుట వలన ప్రమోషన్స్, జీతముల విషయములలో వారనేక ఇబ్బందులకు గురగుట జరుగుచున్నది. వెంటనే వారి సర్వీసులను క్రమబద్ధం చేయవలసిన నైతికబాధ్యత ప్రభుత్వమునకున్న విషయ



# జీవిత చందాదారులు

289. శ్రీ బి. సత్యనారాయణమూర్తి, దొంగరావిపాలెం,ప.గో.జిల్లా
293. ,, డి. నాగభూషణం, బేతవోలు, నల్గొండ జిల్లా
294. ,, ఎ. రామకృష్ణారావు, వీరవల్లి పాలెం, తూ.గో. జిల్లా
297. శ్రీమతి లిల్లీ జేమ్స్, భీమవరం, ప.గో. జిల్లా
299. శ్రీ పి. శేషయ్య, లంపకలోవ, తూ.గో. జిల్లా
302. ,, పి. జానకిరాం, కాపవరం, తూ.గో. జిల్లా
303. ,, యస్. వెంకటరత్నం, చిక్కవోలు, తూ.గో. జిల్లా
304. ,, కె. ఇంద్రసేన్‌రెడ్డి, ఎల్లికల్లు, మ. నగర్ జిల్లా
305. ,, జి. బాలసుబ్బయ్య, కాకినాడ, తూ.గో. జిల్లా
307. ,, వై. విశ్వనాధం, భీమలాపురం, ప.గో. జిల్లా
310. ,, వేంద్ర అప్పారావు, ఇరగవరం, ప.గో. జిల్లా
311. ,, కె. సత్యనారాయణాచార్యులు, కోనాల, ప.గో. జిల్లా



306. శ్రీ యస్. కృష్ణయ్య
తూముకుంట, మ. నగర్ జిల్లా



308. శ్రీ కె. సోమయ్య
జాజిరెడ్డిగూడ, నల్గొండజిల్లా



309. శ్రీ వి. యం. నాగేశ్వరరావు
పిఠాపురం, తూ॥ గో॥ జిల్లా.

మును గమనించి ఉత్తర్వులనీయవలసిందిగా ఈ కౌన్సిల్ డిమాండు చేస్తున్నది.

19. నల్గొండ జిల్లాలో 1959లో స్వాధీనము చేసుకొనబడిన పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషను ఈనాటికి పూర్తికాలేదు. వెంటనే వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయవలసిందిగా ఈ కౌన్సిల్ డిమాండు చేస్తున్నది.

20. అన్ని యు.పి. స్కూళ్ళలో గ్రేడ్ II హిందీపండితుల పోస్టులు సృష్టించి పార్ట్‌టైం హిందీపండితులను ఆ పోస్టులలోకి ప్రమోట్ చేయవలసిందిగా ఈ కౌన్సిల్ డిమేండ్ చేస్తున్నది. ఐడ్.పి.లో ఖాళీలు వచ్చినప్పుడు పార్ట్‌టైం హిందీ పండితులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి నియామకము జరుపవలసిందిగా ఈకౌన్సిల్ కోరుతున్నది.

21. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అన్ని యూనివర్సిటీలలో బి.యిడి. కరస్పాండెన్స్ కోర్సులు ప్రవేశపెట్టాలని యీ కౌన్సిల్ కోరుతున్నది.

22. టీచర్స్ ట్రైనింగ్ స్కూళ్ళలో ఉపాధ్యాయుల బిడ్డలకు ఎట్టి నిబంధనలు లేకుండా సీట్లు కేటాయించాలని ఈ కౌన్సిల్ కోరుతున్నది.

23. విద్యావిధానంలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టునపుడు, వివిధ స్థాయిలలోగల విద్యాసంస్థలనుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సలహాల స్వీకరించి అమలులోనికి తేవాలని ఈ కౌన్సిల్ కోరుతున్నది.

24. ఖమ్మంజిల్లా ప్రభుత్వ పాఠశాలలలో రు. 250-430తో 30 మంది బి. యస్. సి, బి. యిడి. లు పనిచేస్తున్నారు. జి. ఓ. నెం. 629 లో ఆజిల్లాకు ఒక బి.యిడి. పోస్ట్‌కూడా ఎలాట్ కానందుకు అసమ్మతి తెల్పుతూ, ఇతర జిల్లాల మాదిరి ఆ జిల్లాకుకూడా సరిపడే పోస్టులు ఎలాట్ చేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

25. బాల్వాడీ టీచర్లకు సెకండరీగ్రేడ్ స్కేలు అమలు జరపాలని, నెలల తరబడి జీతాలురాని ఆ టీచర్లకు వెంటనే జీతాలివ్వాలని ఈ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నది.

## మన జీ(వి)తాలు

**— శ్రీ యస్. ఆర్. దమ్మాలపాటి**

"రేపొస్తాయి మా జీతాలు"
మనసు పాడుతోంది గీతాలు
పాపం....యింకా చూడలేదేమో
క్రిందటినెల ఖాతాలు
మరచిందేమో ఖర్చుల జాబితాలు
—కొనాలి పిల్లలకి కాగితాలు
లేకపోతే వినిపిస్తారు సంగీతాలు
అమ్మకి మందూ.... తమ్ముడికి ఉద్యోగం
చెల్లెలిపెళ్ళి....వచ్చేదంతా సున్నకుసున్న
హుళ్ళికి హుళ్ళి!

# కవితలు గేయాలు!

## శాంతి - అశాంతి

శ్రీ కె. యస్. పెదకూరపాడు

యూనివర్సిటీలో స్నాతకోపన్యాసం
క్రమశిక్షణపై యువతకు ఉపదేశం
ఉపన్యాసాలూ .... ఉపదేశాలూ
ఉపవాసాలకు విరుగుళ్ళవుతాయా?
డిగ్రీల పంపకం మాకొద్దు!
ఆ చిత్తుకాగితాలు మా కడుపులు నింపవు!
ఉద్యోగం .... లేదా నిరుద్యోగభృతి కావాలిమాకు!
— ఒకటే స్లోగన్లు
ఆరోజు అచట శాంతికి భంగం వాటిల్లింది.
ర (భ) క్షకభటులరాకతో
ఒకటి రెండు ప్రాణాల పోకతో
కొన్నికాళ్ళు .... కొన్నిచేతులు విరగటంతో
ఆరోజు అచట శాంతి స్థాపింపబడింది!

* * *

నిరుద్యోగ విజృంభణ
ఆకాశాన్నంటే ధరలు
పౌరహక్కుల అపహరణకు
నిరసనగా అఖిలపక్ష ఆందోళన
ఆరోజు మళ్ళీ అశాంతి చెలరేగింది
లాఠీలు కదిలాయి!
తుపాకులు పేలాయి!
జైళ్ళు నోళ్లు తెరిచాయి!
ఆరోజు మళ్ళీ శాంతి నెలకొల్పబడింది.

* * *

అగ్నిపర్వత బిలం
అచ్ఛాదన కప్పితే ఆగుతుందా?
ప్రళయాగ్ని జ్వాల
పట్టినిలిపితే అణగుతుందా?
మళ్ళీ ఆకలి.... దారిద్ర్యం.... నిరుద్యోగం
వాటి నణచటానికి
లాఠీలు.... తుపాకులు.... జైళ్ళు
శాంతి.... అశాంతి....!

## వివాహ కానుక

శ్రీ రెడ్డిబత్తెన నారాయణ తమ కుమార్తెలు చి॥సౌ॥ సరోజిని-తిరుపాలు, విజయలక్ష్మి-చిన్నకృష్ణయ్యల వివాహ సందర్భాన కానుక రు. 25/-లు.

## దశలవారీ ఆందోళన కార్యక్రమానికి ఫేప్టో నిర్ణయం

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కౌన్సిలు సమావేశాలు 1978 సెప్టెంబరు 14,15 తేదీలలో హైదరాబాదులో శ్రీ పి. శ్రీరామమూర్తిగారి అధ్యక్షతన జరిగినవి. శ్రీ ఎ. శ్యామసుందరరావు (కన్వీనరు) రిపోర్టు ప్రవేశపెట్టిరి. దానిపై చర్చలలో ఫేప్టోలోగల 13 సంఘాల వారు పాల్గొనిరి. కన్వీనరు జవాబు తరువాత నివేదిక ఆమోదింపబడినది. తరువాత సమస్యలు దశలవారీ ఆందోళన కార్యక్రమములపై చర్చ జరిగింది. మొత్తం సమస్యల లిస్టు తయారు చేసిరి. వాటిపై సెప్టెంబరు 27న ప్రభుత్వంతో రాయబారాలు జరుపాలని, అక్టోబరులో గవర్నరును కలిసి వివరించాలని, డిశంబరు, జనవరి ఆ ప్రాంతాలలో అసెంబ్లీకి ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించబడింది. తరువాత జరిగిన ఎన్నికలలో చైర్మన్‌గా శ్రీ కె. కోటేశ్వరరావు (ఎం ఎల్.సి.) సెక్రటరీజనరల్‌గా శ్రీ యస్. హిమవంతరావు (ఎం. ఎల్. సి.), కార్యదర్శులుగా శ్రీయుతులు కె. నారాయణరావు, సుబ్బారెడ్డి, సలాంఖాన్, పి. సుబ్బారావు, డి. సత్యనారాయణరాజు, బాలచంద్ర పాండేగారలు ఏకగ్రీవముగా ఎన్నికయిరి. కార్యవర్గసభ్యులుగా ఆ యా సంఘములవారు ఒక్కొక్కరిని ఒక వారంరోజులలో యివ్వవలసినదిగా కోరబడిరి.

ఫేప్టోలో సభ్యులుగా ఉన్న సంఘములు (1) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (2) రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (3) ఉపాధ్యాయ ఫెడరేషన్ (4) ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (5) టీచర్స్ యూనియన్, (6) రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్, (7) పంచాయితీరాజ్ టీచర్స్ యూనియన్, (8) ఎయిడెడ్ అండ్ ప్రయివేటు టీచర్స్ గిల్డు, (9) ఎయిడెడ్ టీచర్స్ అండ్ స్టాపు అసోసియేషన్, (10) జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్, (11) తూర్పుగోదావరి జిల్లా గిల్డు, (12) పి. ఇ. టి. ల అసోసియేషన్, (13) మునిసిపల్ టీచర్స్ యూనియన్, (14) శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు.

---

కోట సమితిశాఖ; సమితిశాఖ సబ్‌కమిటీ సమావేశం 30-8-78న శ్రీ కె. ఆదిశేషారెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి షేక్ సాజ్జాన్ సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. భవననిధి కోటా పూర్తిచేయాలని, పత్రికా క్యాంపెయిన్‌లో 100 చేర్పించాలని, చలో హైదరాబాద్ కార్యక్రమం దిగ్విజయం చేయాలని ఆదర్శ పాఠశాలల పేరిట మూఢనమ్మకాల్ని బోధించటం శ్రేయోదాయకం కాదని, 1976లో డి.ఎస్.సి.చే ఎన్నిక కాబడిన టీచర్లను ఉద్యోగంలో చేరిన తేదీనుండి రెగ్యులరైజ్ చేయాలని వివిధ తీర్మానాలు చేశారు. పిదప బి. డి. ఓ. గారిని కలిసి సమస్యలపై చర్చించి తగు హామీలు పొందారు.

గణపవరం సమితిశాఖ; 25-8-78న గణపవరంలో శ్రీ డి. బాబూరావుగారి అధ్యక్షతన సమితిశాఖ నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యదర్శి నివేదికపై చర్చ, ఆమోదం జరిగిన పిదప అధ్యక్షులుగా శ్రీ యం. వి. రాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యామని సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ యం. రామచంద్రరాజు, ఎ.ఎస్. సాంబశివరావు, జి. వెంకన్న, కార్యదర్శులుగా సర్వశ్రీ జి. నరసింహారావు, యం. రంగరాజు, కె. జి. సత్యనారాయణ, మరి 6 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ కె. పౌలు, నూజివీడు, కృష్ణాజిల్లా.**

ప్రశ్న : టేకెనోవరు అయిన స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల ఎయిడెడ్ పాఠశాలల సర్వీసును పరిగణనలోనికి తీసుకొని మంజూరుచేసి బట్వాడా చేయబడిన జీతభత్యములు 1975_78 స:॥ ఆడిట్ రిపోర్టు ప్రాతిపదికగా రికవరీ చేయాలని నూజివీడు పంచాయితీసమితి అధికారులు కృషిచేస్తున్నారు. ఇది సమంజసమైన చర్యయేనా ? రికవరీ చేయబడకుండా మార్గమును చెప్పండి.

జవాబు : సమంజసమైన చర్యగాదు. ఈ రికవరీని వదిలిపెట్టుటకు స్కూలు ఎడ్యుకేషన్ డైరక్టరుగారికి అధికారముంది. ఈ విషయములో ప్రదేశ్ ప్రభుత్వ. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమో నెం. 2058, హెచ్ 1/65_10 తే 21_9_1965 ద్వారా "With reference to his letter 3 rd cited the Director of Public Instruction is informed that he is the competent authority to waive the recovery of the leave salary paid irregularly to the taken over establishment since the teachers can not be punished for no fault of theirs subject to limit of Rs 300/- per annum vide appendix 23, A. P. Financial Code Vol. II" అని జారీచేయబడిన ఆదేశమును మీ సమితి అధికారుల దృష్టికి తెచ్చి, ఉపాధ్యాయులనుండి రికవరీలు జరుగకుండా న్యాయము కలిగించుటకు కృషిచేయండి.

**శ్రీ యమ్. యేసురత్నం, కృష్ణాజిల్లా శాఖ, తేలప్రోలు.**

ప్రశ్న : ఏంటిసిపేటరీ పెన్షన్ అనగానేమి? ఏ ప్రాతిపదిక మీద యీ పెన్షనును నిర్ణయించెదరు? వివరముగా తెలుపండి.

జవాబు: పెన్షను పేపర్లు పెటిల్ జేసి ఫైనల్ పెన్షను నిర్ణయించి బట్వాడాచేయుట ఆలస్యమగుస్థితిలో తాత్కాలికముగా పూర్తి పెన్షనుగాకుండా మంజూరుచేయబడు 75 శాతం పెన్షనును ఏంటిసిపేటరీ పెన్షనుఅందురు. ఇది కనిష్ట క్వాలిఫైయింగు సర్వీసు మరియు సర్వీసు చివర డ్రా జేసిన జీతము (Pay last drawn)ల ఆధారములతో నిర్ణయింతురు.

ప్రశ్న : ఈ పెన్షనును నాన్ గవర్నమెంటు పాఠశాలల ఉపాధ్యాయులకు మంజూరు చేయబడుటకు అవకాశమున్నదా ? అట్టి అధికారమున్న కాంపిటెంటు ఆథారిటీ యెవరు ?

జవాబు : ఉన్నది. కాంపిటెంటు ఆథారిటీ స్కూలుఎడ్యుకేషన్ డైరక్టరు అయివున్నారు. జి. ఓ. యం. యస్. నెం. 833 ఎడ్యుకేషన్ తే. 16_9_1974 లోని 3వ పేరాలో The director of public Instruction is requested to follow the alon procedure and sanction anticipatary pension to the retired teachers of Local bodies and Aided managements under Andhrapradesh Teachers Contributory Provident fund-cum-pension and gratuity Rules "అనియున్న ఆదేశమును పరిశీలించండి.

**శ్రీ షేక్ సాబ్జాన్, కోట, నెల్లూరుజిల్లా.**

ప్రశ్న: ఒక సెకండరీగ్రేడు ఉపాధ్యాయుడు, తే 21_6_69న జిల్లా సెలక్షను కమిటీవారిచేత సెలక్షను కాబడి, అప్పటినుండి హైయ్యరుగ్రేడు పోస్టులో పనిచేస్తూ, హైయ్యరుగ్రేడు జీతము తీసుకొన్నారు. తే 21_6_1970 న సమితివారు ఆ పోస్టును అప్ గ్రేడుచేసి, ఆ తేదీనుండి సెకండరీ గ్రేడు జీతము యిచ్చారు. ఆయనకు తే 21_6_1969 నుండి సెకండరీగ్రేడు జీతము వచ్చుటకు అవకాశములేదా ? ఉన్నచో ఆ ఉత్తరువును తెలుపండి.

జవాబు ; ఉన్నది_ ప్రదేశ్ ప్రభుత్వ ఎడ్యుకేషను డిపార్టుమెంటు మెమొరాండము నెం 271 హెచ్1/72_4 తే 24_5_72 ను చూడండి. అందులో "In modification of the clarification issued in Goverament memo, fourth cited Goverment order that the post of Higher Grade Teacher shall be Up-graded to that of secondary grade Teachers un conditionaly whenever a secondary grade teacher is posted to that post or working in that post" అని యున్నది.

**శ్రీ వాసు కృష్ణయ్య, బి.ఏ. నంద్యాల, కర్నూలుజిల్లా**

ప్రశ్న : ప్రాథమిక పాఠశాలల్లో పనిచేయు ప్రధానోపాధ్యాయులకు హెడ్మాష్టరుతోకలిసి, ఎందరు ఉపాధ్యాయులున్నారో అన్ని రూపాయలు హెడ్మాష్టరు డ్యూటీ అలవెన్సుగా ఇస్తున్నారు. అయితే వారిని తక్కువ ఉపాధ్యాయులున్న పాఠశాలలకు బదిలీ చేసినపుడు, తక్కువ అలవెన్సువచ్చి, నష్టపడిపోవుచున్నారు. నష్టము రాకుండా పరిష్కార మార్గమును చెప్పండి.

జవాబు : స్ట్రిక్టు, సీనియారిటీ ప్రాతిపదికమీద నియమించుట, ట్రాన్సుఫర్లు చేయుట జరిగినప్పుడు హెడ్మాష్టర్లకుయెట్టి ఆర్థిక నష్టము డ్యూటీ అలవెన్సులో ఏర్పడదు అందువలన స్ట్రిక్టు సీనియారిటీ ప్రాతిపదికమీద హెడ్మాష్టర్ల నియామకమునకు ట్రాన్సుఫర్లు చేయబడుటకు ఐక్యఉద్యమముద్వారా కృషిచేయుట అవుసరం.

ప్రశ్న : ఉపాధ్యాయుల సంఖ్యతో నిమిత్తం లేకుండా, ప్రాథమిక పాఠశాలల అందరు హెడ్మాష్టర్లకు ప్లాటురేటున ఒకే రకమైన హెడ్మాష్టరు అలవెన్సుకోరుట సమంజసముగా యుండదా?

జవాబు : సమంజసముగా యుండుటచేతనే, పేరివిజను కమీషనరుకు, ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టరునకు రు. 25/- లు డ్యూటీ అలవెన్సు యుండాలని కోరాం.


**శ్రీ జి. శ్రీరాములు, జూనియరు తెలుగు పండిట్, సత్తుపల్లి, ఖమ్మంజిల్లా.**

ప్రశ్న: "డిప్లమా_ఇన్_ఓరియంటల్ లాంగ్వేజి" అర్హతగల గ్రేడ్ II తెలుగుపండితులకు రు. 130_240 స్కేలు 1969 మార్చి నుండి వర్తింపజేస్తూ, మానిటరీ బెనిఫిట్ మాత్రం తే 2_2_1976 నుండి మాత్రమే బట్వాడా చేయాలని ప్రభుత్వం ఉత్తరువులిచ్చినది. కోర్టుకు వెళ్ళిన కొంతమంది 1969 నుండి కూడ ఆ స్కేలులో మానిటరీ బెనిఫిట్ పొందుచున్నట్లుగా తెలిసింది. ఇది నిజమైతే మమ్మల్నిగూడ కోర్టుకు వెళ్ళమంటారా ? లేక సంఘము తరపున ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చి, మాకుగూడ 1969 నుండి మానిటరీ బెనిఫిట్ లభించునట్లు కృషిచేస్తారా ? సలహా యివ్వండి.

జవాబు : న్యాయము కలిగించుటకు కృషిచేయుచున్నాము.

# ఆదర్శ శిక్షణా? లేక మతమౌఢ్య రక్షణా?

— టి. అవామిక్




ఆదర్శం పేరుతో ప్రాథమిక విద్యను సంస్కరింప పూను కొన్నది మన రాష్ట్రప్రభుత్వం. అగస్టు 15 కల్లా 600 పాఠశాలలు 'అభ్యుదయ ప్రాథమిక విద్యాసంస్థ' కిందకి తీసుకురావాలని, వాటిల్లో బోధనకు 3200 మందికి శిక్షణ ఇవ్వాలని సంకల్పించింది.

ఆ 'అభ్యుదయం' స్వరూప స్వభావాలేమిటో, ఆపేరుతో ఏయే మార్పులు తీసుకురాబోతున్నారో మొదట ఎవరికీ తెలియదు. తంతులద్వారా ఉత్తర్వులు జారీచేసి జులై 20 తేదీన ఆదరాబాదరా సుమారు 650 మంది ప్రాథమికోపాధ్యాయుల్ని బెంగుళూరుకు సమీపానగల వైట్‌ఫీల్డ్ సత్యసాయిబాబా కళాశాలకు శిక్షణకు వెళ్ళమని ఆదేశించటం జరిగింది.

చివరికి పదిరోజులశిక్షణ పూర్తయ్యేసరికి ఆ'అభ్యుదయం'లో ఆసలురంగు బయటపడింది. పాఠశాలల్ని భజన మందిరాలుగా మార్చాలని, విద్యార్థు లందరినీ భక్తివైపు మరల్చాలనీ, ఎల్లప్పుడూ ధ్యానంలో మునిగివుండాలనీ ఆ దైవం కూడా ఎవరోగాదు ........ సాక్షాత్తూ సత్యసాయిబాబాయే అనీ. ఆయన బ్రతికివున్న దేవుడనీ, అలనాటి గురుకుల పద్ధతిలో విద్యసాగాలనీ, దానివల్ల మరుగుపడిన భారతీయ సంస్కృతి పునర్వికాసం పొందగలదనీ — ఇదీ అక్కడి శిక్షణా సారాంశం.

శిక్షణాకాలం పదిరోజులూ ఎందరో మహానుభావులు, శిష్య పరమాణువులు, బాబాగారి మహిమల్ని గురించి మాటిపోశారు. బాబాగారే స్వయంగా ఆధ్యాత్మిక తరగతులు తీసుకున్నారు. అందరి చేతా అడుగడుగునా భజనలు చేయించారు. ఆ శిక్షణా కేంద్రం పేరేమిటో తెలుసా.... "సనాతనధర్మ శిక్షణాకేంద్రం".

ఇదీ ఆ ఆదర్శశిక్షణ! ఈ శిక్షణ ప్రాతిపదికమీదే రాష్ట్రంలో ప్రతి సమితిలోనూ రెండు ఆదర్శ పాఠశాలలు నెలకొల్పుతారట!

## సనాతనం పేరవెనక్కు....

ఈ సనాతన ధర్మప్రబోధ విద్యావిధానం సాయిబాబా అతని శిష్య పరమాణువు వి.కె. గోకాక్ చాలారోజుల క్రితం పుట్టించిన వికృతరూప పిండం.

వారి వాదనలు చూడండి.

ఈ విద్యా విధానమే గొప్పదని నిరూపించటానికి గోకాక్ మొదట అంతర్జాతీయ విద్యా కమీషన్ వారివిద్యా నివేదికమీద కొరడా ఝుళిపించారు.

ఆ విద్యా కమీషన్ నివేదికలోని అంశాలిలా వున్నాయి.

"సాంకేతిక, మానసిక అభివృద్ధినీ, ఆధునిక పరిశోధనల ఫలితాల్ని గమనించి వాటికి శిక్షణలో తగుస్థానం ఇవ్వాలి. విద్యార్థికి బాల్యంనుండే శాస్త్ర, సాంకేతిక అంశాలలో తగుశిక్షణ ఇవ్వాలి. దానికి ఆధునిక బోధనోపకరణాల్ని, బోధనా పద్ధతుల్ని ఉపయోగించాలి. ఈ విధానంద్వారా మానవుడు పరిపక్వత పొందుతాడు."

దానిని ఖండిస్తూ గోకాక్ వాదన చూడండి:

"పైఅంశాలు వ్యక్తి పరిపక్వతకు సరిపోవు. ఈ సూచనలు జరదగ్గుంట వీటిపైవీచే తరంగాలు. ముఖ్యంగా శిక్షణా విధానం ఉరవడిగా ప్రవహించే నదిలా మురికి కడిగివేసి విద్యార్థిని పూర్తిగా సంస్కరించాలి. పునాదిలోనే ఆత్మవిషయ బోధనలేకుండా, విద్యా సంస్కరణకు పూనుకోవటం గాలిలో మేడలు గట్టటంవంటిది. పిల్లలకు ముందుగా దైవంమీద భక్తి నమ్మకం, ఆత్మప్రబోధం కలుగ జేయాలి."

— ఇవీ అక్కడి బోధనలు.

## సనాతన ప్రవంతులు

శిక్షణ పొందిన ప్రతిఉపాధ్యాయుడికీ ఒక ధోవతీ, ప్రశాంత వాహినీ, జ్ఞానవాహినీ, ప్రేమవాహినీ అనే మూడు పుస్తకాలూ (వెల రు. 15 లు) అందించారు.

ప్రశాంతవాహిని: "ప్రస్తుత ప్రపంచస్థితి అధ్వాన్నంగా ఉంది. దానిని బాగుచేయటానికే బాబాగారు పూనుకొన్నారు."

'మార్పుగల వస్తువులలో నిలకడగావుండేదే బ్రహ్మం. దాన్ని సాధించాలంటే భక్తి శ్రద్ధలు, భగవత్ ప్రార్థనా అవసరం.'

జ్ఞాన వాహిని: 'ఎడతెగని ఆధ్యాత్మిక చింతనవల్ల జ్ఞానం వుడుతుంది. దానితో ఆత్మను తెలుసుకోవచ్చు.'

'నాలుగు జాతులవగా నాలుగు తరగతులు. అవి గుణకర్మ లనుబట్టి ఏర్పడ్డాయి.

ప్రేమ వాహిని: 'పరమాత్మను చేరటానికి ప్రేమ ఒక్కటే మార్గం.'

'సూత్రధారుడు ఆడించినట్టు జీవి ఆడును'

'భగవత్ చింతనా గ్రంథాలు చదవాలి. ఇతరాలు మనిషికి తిక్కపుట్టిస్తాయి.

"సత్యం ధర్మం శాంతి అనే చేపలు పట్టుకొనటానికి మనిషి (విద్యార్థి) కొంగవలె (దొంగ) జపం చేయాలి"

—ఇవీ ఆ పుస్తకాల్లో సూక్తులు

అంతేనా....? శిక్షణార్థుల కిచ్చిన ఇతర గ్రంథాలు "బాబా గారి పూజావిధానం, సత్యం శివం సుందరం, బాబాగారి భజన కీర్తనలు, బాబామీద సుప్రభాతం, స్తోత్రాలు, అష్టకాలు, దండకాలు, ప్రబోధకాలు, మంగళహారతులు, సుఖశయన ప్రార్థనలు ఉన్నాయి.

## విజ్ఞాన శాస్త్రంపై దండయాత్రలు

విజ్ఞానశాస్త్రం వలన మనిషికి క్షణికమైనఆనందం మాత్రమే కలుగును. కాని శాశ్వతమైన మోక్షం కలుగదు. ఆధ్యాత్మిక క్రాంతి మార్గం నుండియే మానవుడు మోక్షంసాధింపగలడు. అణువిధ్వంసం

(9 వ పేజీ తరువాయి)

శ్రీ పాద నారాయణమూర్తి, దక్షిణ భారతీయ భాషా కేంద్రం-మైసూరు.

ప్రశ్న : నేను గ్రేడు I సంస్కృతపండితుడను. ప్రస్తుతం మైసూరు దక్షిణభారతీయ భాషాకేంద్రంలో తమిళభాష అధ్యయనం చేస్తున్నాను. గ్రేడు I సంస్కృత పండితుడుగా పనిచేస్తున్న నేను యం. ఏ. డిగ్రీతో సమానముగా గుర్తించబడిన సాహిత్య విద్యా ప్రవీణ యోగ్యతతోను, బి.యిడి.యోగ్యతతో సమానమైన(శిక్షశాస్త్రి) పండిత ట్రైనింగు యోగ్యతను మరియు తెలుగు యం.ఏ. యోగ్యతను కలిగియున్నాను. ఇట్లు హయ్యర్ క్వాలిఫికేషన్లు కలిగియున్న నేను 1974 స్కేళ్ళలో అదనపు ఇంక్రిమెంట్లు పొందుటకు అవకాశ మున్నదా? తెలియజేయండి.

జవాబు: అవును ఉన్నది. జి. ఓ. యం. యస్. నెం. 30928 ఎడ్యుకేషన్ తే 13-9-1977 2(3)లో "The advance increments in the revised pay scales 1974 shall be allowed for the teachers who have aquired the higher qualifications prior to 1-1-1974 also'' అని యున్న ఆదేశమును పరిశీలించండి.

---

నుండి మనిషిని రక్షించటానికే నేను వచ్చాను. — ఇదీ విజ్ఞాన శాస్త్రంమీద బాబాగారి బోధ.

## ఈ శిక్షణ తిరోగమనానికా ? పురోగమనానికా ?

ఓ ప్రక్క సెక్యులరిజం రాజ్యాంగ లక్ష్యంగా వుండగా ఈ పాక్షికమాధ్య మతతత్వబోధన విద్యం విడిగా, అధికారికంగా, ప్రభుత్వ స్థాయిలో కొనసాగించటం దారుణం. విద్యారంగంలో జరగాల్సిన మౌలికమైన మార్పుల్నిగూర్చి ఓప్రక్క అనేకకమిటీల నివేదికలుండగా పసివాళ్ళల్లో విచక్షణా జ్ఞానం పెంచాలనీ, హేతువాదదృష్టి కలుగజేయాలనీ, విద్యాలయాలు జాతి నిర్మాతల్ని రూపొందించే కేంద్రాలనీ ఆ నివేదికలన్నీ స్పష్టంగా చెప్తుండగా వాటన్నిటినీ బుట్టదాఖలాచేసి, బుర్రకు పుట్టిన బుద్ధితో, లక్షలాది ప్రజాధనంతో ఈ విధంగా ఆధర్మం పేరుతో సంకుచిత మౌఢ్యమ తత్త్వబోధన కొనసాగించటం గర్హణీయం.

ప్రజల అజ్ఞానాన్ని ఆధారం చేసుకొని ఓప్రక్క గొందికొక బాబా, సందుకొక అమ్మవారూ వెలుస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ మోసగిస్తున్న అనేక ఘటనలు పత్రికల్లో వస్తున్నయ్. స్వయంగా సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు శ్రీ కోవూరు హేతువాదదృష్టితో ఆ మాయల్నీ మర్మాల్నీ ఛాలెంజీచేస్తూ పత్రికల్లో బహిరంగ ప్రకటనలు చేస్తుంటే అలాగే బెంగుళూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ డా॥ నరసింహయ్యగారు వైజ్ఞానిక కమిటీని ఏర్పరచి మోసాల్నీ, వేషాల్నీ బట్టబయలు చేస్తున్నారు.

ఈ విధానం ఇలాగే కొనసాగితే కొన్నిరోజుల్లో మన విద్యాలయాలు బాబాల మఠాలుగా, విభూతులు రక్షరేకులు తయారుచేసే కర్మాగారాలుగా, మూఢవిశ్వాసాలమీద, దయ్యాలమీద పి.హెచ్.డి.లు ఇచ్చే కేంద్రాలుగా తయారయ్యే ప్రమాదముంది.

యీ తిరోగమన విధానాన్ని ఖండిస్తూ రాష్ట్రంలోని మేధావులూ, విద్యావేత్తలూ, ఉపాధ్యాయులూ, యీ వైరికల్ని వెంటనే ఎదుర్కోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# విద్యారంగం

## సమాజాని కతీతంగా వుంటుందా ?

—కె. కేశవరెడ్డి, పెదకూరపాడు

సమాజంలోని విద్యావేత్తలు, రాజకీయ వేత్తలు, పెద్దలు యువతలో చెలరేగుతున్న అశాంతిని క్రమశిక్షణా రాహిత్యాన్ని చూచి ఆందోళన చెందుతున్నారు. పడిపోతున్న నైతిక విలువలను చూచి కలవరపడుతున్నారు. అశాస్త్రీయ పరీక్షాపద్ధతి ఒక కారణమనీ విద్యా సంస్కరణలు జరగకపోవడం ఒక కారణమనీ రకరకాలు కారణాలు చెపుతున్నా అసలైన కారణం విద్యాలయాల్లో జరిగే ఎన్నికలనీ, ఎన్నికలవలన రాజకీయాలం కుళ్లు, కులతత్వాల ధూళి కమ్మడంతో విద్యార్థులలో అశాంతి తద్వారా ఆందోళన కారుమేఘాలు కమ్ముకవస్తున్నాయ"ని వాపోతున్నారు. "అణుయుగం పిల్లల ఆలోచనాతీరు వేరు. వీరిని మేము అర్థం చేసుకోలేము"ంటూ యుగధర్మంగా చిత్రీకరిస్తున్నారు. "విద్యార్థులలో అశాంతి ఒక మన దేశంలోనేకాదు, ప్రపంచ దేశాలన్నిటావుంది. ఇటు వర్ధమాన దేశాలు అటు సంపన్న దేశాలు కూడా విద్యార్థుల అలజడితో ఊగిపోతున్నా"యంటూ ఇది ప్రాపంచిక సమస్యగా చూపెడుతున్నారు.

మన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ సమస్యను ప్రస్తావిస్తూ "విద్యాలయాలలో అలజడులు పెచ్చరిల్లుతున్న క్రమశిక్షణారాహిత్యానికి మూలకారకులెవరు? ఎందుకు ఇన్ని విశ్వవిద్యాలయాలు మూతబడుతున్నాయి? మనం హఠాత్తుగా మంచివాళ్ళమెలా అయినాము? మన పిల్లలే అయిన విద్యార్థులు దుష్టులెలా అయ్యారు?" అని ప్రశ్నలువేసి వారే ఈ క్రింది విధంగా జవాబు చెప్పారు. "డిగ్రీలు పుచ్చుకొని తరువాత ఏమిచేయాలో విద్యార్థులకు తోచడం లేదు. భవిష్యత్తు అంధకార బంధురంగావుంది. ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకంలేదు. దేశంలో ప్రబలియున్న ఈ నిరుద్యోగ పరిస్థితియే విద్యార్థుల అలజడికి, విశ్వవిద్యాలయాల అశాంతికి ప్రధాన కారణం. చదువు ముగించుకొన్న తరువాత ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకం ఉంటే వారికి చింతవుండదు. ఈ అలజడి వుండదు. అశాంతిఉండదు. వారుకూడా బాధ్యతతో వ్యవహరిస్తారని" జవాబు చెప్పారు.

కాని ఒకసంగతి మనం తప్పక గుర్తుంచుకోవాలి.

విద్యార్థులుకూడా ఈ సమాజంలోని వారే.

ఈ సమాజంలోని మంచిచెడులు వారిపైకూడా ప్రతిఫలించక తప్పవు.

ఆ దృష్టిలో ప్రస్తుత సమాజ పరిస్థితుల్ని దాని ప్రభావాన్ని పరిశీలిస్తేతప్ప అసలు రోగం ఎక్కడవుందో బోధపడదు.

### సినిమాలు — పత్రికలు — సాంఘిక పరిస్థితులు

కోటీశ్వరుడు పతితమైన పేదవాలికొరకు చేసే త్యాగాలూ, హీరోచేత ఎవరి వరున వచ్చినప్పుడు వారువచ్చి వరుసగా దెబ్బలు తినిపోయే దొంగలముఠాలూ, బ్యాంకు రాబరీలు, హత్యరేపులు, రేప్‌సీనులు, అసభ్య ప్రసంగాలు, రెండర్థాల పాటలూ విస్తృతంగా పరచుకొనియున్న సినిమాలూ -

ఇలాంటి సినిమాలకు, ఆ సినిమాలలోని పాటలకు వ్యాపారస్థుల బ్యాటీక్రిముల ప్రకటనలకు బాకాలుగా కూడిన రేడియోలూ-

టన్నులకొద్ది ఉత్పత్తిచేయబడుతూ ప్రతి బీడీ బంకులోనూ ప్రత్యక్షమవుతున్న సెక్స్ పత్రికలూ-

ప్రతి టౌన్‌లోనూ అసంఖ్యాకంగా వున్న జూదగృహాలు, బార్‌లు. వసతి గృహాలపేరుతో నడుపబడుతున్న వ్యభిచారగృహాలు, ఆత్మవిశ్వాసంమీద దెబ్బతీస్తూ అదృష్టం, ఛాన్సులాంటి వాటిమీద వ్యామోహం కల్పించడానికి నిర్వహింపబడే రాష్ట్ర ప్రభుత్వాల లాటరీలూ -

ఎలాంటి సిద్ధాంత ప్రాతిపదికలేకుండానే గాలివాటం చూసి పార్టీలు మార్చి పదవుల కెగబ్రాకే పెత్తందార్లు వారిమోసపుటెత్తులు టక్కుటమార విద్యలు, రెక్కాడినా డొక్కాడని పేదప్రజానీకంపై వారుకార్చే మొసలికన్నీరూ-ప్రజల పేదరికమే పెట్టుబడిగా భ్రమలు పెట్టి లాభాలక్రింద ఉన్నత పదవుల కెగబ్రాకేవారూ - ఇంకా ఎందరో మహానుభావులూ - ఎన్నెన్నో సంఘటనలను పై విధ్యాన్ని యిముడ్చుకొన్న సమాజంలో విద్యార్థులు విద్య నేర్చుకోవాలి. ఉపాధ్యాయులు చదువుచెప్పాలి.

## విద్యారంగం - రాజకీయాలు

రాజకీయాలనేమాట "కుట్రలు - కుహకాలు" అనే సంకుచితమైన ధోరణిలో ఉపయోగింపబడుతున్నది. పాఠశాలలు, కళాశాలలు పవిత్రమైనవని వాటిలోనికి రొచ్చురాజకీయాలు ప్రవేశపెట్టి వాటిపవిత్రతకు కళంకం అపాదిస్తున్నారని చాలామంది చెప్తుంటారు. "ఐ హేట్ పాలిటిక్స్" "నాకు రాజకీయాలంటే అసహ్య"మని చెప్పడం, "అతడు చాలా మంచివాడండీ, రాజకీయాలకు దూరంగా వుంటా"డని చెప్పడం తరచుగా వింటుంటాం. రాజకీయాల్ని అసహ్యించుకోవడం వాటికి దూరంగావుండటం ఒకని ఉదాత్తతకు చిహ్నంగా భావించేవాళ్ళు వున్నారు. ఇలాంటివారు వారి వారి వ్యక్తిత్వాన్ని ఎవరికో తాకట్టుపెట్టి బానిసభావాల్ని అలవాటుగా మార్చుకొని సంఘంలో వుంటూనే మానసికంగా ఏకాకులైపోయిన పలాయనవాదులు. వీరు విద్యాలయాల్లోజరుపుకొనే జాతీయపండుగల సందర్భంగా మాట్లాడుతూ జాతీయనాయకుల త్యాగనిరతిని కీర్తిస్తూ యిప్పటి విద్యార్థులు రాజకీయాలు తెలుసుకోవచ్చుగాని వాటితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోరాదనీ, వాటివల్ల వారి విద్యార్జనకు భంగం వాటిల్లుతుందని ఉద్బోధిస్తూ, పాఠశాలలు కళాశాలలు వదలి అనాటి విద్యార్థులు స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖపాత్ర వహించారని చెప్పే విషయం సమయోచితంగా వదలివేస్తుంటారు.

అసలు రాజకీయాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏ రాజకీయపక్షం, ఏ వ్యక్తులు పరిపాలించాలనే విషయాన్ని నిర్ణయిస్తాయి. పాలకులు వారిని ఎన్నుకొన్న వారికేగాక అశేష ప్రజానీకం యొక్క ప్రతినిధులు. వారు చేసేవి శాసనాలు. అవి అమలుపరచడం వలన దేశం అభివృద్ధిపథంలో ముందుకుపోవాలి. భవిష్యత్తుకు అవి పునాదులు కావాలి. అందరికీ సంబంధించిన మరింత ప్రాధాన్యతగల విషయంలో కొంతమందికి వాటితో ప్రమేయంలేకుండా ఎలాపోతుంది? ప్రమేయం లేకుండా చేయాలని ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం?

ప్రతి రాజకీయపక్షం తన ఆశయాలు చాలా ఉన్నతమైనవనే చెపుతుంది. ఆశయాలు అచరణయోగ్యాలా? కాదా? ఆశయాలకనుకూలమైన అచరణ వుందా లేదా? ఎవరు నిర్ణయించాలి? ఈ దేశ ప్రజలు. ప్రజలలో నిరక్షరాస్యుల శాతం చాలాఎక్కువ. చదవనూ వ్రాయనూ వచ్చినవారంతా అక్షరాస్యులు. వారిలో చాలా మంది సామాజిక పరిజ్ఞాన శూన్యులు. విద్యాధికులు రాజకీయాలు కుట్రలు కుహకాలతో గూడియున్నవని యువకులను నమ్మిస్తూ సామాజిక పరిజ్ఞానం ఏమాత్రంలేని నిరక్షరాస్యులు పాలకులను నిర్ణయించడానికి దోహదం చేస్తున్నారు. ప్రజల అజ్ఞానం పెట్టుబడిగా పెత్తందార్లు చేసే వ్యాపారంలో విద్యాధికులు కొందరు బ్రోకర్లుగా వ్యవహరిస్తూ తమవాటా పర్సెంటేజి తాము కోరుతున్నారు. మరికొందరు సమస్యలతో రాజీపడి మౌలికమైన విషయాలంటే ఏమాత్రం అసక్తి కనపరచక ఉదాసీన వైఖరి నవలంబిస్తున్నారు. ఈ ధోరణి స్వార్థపరులకు పెత్తందార్లకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడుతుంది.

జాతిని చైతన్యవంతం చేయడంలో అధ్యాపకుల పాత్ర ప్రముఖమైనది. అభివృద్ధి నిరోధకులైన ఉపాధ్యాయుడు తన విద్యార్థులను ప్రస్తుత వినాశకర విద్యా విధానానికి బానిసలుగా తయారు చేస్తున్నట్లే విప్లవ భావాలుగల ఉపాధ్యాయుడు భావిపౌరులను విద్యార్థులలో దేశభక్తిని స్వాతంత్ర్య పిపాసను, పీడనకు సాంఘిక దురన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు అవసరమగు ధైర్య సాహసాలను జొప్పించవచ్చు.

కాన వర్గ సమాజపరిధిలోనే విద్యార్థి, ఉపాధ్యాయ జీవితాలు గిరాగిరా తిరుగుతూంటాయి. దాని ప్రభావం తప్పక వారిపై పడి తీరుతుంది. దానినుండి విముక్తి పొందేందుకు సంఘటిత శక్తితో పోరాడటం తప్ప మరోమార్గంలేదు.




**ప. గో. జిల్లాకు :** కె. వి. ప్రమీలాదేవి, బి.యస్.సి. బి.యి.డి. హెడ్‌మిస్ట్రెస్ (430-800) జడ్.పి.హెచ్. స్కూలు, చిన్నూరు, ఆదిలాబాద్‌జిల్లా 504201

కె.యస్.యస్.యం. మోహనరావు, బి.యస్.సి.బి.యిడి. (320-580) యు.పి.యస్.(1), చిన్నూరు, ఆదిలాబాద్‌జిల్లా 504201

**కృష్ణాజిల్లాకు :** సి. హెచ్. వీరబ్రహ్మం, గ్రేడ్ I తెలుగు పండిట్, జడ్.పి. హైస్కూలు, తుందుర్రుపోస్ట్, భీమవరం (వయా), ప.గో.జిల్లా.

**గుంటూరు జిల్లాకు** (భార్యాభర్తలు) టి. యల్. భాస్కరరావు, బి.ఏ.బి.యిడి.

ఎ. అన్నమ్మ, సెకండరీగ్రేడ్, పి.యస్;యు.పి. స్కూలు, కొరుటూరు, ఇందుకూరుపేట సమితి, నెల్లూరుజిల్లా.

యల్. రంగనాయకులు, సైన్స్‌అసిస్టెంట్, పి.యస్.యు.పి. స్కూలు, గుండ్లకొండ, పత్తికొండ సమితి, కర్నూలుజిల్లా.

**నెల్లూరు జిల్లా (వెంకటగిరి సమితికి)** యం. శ్రీనివాసులు, సెకండరీగ్రేడ్, జడ్. పి. హైస్కూలు, గునుపాడు, వయా, ఓజిలి, నెల్లూరుజిల్లా.



# చెన్నుపాటి భవననిధి

గత నెలవరకు అందిన మొత్తం రు. 34,504-60

శ్రీ యం.వి.వి.జి. కృష్ణశర్మ, పెదకళ్లేపల్లి, కృష్ణాజిల్లా 58-00

శ్రీ సిహెచ్. సుభాష్‌చంద్రబోసు (ప్రధాన కార్యదర్శి, వల్లజిర్ల సమితిశాఖ, ప.గో జిల్లా) గారిద్వారా రు. 185

శ్రీ కె. జి. కృష్ణమూర్తి, పి.యస్.ఇ యస్. నెం. 1 ఉంగుటూరు 10-00

,, ఆర్. సత్యనారాయణ ,, 8-00

,, సిహెచ్. సుభాష్‌చంద్రబోసు ,, 8-00

శ్రీమతి బి. ఇ. దేవకృప ,, 7-00

శ్రీ కె. కృష్ణంరాజు ,, 5-00

,, యం. కోటేశ్వరరావు ,, 5-00

,, ఎ. యస్. ఆర్. మూర్తి ,, 5-00

,, వై. యస్. ఆర్. శర్మ ,, 5-00

,, ఎ. వి. రామారావు ,, 5-00

,, పి.బి. వీరన్న, యస్.డబ్ల్యు.స్కూలు, ఉంగుటూరు 5-00

,, జి.వి.యల్.యన్. మూర్తి ,, 5-00

,, డి. యస్. భగవానులు, నారాయణపురం 5-00

,, ఎ. సత్యనారాయణ ,, 3-00

శ్రీమతి రాజమేరిమ్మ ,, 3-00

,, కె. సమాధానం ,, 3-00

,, డి. ఛార్లెట్ మణి ,, 3-00

కుమారి కె. నాగమణి ,, 5-00

శ్రీ యన్. వెంకటరావు, కడిమద్ద 5-00

,, పి. వీరాస్వామి, కొమ్ముగూడెం 5-00

,, హెచ్.వి. సత్యనారాయణమూర్తి, అప్పారావుపేట 5-00

,, బి. రామారావు, మాధవరం 5-00

,, జె. బసవలింగం, పుల్లలపాడు 5-00

,, పి.వి. ఆంజనేయులు, కంసాలిగుంట 5-00

,, వి.యస్. సత్యనారాయణ, యర్రమెల్లిపాడు 5-00

,, వి. శేషారావు అరుగొలను 5-00

,, ఆర్. సంజీవరావు, కాగులంపాడు 5-00

,, యల్. శేషాచారి, నవాబుపాలెం 5-00

కుమారి జి.వి. సుబ్బలక్ష్మి, మాధవరం 5-00

శ్రీ కె. శేషగిరిరావు, నీలాద్రిపురం 5-00

,, కె. దేనియల్ ,, 5-00

,, వి. బుల్లెయ్య, రామచంద్రపురం 5-00

,, బి. సత్యనారాయణరాజు, పి.యస్.యు.యస్., ఉంగుటూరు నెం. II 5-00

శ్రీమతి బి. గ్రేసమ్మ, ,, 5-00

శ్రీ జి.వి. శాస్త్రి, ,, 5-00

శ్రీమతి ఎ. కృష్ణవేణమ్మ, ,, 5-00

శ్రీ డి. రాఘవరావు, కాగుపాడు 5-00

శ్రీ కె. నరసింహమూర్తి (అధ్యక్షులు, రాయవరంసమితి) గారి ద్వారా రు. 367/-

శ్రీ యన్. వసంతరావు, సోమేశ్వరం 5-00

,, డి. జోనాతాను ,, 3-00

,, వి.కె.వి బి. శంకర్రావు ,, 5-00

,, టి.వి.యస్. కృష్ణారావు ,, 5-00

,, వై. విజయకుమార్ ,, 5-00

,, యస్. వల్లంరాజు ,, 5-00

,, కె. కృష్ణమూర్తి ,, 5-00

,, జి.వి.టి. కృష్ణారెడ్డి ,, 5-00

,, బి. షణ్ముఖరావు ,, 5-00

శ్రీమతి పి. మేరీగ్రేస్ ,, 5-00

శ్రీ ఎ. వీర్రాఘవులు ,, 5-00

,, టి. రామారెడ్డి రాయవరం 5-00

,, సి.హెచ్. సాయికృష్ణంరాజు ,, 2-00

,, యన్.వి. కృష్ణారెడ్డి ,, 5-00

,, ఆర్. సూర్యనారాయణమూర్తి, కుతుకులూరు 2-00

,, బి. వీరవెంకయ్య, ,, 2-00

,, ఎన్. కృష్ణమూర్తి, ,, 3-00

,, ఎన్. పూసలబ్బాయి ,, 3-00

,, ఎస్. ఆర్. కె. వి. నరసింహరాజు, ,, 3-00

,, కె. సుబ్బారావు, పెదపర్తి 5-00

,, కె. ఆదినారాయణరెడ్డి, కొమరిపాలెం 5-00

శ్రీమతి ఎన్. ఎస్తేరు, ,, 5-00

,, ఎస్. పుష్యరాగం ,, 5-00

,, ఎస్. సుందరమణి, ,, 5-00

శ్రీ ఎం. శ్రీహరి, ,, 5-00

శ్రీమతి ఎం. నాగమణి, కొప్పిపూడి 5-00

శ్రీ కె. అప్పారావు, ,, 5-00

,, కె. వి. లక్ష్మణరావు, పందలపాక 5-00

,, కె. వి. నరసింహం, ,, 5-00

,, పి. విశ్వేశ్వరరావు ,, 5-00

,, ఆర్. సూర్యనారాయణ ,, 5-00

శ్రీమతి యస్. అలీమా, కొమరిపాలెం 5-00

శ్రీ కె. పీటర్, మహేంద్రవాడ 5-00

,, కె. సూర్యారావు ,, 5-00

శ్రీమతి పి. జయమణి ,, 5-00

,, పి. సరస్వతి ,, 5-00

జి. సైదమ్మ ,, 5-00

శ్రీ జి. గోపాలరావు, నరాలవారిపాలెం 5-00

,, జె. నరసింహమూర్తి, ఉండూరు 5-00

,, వై. భీమశంకరం 5-00

,, ఆర్. సత్యం ,, 5-00

,, బి. ఆదినారాయణాచార్యులు, కందులపాలెం 5-00

,, కె. సత్యనారాయణ ,, 5-00

,, యస్. సత్యనారాయణ, గొల్లల చెరువు 5-00

,, పి. మేషక్, జుత్తుగపాలెం 5-00

| | | |
|---|---|---|
| ,, డి. అబ్రహాం వెంగతోడు | | 5_00 |
| శ్రీమతి వి. జెస్సీహేమలత, అనవర్తి | | 5_00 |
| శ్రీ యన్. వెంకటరత్నం | బిక్కవోలు | 5_00 |
| ,, యం.యస్.యస్. ప్రభాకరరావు | ,, | 5_00 |
| ,, యం. వెంకట్రావు | ,, | 5_00 |
| ,, పి. రామకృష్ణారావు | ,, | 5_00 |
| శ్రీమతి జి. లూసీ | ,, | 5_00 |
| ,, వి. మాధవీదేవి | ,, | 5_00 |
| ,, బి. వెంకటమ్మ | ,, | 5_00 |
| ,, బి. అలీసమ్మ | ,, | 5_00 |
| ,, బి. మరియమ్మ | ,, | 5_00 |
| ,, యస్. రూతురత్నం | ,, | 5_00 |
| ,, ఆర్. పైడమ్మ | ,, | 5_00 |
| శ్రీ వై. వెంకట్రావు, బలభద్రపురం | | 5_00 |
| ,, యు. సిహెచ్. సుబ్రహ్మణ్యం, ఊలపల్లి | | 5_00 |
| ,, జి. అమ్మిరాజు, బిక్కవోలు | | 5_00 |
| ,, జె. రామారావు, ఊలపల్లి | | 5_00 |
| శ్రీ వై. సూర్యనారాయణమూర్తి, రాయవరం | | 5_00 |
| ,, యస్. భాస్కరమూర్తి, | ,, | 5_00 |
| శ్రీమతి పి. కనకం, | ,, | 5_00 |
| శ్రీ యస్. గిరిధర్, | పొలమూరు | 5_00 |
| ,, యం. వెంకట్రాజు | ,, | 5_00 |
| ,, యు. జెబులోన్ | ,, | 3_00 |
| ,, జి. విక్టర్‌జోసఫ్, బలభద్రపురం | | 5_00 |
| ,, జి. నాగేశ్వరరావు, ఊలపల్లి | | 5_00 |
| ,, యస్. అప్పారావు, | ,, | 5_00 |
| ,, యస్. గోపాలరెడ్డి, పొలమూరు | | 6_00 |
| ,, యస్. వీర్రెడ్డి, వెదురుపాకసావరం | | 5_00 |
| ,, యం. భరతుడు | ,, | 5_00 |
| కుమారి కె.ఎల్. ప్రసన్నకుమారి | ,, | 5_00 |
| శ్రీ ఓ. ధనరాజు, | వెదురుపాక | 5_00 |
| శ్రీమతి ఆర్. భానుమతి | ,, | 5_00 |
| చి॥ కె. పాపారావు, చి॥ సీతారామమ్మల (భద్రాచలం) వివాహ కానుక | | 120_00 |
| శ్రీ పి. సత్యనారాయణరెడ్డి, శ్రీరామగిరి, ఖమ్మంజిల్లా | | 10_00 |
| ,, యం. గిరిధరరావు లెక్చెరర్, హిందూకళాశాల, గుంటూరు | | 10_00 |
| ,, కె. సుబ్బారావు (శెక్రటరీ, టి.వి. సెంటర్, బైనపాలెం, మొగల్తూరు సమితి, ప.గో. జిల్లా) గారిద్వారా రు. 93/- | | |
| శ్రీ కె. సుబ్బారావు | | 5_00 |
| ,, సి.హెచ్. మాధవరావు | | 5_00 |
| శ్రీమతి సి.హెచ్.వి.ఆర్. సూర్యకాంతం | | 5_00 |
| ,, పి. అనసూయ | | 5_00 |
| శ్రీ పి. జి. కె. గోఖలే | | 5_00 |
| ,, వై. భోజరాజు | | 5_00 |
| ,, ఆర్. రామమూర్తి | | 5_00 |
| ,, వై. ఆశీర్వాదం | | 5_00 |
| ,, జి. రాఘవయ్య | | 5_00 |
| ,, ఎ. నరసింహారావు | | 5_00 |

| | | |
|---|---|---|
| శ్రీమతి డి. లక్ష్మమ్మ | | 5_00 |
| శ్రీ పి. సదానందం | | 5_00 |
| ,, కె. గాబ్రియేల్ | | 5_00 |
| శ్రీ జె. సుభాకరరావు | | 5_00 |
| ,, వై. హనుమంతరావు | | 3_00 |
| ,, వి.వి. సూర్యనారాయణమూర్తి | | 3_00 |
| ,, జి. రామజోగి | | 3_00 |
| ,, డి. యస్. రామచంద్రమూర్తి | | 3_00 |
| ,, కె. జయరాములు | | 3_00 |
| ,, యం. రామదాసు | | 3_00 |
| ,, ఎ. జేసురత్నం | | 5_00 |
| శ్రీ అదుర్తి నారాయణమూర్తి (ముంజవరం, పి. గన్నవరం సమితి, తూ॥ గో॥ జిల్లా) తమ మనుమడు, మనుమరాళ్ళ వివాహ సందర్భాన | | 25_00 |
| శ్రీమతి కె. లీలాబాయి, మాధాపూర్, నల్గొండజిల్లా | | 10_00 |
| ,, ఎ. సరోజినీనాయుడు, ఏలూరు | | 10_00 |
| శ్రీ జి. చిట్టిబాబుద్వారా (రాయవరం సమితి) తూ॥ గో॥ జిల్లా రు. 165_00 | | |
| ,, యల్. సి.హెచ్. శామ్యూల్, రాయవరం | | 5_00 |
| ,, కె. సత్తిరెడ్డి, కొంకుదురు | | 5_00 |
| ,, పి. సత్యనారాయణ | ,, | 5_00 |
| ,, జి. చిట్టిబాబు | ,, | 5_00 |
| ,, కె.వి.యస్. మూర్తి, | మెళ్ళూరు | 5_00 |
| ,, కె. సూర్యారావు, | ,, | 5_00 |
| ,, పి.డి.సి. జోసఫ్ | ,, | 5_00 |
| శ్రీమతి డి. అనంతలక్ష్మి | ,, | 5_00 |
| శ్రీ వి. ధర్మరాజు, | మాచవరం | 5_00 |
| ,, కె. సత్యనారాయణ, | ,, | 5_00 |
| ,, సి. శాంసన్, | ,, | 2_00 |
| పి. రత్నమ్మ | ,, | 2_00 |
| శ్రీ పి. సత్యనారాయణమూర్తి, | ,, | 3_00 |
| శ్రీమతి వై. సరోజిని, | ,, | 3_00 |
| శ్రీ డి. సత్యనారాయణమూర్తి, | ,, | 3_00 |
| స్పెషల్ ఎలిమెంటరీస్కూలు | ,, | 3_00 |
| ,, | పులుగుర్త | 3_00 |
| శ్రీ వి.వి. రమణమూర్తి అండ్ స్టాఫ్ ,, | | 6_00 |
| ,, కె. రంగారావు, | పూలపల్లి | 5_00 |
| ,, కె. లక్ష్మీనారాయణ | ,, | 5_00 |
| శ్రీ డి. మల్లేశ్వరరావు | రాయవరం | 5_00 |
| శ్రీమతి వి. సత్యవతి | ,, | 5_00 |
| ,, టి. పద్మరాగం | ,, | 5_00 |
| ,, డి. డి. డి. మణి | ,, | 5_00 |
| శ్రీ యం. కామేశ్వరరావు | వందలపాక | 5_00 |
| ,, యం. శాతయ్య | ,, | 5_00 |
| ,, పి. వెంకటరెడ్డి | ,, | 5_00 |
| ,, యస్. భాస్కరరెడ్డి | ,, | 5_00 |
| ,, బి. రమాదిత్యశర్మ | ,, | 5_00 |
| ,, యం. డి. మదీనాబాషా | ,, | 5_00 |

,, ఓ. సుబ్బారావు ,, 5-00
శ్రీమతి టి. రాఘవకుమారి ,, 5-00
,, అర్షదున్నీసా, ముస్లింస్కూల్ ,, 5-00
శ్రీ కె. బి. సత్తిరెడ్డి, కొమరిపాలెం 5-00
శ్రీ యస్. రామకృష్ణారావుగారిద్వారా రంగంపేట సమితి, తూ. గో. జిల్లా 100-00
శ్రీ యు. అమ్మిరాజు,దంపతులు తాపేశ్వరం,తూ.గో.జిల్లా 116-00
ఉలవపాడు సమితిశాఖ, ప్రకాశంజిల్లా 200-00
శ్రీ యన్. పురుషోత్తం, అంబాజీపేట, తూ గో. జిల్లా 10-00
,, డి. సూర్యనారాయణమూర్తి, దంగేటివారిపాలెం, తూ.గో. జిల్లా 5-00
,, డి. వెంకటేశ్వరరావు, బాపట్ల 5-00
స్టాఫ్ అసోసియేషన్, యస్ వి.యస్. హైస్కూలు, వ్యాసాశ్రమం, చిత్తూరు జిల్లా 20-00
శ్రీ కె. బక్కయ్య దంపతులు, చుంచులూరు, నెల్లూరుజిల్లా 500-00
,, జి.వి. భాస్కరరావు(సామర్లకోట) ద్వారా 128-00
,, డి. శ్రీనివాసరెడ్డి, జి. మామిడాడ 10-00
,, ఎస్. శ్రీనివాసరెడ్డి, ,, 20-00
,, యు. బుల్లెబ్బాయి, గన్నేదేడు 10-00
,, ఎస్. ప్రభాకరరావు ,, 10-00
,, వి. భాస్కరరావు ,, 10-00
,, కె. ఎస్. వి. సుబ్బలక్ష్మి ,, 10-00
,, జి. యు. భాస్కరరావు 8-00
,, డి. సూరారెడ్డి, 20-00
,, కె. భీమ శంకరరెడ్డి ,, 20-00
,, ఎస్. పాపయ్యరాజు ,, 10-00
శ్రీ వి. వెంకటరావు (కపిలేశ్వరపురం సమితి తూ॥ గో॥ జిల్లా) గారి ద్వారా రు. 51/-
శ్రీ బి. యస్. కాశివిశ్వేశ్వరరావు 5-00
,, పి.హెచ్. సత్యనారాయణ 5-00
,, గుత్తుల సత్యనారాయణ 5-00
,, యల్. చిన్నబ్బాయి 5-00
,, హెచ్. సత్యనారాయణ 5-00
,, వి. పట్టాభిరామయ్య 2-00
,, యస్. దయాల్ 2-00
ఏడిద, కొత్తపేట స్కూలు 10-00
శ్రీమతి డి. వీరమ్మ 2-00
,, వి. మేరీగోల్డు 2-00
,, పి. ఆలీసు 2-00
,, ఐ. బి. సరోజిని 2-00
,, కమలకుమారి 2-00
,, టి. లలిత 2-00
శ్రీ టి. కృష్ణారెడ్డి, (కార్యదర్శి, మ. నగర్ జిల్లాశాఖగారి ద్వారా రు. 70-00
శ్రీ అండ్ శ్రీమతి యి. నారాయణ, మార్చాల 5-00
శ్రీ యం. వెంకటనారాయణ, అండ్ బ్రదర్సు మార్చాల 5-00
చి॥ డి.యస్. మోహనవంశి, కురిమిద్ద 10-00
శ్రీ ఎ. రాంరెడ్డి, మార్చాల 5-00

## చందా దారులకు – కార్య కర్తలకు

1. పత్రిక మీకు చేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్క గల చందా నెంబరు డైరీలో నోట్ చేసుకోండి.

2. అడ్రసు మార్పులుగాని, పత్రిక అందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా **చందా నెంబరు** తెలపండి. లేనిచో పరిశీలింపబడవు.

3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.

4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిస్టులు పంపిన, నంబర్లు యిచ్చి ఒకటి పంపగలం.

5. పత్రిక సొమ్ము యం. ఓ. చేయువారు ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, అకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి. యం. ఓ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.

6. సంఘం సొమ్ము యం. ఓ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అకులవారివీధి, విజయవాడ-2 అడ్రసుకు పంపండి.

7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపువారు **"IKYAUPADHYAYA"** పేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపవచ్చు.

8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపువారు **"A. P, United teacher's federation"** పేరిట ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపండి.

9. చెన్నుపాటి భవన నిధికి యం. ఓ. చేయువారు ప్రధాన కార్యదర్శి పేరను, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా అయిన **"A. P. U. T. F. CHENNUPATI BULIDING FUND"** అనుపేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసు చేసి పంపించండి.

10. పత్రికకుగాని, సంఘమునకుగాని, భవన నిధికిగాని సొమ్ము పంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేర పంపరాదు.

11. జీవిత చందాదారులు ఫోటోలు పంపించిన శాఖలు నెగెటివ్‌లు అక్కరలేదు.

**ఆదర్శం :** శ్రీ యర్రంభిక్షం (నర్సాపూరుగూడెం, నల్గొండజిల్లా) గారు తమ జీవిత చందాను కోదాడ, ప్రాంచి లైబ్రరీ తరపున చెల్లించి పత్రికల కుపయుక్తం చేశారు.


శ్రీ అండ్ శ్రీమతి డి. అల్వాల్‌రెడ్డి ,, 10-00
,, యం. రంగారెడ్డి, ముచ్చర్లపల్లి 10-00
,, రాములు (అధ్యక్షులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, కల్వకుర్తి) 5-00
,, పి. పాండురంగయ్య, వెల్దండ 5-00
,, పి. కరుణాకరరెడ్డి, జాజాల 5-00
,, సంబు పుల్లయ్య, కల్వకుర్తి 5-00
,, పి. సింహయ్య, వెల్దండి 5-00

36,762-60

# జీవిత చందాదారులు



280. శ్రీ అర్. యస్. జయశేఖర్
ఐనపుర్రు, ప. గో. జిల్లా



288. శ్రీ జి. చెన్నబసవయ్య
కాకినాడ, తూ. గో. జిల్లా



290. శ్రీ డి. దశరధరామయ్య
పేరాల, ప్రకాశంజిల్లా.



292. శ్రీ కె. వెంకటేశ్వర్లు
మంచి, ప. గో. జిల్లా



295. శ్రీ యం. కోటేశ్వరరావు
ఉంగుటూరు, ప. గో. జిల్లా




296. శ్రీ ఎ. యస్. సత్యనారాయణ
ఘంటావారిగూడెం, ప. గో. జిల్లా



298. శ్రీ యస్. అమ్మన్నశాస్త్రి
ధవళేశ్వరం, తూ॥ గో॥ జిల్లా



300. శ్రీ వి. శ్యామలరావు
కాకినాడ, తూ॥ గో॥ జిల్లా



301. శ్రీ కె. నరసింహమూర్తి
చింతలపల్లి, తూ॥ గో॥ జిల్లా

# సమస్యా తోరణం

## హిందీపండితులు - వారి సమస్యలు

— షేక్ సాబ్జాన్

(గతసంచిక తరువాయి)

20. హిందీని అనివార్యభాషగా 6వ తరగతినుండి బోధించుటకు ఉత్తర్వులు వున్నందున పీరియడ్లసంఖ్యతో నిమిత్తములేకుండా ప్రతి అప్పర్ ప్రయిమరీ పాఠశాల యందు ఒక గ్రేడ్-2 పండితుని నియమించవలెను.

21. ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తము లేకుండా హిందీ లెక్చరర్లను నియమించవలెను.

22. ప్రతి డిగ్రీ కళాశాలలోను, ఒక హిందీ గెజిటెడ్ లెక్చరర్‌ను నియమించవలెను.

23. ప్రతి జిల్లాకు ఒక హిందీ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసరును నియమించే ఏర్పాటు చేయవలెను.

24. ప్రతి జిల్లాకేంద్రములో ఒక హిందీ టైప్‌రైటింగ్ టెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేయవలెను.

25. ఎస్.ఎస్.సి. పరీక్షలో మొత్తం మార్కులలో హిందీ మార్కులు కలువవలెను.

26. కాలేజీలలో స్పెషల్ హిందీలో విద్యార్థుల సంఖ్య పరిమితితో నిమిత్తము లేకుండ తరగతులను నిర్వహించుటకు అనుమతించవలెను.

27. పోస్టులు పర్మనెంటుచేసి రెగ్యులరు గ్రాంటు విడుదల చేయవలెను.

28. హిందీ అధ్యాపకులులేని అప్పర్ ప్రయిమరీ పాఠశాలలలో చదువు విద్యార్థులు హిందీ అక్షరాభ్యాసము 8 వ తరగతిలో చేయుచున్నారు. కావున అట్టి పాఠశాలలకు హిందీ పోస్టులు వచ్చునంతవరకు పార్టుటైం అధ్యాపకులను నియమించవలెను.

29. హిందీపోస్టులు వచ్చినప్పుడు పార్టుటైం హిందీ పండితులుగా పనిచేయు అధ్యాపకులనే ఆ పోస్టులందు భర్తీచేయవలెను.

30. ప్రవీణ, విద్వాన్ పరీక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు బి. ఎ. తో సమానముగా గుర్తించివున్నందున పట్టభద్ర నియోజకవర్గం నుండి శాసన మండలికి జరుగు ఎన్నికలలో ప్రవీణ లేక విద్వాన్ డిగ్రీ పొందిన వారందరికి ఓటుహక్కు కల్గించవలెను.

31. ప్రతి పాఠశాలలోను, కళాశాలలోను హిందీ రెఫరెన్సు పుస్తకములు కొనుటకు ప్రత్యేకమయిన గ్రాంటును మంజూరు చేయవలెను.

32. జిల్లా హిందీ ప్రచారక్ మండలి సభ్యులతో జి. ప. కార్యదర్శి, జిల్లాకలెక్టర్లు 2 మాసముల కొకపర్యాయము సమన్వయ సమావేశము జరుపి హిం-పం.ల సమస్యలపై చర్చలు గావించవలెను.

33. సెకండరీగ్రేడ్ పోస్టులలోగల బి.యి.డి.లను అప్‌గ్రేడ్ చేసిన విధముగానే బి.యిడి. అర్హతగలిగిన గ్రేడ్-2 పండితులను కూడా గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేయవలెను.

34. హిందీ పండితులు తమ పాఠశాల కార్యక్రమమునకు ఆటంకము వాటిల్లకుండ తీరిక సమయములలో వయోజన హిందీ తరగతులు నిర్వహించుటకు ప్రభుత్వము అనుమతించవలెను.

35. బోగస్ సర్టిఫికెట్లనిచ్చు విద్యాసంస్థలకు సంబంధించిన పరీక్షా కేంద్రములను రద్దుపరచవలెను.

36. అన్ని మేనేజిమెంట్ల వారు శిక్షణ పొందిన వారికి ఉద్యోగావకాశములు కలిగించవలెను.

37. అకౌంట్ టెస్టు పాస్ అయిన క్వాలిఫైడ్ గ్రేడ్-1 పండితునకు హెడ్మాష్టరు ప్రమోషన్ కలిగించవలెను.

38. హిందీ పాఠ్య ప్రణాళిక తయారుచేయుటలోను, హిందీ పాఠ్య పుస్తకముల కమిటీలలోను, బోధనానుభవము గల హిందీ అధ్యాపకులకు ప్రాతినిధ్యం యివ్వవలెను.

39. గ్రేడ్-2 పండితుల సాంవత్సరిక యింక్రిమెంటును రు. 11 ల నుండి 12 రూపాయలకు పెంచవలెను.

40. అధ్యాపకులులేని పండితుల శిక్షణ పొందు విద్యార్థులకు 10 మార్కుల మోడరేషన్ కలిగించవలెను.

41. బి ఇడి, తెలుగు పండిట్, ఉర్దూమున్షీ, సెకండరీ గ్రేడు ట్రయినింగుకు వెళ్లుటకు ప్రవేశ పరీక్షలులేవు. మెరిట్ ప్రకారం ఎన్నుకొంటారు. రిజర్వేషన్సు కలవు. కానీ హిందీ పండితుల ట్రయినింగుకు మాత్రం ప్రభుత్వం ప్రవేశ పరీక్షలు నిర్వహించుచున్నది. రిజర్వేషన్సులేవు. ఇది అన్యాయం. రెండు మూడేళ్లుగా ప్రభుత్వాధికారుల పర్యవేక్షణలో హిందీ పరీక్షలు జరుపబడుచున్నప్పుడు హిందీ డిగ్రీలు సంపాదించిన వారిని అనుమానించుట తగదు. కావున ప్రవేశ పరీక్షలు రద్దుపరచవలెను.

42. ఎ.పి.ఇ.ఆర్. రూల్ నెం. 50 ప్రకారం ఆంధ్రప్రదేశ్ డి.ఎస్.ఇ.గారిచ్చిన ఆర్.సి.నెం. 1987 బి 1-2/77 తో 15-4-1978 ననుసరించి సెకండరీగ్రేడు పోస్టులలో తెలుగు పండితుల శిక్షణ పొందిన వారిని నియమించి సెకండరీగ్రేడు స్కేలునిచ్చే అవకాశం తెలుగు పండితులకేగాక హిందీపండితులకు కూడా అన్వయించేటట్లు ఉత్తర్వు నివ్వవలెను.

## వెలుగు బాట! — సుదర్శనం

భక్తా!
నీకు ముక్తిలేదు!
రుద్రాక్ష పిల్లుల్ని
భజిస్తూ కూర్చుంటే
నీవు భుజింప బడతావు!
మేక వన్నె మెకాల్ని
మేజువాణితో పైకెత్తితే
అడ్రసు లేకుండా ఆరగింప బడతావు!
బావురు పిల్లుల
బహిరంగ పలుకు!
నరభక్షక వ్యాఘ్రాల
నడ్డి విరగగొట్టు!
అప్పుడే నీకు ముక్తి!
అప్పుడే నీకు రక్తి!

# ఉపాధ్యాయుడు మారుతున్న ప్రపంచంతోపాటు తానూ మారాలి

# గుంటూరు జిల్లా విద్యా, వైజ్ఞానిక మహాసభల్లో ప్రముఖుల ఉద్బోధ

ఉపాధ్యాయుడు మారుతున్న ప్రపంచంతోపాటు తానూ మారాలని, నిత్య విద్యార్థిగా జ్ఞానాన్ని పెంచుకుంటూ బాలబాలికల్ని సరియైన రీతిలో తీర్చిదిద్దాలని జిల్లా నలుమూలల నుండి వచ్చిన 500 మంది ప్రతినిధుల నుద్బోధిస్తూ శ్రీ జి. శ్రీమన్నారాయణ (ఆహ్వానసంఘాధ్యక్షులు) స్వాగతం చెప్పేరు.

యు.టి.యఫ్. జిల్లాశాఖ పక్షాన పొన్నూరు, జిల్లా పరిషత్ హైస్కూలులో అగస్టు 15, 16 తేదీలలో జిల్లా విద్యా మహాసభలు అతి వైభవంగా జరిగాయి.

శ్రీ జి. రామమూర్తి (మున్సిపల్ కమీషనర్) జాతీయ పతాకాన్ని, శ్రీ బి.హెచ్. సోమశేఖరరావు (స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) సంఘ పతాకాన్ని ఆవిష్కరించటంతో ఆ మహాసభలు ప్రారంభమయ్యాయి.

మొదటిరోజు ప్రతినిధులసభకు శ్రీ యం.రాయన్న అధ్యక్షత వహిస్తూ 'విద్యారంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, ప్రభుత్వం దానిపై చేస్తున్న ప్రయోగాలు ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. ఆదర్శ పాఠశాలలంటూ ఏవేవో మార్పులు తీసుకురాగలమని భ్రమలు కల్పిస్తున్నారనీ, బూజుపట్టిన భావాలవైపు నడిపిస్తున్నారనీ విమర్శిం చారు, విధినిర్వహణ సమర్థవంతంగా సాగాలనే దృష్టితో పనివేళలు మార్పుచేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదనీ, వ్యవస్థలో తీవ్ర మైన మార్పులేనిదే ప్రభుత్వ యంత్రాంగంలో రెడ్‌టేపిజంపోవటం అసంభవమనీ, ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో యీ మార్పు అనేక కష్టాల్ని తెచ్చిపెడుతుందనీ అన్నారు.

శ్రీ ఎ. వెంకటస్వామి (రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి) ప్రారంభోపన్యాసం చేస్తూ యు. టి. యఫ్ కార్యక్రమాల్ని వివరించి పోరాడకుండా ఏ సమస్యా పరిష్కారం గావటంలేదనీ, సాధించు కున్న జి. ఓ లకు కూడా నిరంకుశాధికార వర్గం అవరోధాలు కల్పి స్తున్నదనీ, సెప్టెంబరు 8 న జరిగే 'చలో హైదరాబాద్' పోరాటా నికి సన్నద్ధులు కావలసిందిగా ఉద్బోధించారు.

శ్రీ టి. అంజిరెడ్డి (ప్రధాన కార్యదర్శి, జిల్లాశాఖ) కృషి నివేదిక సమర్పిస్తూ 'జిల్లాలో ఉపాధ్యాయవర్గం మేల్కొన్నదనీ, సంఘటిత శక్తిచూపి వివిధ పోరాటాల్లో సహకరించిందని తన అభి నందనలు తెల్పారు. జిల్లాలో సాగించిన వివిధ పోరాటాల్ని, కార్య క్రమాల్ని వివరించారు. దాదాపు 20 మంది చర్చల్లో పాల్గొని ఉద్య మాభివృద్ధికి తగు సూచనలు చేశారు. చర్చానంతరం నివేదికలు ఆమోదింపబడ్డాయి.

## అపూర్వ ప్రదర్శన

ఆ సాయంత్రం పొన్నూరు పట్టణంలో ఉపాధ్యాయుల అపూర్వ ప్రదర్శన జరిగింది. బానిస విద్యావిధానం నశించాలని, నిరక్షరాస్యత నిర్మూలించాలని, నిరుద్యోగులకు జీవన భృతి యివ్వాలని, సమగ్ర విద్యాబిల్లు ప్రవేశ పెట్టాలని, ధరల్ని అదుపులో పెట్టాలని వివిధ నినాదాలతో సాగిన ఆ ప్రదర్శన పట్టణంలోని అన్ని తరగతుల ప్రజల్లో ఉత్సాహాన్ని కల్గించింది.

తర్వాత జరిగిన సభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఐ.




వసంతకుమార్ ప్రసంగించారు. ఆదర్శపాఠశాలలు, వయోజన విద్యావ్యాప్తి, కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని వీటి విధానాలలో నిర్వహణలో కొన్ని లోటుపాట్లున్నా ప్రభుత్వం పాలసీగా తీసుకొన్నందున సహకరింపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రెండవరోజు ఉదయం జరిగిన ప్రతినిధుల సభలో అక్రమ బదిలీలు, జీతాలు అందకపోవటం, జి.ఓ.లు అమలు జరుపక పోవటం, ఖాళీ పోస్టులు నింపటం, పార్ట్‌టైం హిందీ పండితులు మొదలగు సమస్యలపై వివిధ తీర్మానాలు చర్చింపబడి ఆమోదింప బడ్డాయి.

ఆ సాయంత్రం శ్రీ డి. రామిరెడ్డి (రాష్ట్రసంఘ కార్యదర్శి) అధ్యక్షతన విద్యాగోష్ఠి జరిగింది.

శ్రీ యం. జె. మాణిక్యారావు ప్రారంభోపన్యాసం చేస్తూ ఉపాధ్యాయుల స్టేటస్, వారి వేతనవిధానం మారనిదే విద్యాస్థాయి పెరిగేదికాదని సమస్యా పరిష్కారానికి సమైక్య పోరాటం తప్ప మార్గాంతరంలేదని, యు. టి. య ఫ్. క్లిష్టపరిస్థితుల్లో కూడా అనేక సమస్యలపై సరియైనకాలంలో నాయకత్వంవహించి కార్యక్రమాలు నడిపిందనీ, ఉపాధ్యాయ వర్గం సాగించే ప్రతి పోరాటానికి తన సహకారం ఉంటుందనీ, జూనియర్ కాలేజీలను యు.జి.సి. పరిధి లోకి తీసుకొన్నపుడే వారి సమస్యలు పరిష్కరింప బడతాయనీ ఉద్బోధించి సభికులడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలుచెప్పి అను మాన నివృత్తి చేశారు.

శ్రీ కె. శ్రీమన్నారాయణ (రిజిస్ట్రార్, నాగార్జున యూని వర్సిటీ) శ్రీ గంగారావు (బి.డి.ఓ., పొన్నూరు సమితి) శ్రీ ఎ. కోటేశ్వరరావు(పరిషత్ విద్యాధికారి)గార్లు సందేశాలిచ్చారు.

పిదప శ్రీ కె. గణపతిరావు (హెడ్మాష్టర్, ఓరియంటల్ హైస్కూలు) సిలబస్ తగ్గించాలని, పాఠ్యగ్రంథాలలోని అవక తవకల్ని ఎత్తిచూపుతూ ప్రయోజనాత్మకమైన ప్రసంగ వ్యాసాన్ని పఠించారు.

శ్రీ యం. గిరిధరరావు (లెక్చరర్, హిందూ కళాశాల, గుంటూరు) ఉపాధ్యాయ విద్యార్థి సంబంధాలపైన చక్కని సూక్తు లతో ప్రసంగించారు. చైనా మేధావి చెప్పిన సూక్తిని ఉదహరిస్తూ "నీకు ఒక సంవత్సరం ముందుచూపువుంటే ఒకవిత్తనం నాటమనీ, పదిసంవత్సరాల ముందుచూపువుంటే ఒక చెట్టు నాటమనీ, వంద సంవత్సరాల ముందుచూపువుంటే విద్యాబోధన చేయమనీచెప్పి

విద్యారంగంపై ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వ్యాపార దృష్టిని విశితంగా విమర్శించారు.

శ్రీ యస్. మల్లి ఖార్జునరావు (జెడ్.పి. హైస్కూలు,ఉప్పల పాడు) నాన్‌డిటెన్షన్‌స్కీము స్వరూప స్వభావాల్ని దాని అమలులో ఎదురవుతున్న అవాంఛనీయ పరిస్థితుల్ని ప్రతిభావంతంగా వివరించారు.

శ్రీ మైనేని వెంకటరత్నం (ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ) ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని వివరించారు. స్థానిక హైస్కూలు మున్సీగారు మైనారిటీ భాషా సమస్యల్ని తేట పరిచారు.

శ్రీ బి. రాధాకృష్ణమూర్తి (ప్రధాన కార్యదర్శి, పొన్నూరు సమితిశాఖ) మహాసభల్ని దిగ్విజయం చేయటానికి తోడ్పడిన వారం దరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనలు చెప్పేరు.

ప్రతినిధులకు ఆ మహాసభలు జరిగిన రెండు రోజులూ ఉచిత భోజన వసతి సౌకర్యం ఆహ్వానసంఘం ఏర్పాటు చేసింది.

## నూతన కార్యవర్గం

శ్రీ వి. సూర్యానారాయణ రాజు (ప్రధాన కార్యదర్శి, తూ. గో, జిల్లాశాఖ) గారి పర్యవేక్షణలో జరిగినఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ యం. రాయన్న ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. అంజిరెడ్డి. ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు యస్. వి. బసవయ్య, కె. పకీరయ్య, కె. నారాయణరావు, కె. కేశవరెడ్డి కార్యదర్శులుగా సర్వశ్రీ వి. విశ్వనాథం, వై. యల్. నారాయణ, పి. సుదర్శనరావు, కె నారాయణమూర్తిగార్లు మరి 19 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## విద్యాబిల్లు వెంటనే చట్టం చేయాలి

### ప.గో.జిల్లాయు.టి.ఎఫ్. జనరల్‌కౌన్సిల్‌డిమాండు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం స్థానిక కన్యకా పరమేశ్వరీ వర్తకసంఘ భవనములో యీ నెల 2, 3 తేదీలలో అత్యంత జయప్రదముగా జరిగినది. దానికి జిల్లా నలుమూలలనుండి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా యన్. జి. ఓ. అసోసియేషన్ ఇతర సర్వీసు సంస్థల నాయకులు సందేశాలిచ్చిన పిదప శ్రీ కె. రామవరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పోలిశెట్టి ఉద్యమ నివేదికల్ని ప్రవేశపెట్టారు. చర్చల్లో వివిధ సమితి సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీమైనేని వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన విద్యాగోష్టిలో శ్రీ వి. వి. రమణారావు (పరిషత్ విద్యాధికారి) మాట్లాడుతూ వివిధ మేనేజిమెంట్ల స్థానే చట్టబద్ధ విద్యాబోర్డులక్రిందికి విద్య వచ్చినపుడే సమస్యా పరిష్కారం సులభమని, విద్యాభివృద్ధి జరుగగలదని అవిధంగా ఉపాధ్యాయ వర్గం స్వయం వ్యక్తిత్వంలో ముందుకు పోవాలని ఉద్బోధించారు. శ్రీయుతులు వి. వి. భాస్కరరావు (స్థానిక హైస్కూలు హెడ్మాస్టరు) నాన్ డిటెన్షన్ విధానం అమలులో ఎదురౌతున్న క్లిష్ట పరిస్థితుల్ని వివరించి విద్యార్థుల్ని చదువు వైపు ఆకర్షించే విధానాలు అవలంబించాలన్నారు. శ్రీ జి.యస్.ఆర్ సత్యనారాయణరాజు బి. ఎ. బి. ఇ. డి విద్యార్థి ఉపాధ్యాయ సంబంధాల్ని గురించి మాట్లాడారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో స్థానిక యం.యల్.ఏ శ్రీ యిందుకూరి రామకృష్ణంరాజుగారు మాట్లాడుతు జాతినిర్మాతలుగా ఉపాధ్యాయులు రూపొందాలని, సమస్యా పరిష్కారానికి తమ సహకారాన్ని వెల్లడిస్తూ మాట్లాడేరు. శ్రీ పి సుబ్బిరెడ్డి (బి.డి.ఓ) గారు మాట్లాడుచు రిటైరైన రోజున ఉపాధ్యాయులకు సంక్షేమనిధి స్కీమునుండి పదివేల రూపాయలు అందించాలని, అందరికి ఇంటి అద్దె ఇవ్వాలని ఉగ్గడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామిగారు విద్యాభివృద్ధికి యు. టి. యఫ్. చూపుతున్న వెలుగుబాటను వివరించారు.

పిదప సమితి ప్రధానకార్యదర్శి శ్రీ ఈమని సత్యనారాయణ మూర్తిగారు అభినందనల్ని చెప్పేరు.

సమితిశాఖ సహకారంతో అధ్యక్షులు శ్రీ యం. వి. రామ రాజుగారు వినోద వైజ్ఞానిక కార్యక్రమములు, ప్రతినిధులకు ఉచిత భోజన వసతి సౌకర్యములు నిర్వహించారు.

**నల్లజర్ల సమితిశాఖ :** 13-8-78ననమితి నూతన కౌన్సిల్ సమావేశం శ్రీ జె. బసవలింగంగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. సుభాష్‌చంద్రబోసు ప్రవేశ పెట్టిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. శ్రీయుతులు ఇ. సత్యన్నారాయణమూర్తి, ఆర్. విశ్వనాధరాజు, యస్. ఆర్. పోలిసెట్టి యం. నాగేశ్వరరావు, రహమాన్‌గార్లు యు. టి. యఫ్. కార్యక్రమాల్ని వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామిగారు సందేశమిచ్చారు. పిదప శ్రీ బి. యస్. గోపాలంగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ జె. బసవలింగం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి.హెచ్. సుభాస్‌చంద్రబోస్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ సి హెచ్. ఎ. జయరాజు, కె. లాజరస్, ఎ. వెంకటేశ్వరరావుగార్లు కార్యదర్శులుగా సర్వశ్రీ యన్. వెంకట్రావు, వి. భాస్కరరావు, పి. వీరాస్వామిగార్లు, మరి 9 మంది కార్యవర్గ సభ్యులు, 5 మంది జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

సమితి ప్రధాన కార్యదర్శి భవన నిధికి తాము సేకరించిన రు. 165 విరాళాన్ని శ్రీ వెంకటస్వామిగార్కి అందజేశారు. జీవిత చందాల స్కీము అగస్టునుండి అమలు పరచుటకు నిర్ణయించారు.

**చిలకలూరిపేట ఏరియాశాఖ :** 30-7-78 న శ్రీ కె. సాంబశివరావు పర్యవేక్షణలో గుంటూరు జిల్లా, చిలకలూరిపేట ఏరియా అడ్‌హాక్ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ పి. కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శిగా శ్రీ పి. కోటయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ డి. బాపిరెడ్డి, యం. శ్రీనివాసమూర్తి, యన్. కష్టారావు, కార్యదర్శులుగా సర్వశ్రీ యం. పోలిశెట్టి, బి. నాగేశ్వరరావు, ఆర్. వెంకటేశ్వర్లుగారు ఎన్నికయ్యారు.

**బాపట్ల సమితి:** 30-7-78న బాపట్లసమితి నూతన కౌన్సిల్ శ్రీ పి. ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ మైనేని పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. సుదర్శనరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. శ్రీనివాసరావు. ఉపాధ్యక్షులుగా శ్రీ సిహెచ్. జ్ఞానసుందరం, శ్రీ డి. ఎలీషారావు, కార్యదర్శులుగా శ్రీ పి. రామకోటేశ్వరరావు, శ్రీ డి. కాంతారావు మరి 7 గురు కార్యవర్గ సభ్యులు, 8 గురు జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

★

## ఉపాధ్యాయులకు కూడా బోనస్ ఇవ్వాలి
## నల్గొండజిల్లా కౌన్సిల్ డిమేండ్

ఉపాధ్యాయులకు కూడా బోనస్ ఇవ్వాలని, ఉపాధ్యాయ సంఘాల సూచనలతో వెంటనే విద్యాబిల్లు చట్టంచేయాలని, పదవీ విరమణ వయస్సు 60 సం॥ ఉండాలని నల్గొండజిల్లా నూతన. కౌన్సిల్‌సమావేశం 27-8-78 న శ్రీ పి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై వివిధ తీర్మానాలు చేసింది.

కోదాడులో జరిగిన ఆ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి 70 మంది దాకా ప్రతినిధులు వచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ సమర్పించిన కృషి నివేదిక, శ్రీ జయప్రతాపరెడ్డి ప్రవేశపెట్టిన ఆర్థికనివేదికలపై చర్చల్లో 20 మందిదాకా పాల్గొని ల్లాలో ఉద్యమాభివృద్ధికి తగుసూచనలు చేశారు.

శ్రీ జి. లక్ష్మయ్య (రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు), శ్రీ ఆర్. రాఘవయ్య (రాష్ట్రశాఖ కార్యదర్శి) ఆ సమావేశానికి హాజరై సందేశాలిచ్చారు.

శ్రీ మైనేని వెంకటరత్నం పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. సత్యనారాయణ మరి 27 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. రాష్ట్ర కౌన్సిలర్సుగా శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ వి. బంగారయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

**మహబూబ్‌నగర్ జిల్లాశాఖ :** జిల్లా కార్యవర్గ సమావేశం 6-8-78 న మహబూబ్‌నగర్‌లోని జిల్లా కార్యాలయంలో శ్రీ కె. యాదగిరాచార్య అధ్యక్షతన జరిగింది. వివిధ మేనేజిమెంట్ల క్రిందనున్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యా సమస్యల్ని చర్చించి 7-8-78 న జిల్లా పరిషత్ విద్యాధికారి, ఇన్‌చార్జి డి.యి ఓ. గార్లతో ప్రాతినిధ్యం జరిపేరు. సమన్వయ సమావేశానికి సంఘాన్ని పిలవాలని, ప్రమోషన్లు, సి. డి, ఎరియర్సు మొదలగు 31 సమస్యల్ని అధికారుల దృష్టికితేగా వారు సావధానంగా విని త్వరితంగా పరిష్కరించగలమని హామీలిచ్చారు. ఈ రాయబారాలలో శ్రీయుతులు యాదగిరాచార్య, అలీ అహమ్మద్, యస్. విజయకుమార్. ఆర్. రామిరెడ్డిగార్లు పాల్గొన్నారు.

**తాళ్ళరేవు సమితి :** సమితి సమన్వయ సమావేశం 8-8-78న జరిగింది. యు.టి.యఫ్. తరపున శ్రీ యం. శ్రీరాములు, శ్రీ అబ్దుల్ రహమాన్‌గార్లుహాజరై అదనపు ఇంక్రిమెంట్ల ఎరియర్లు, హెచ్.ఆర్.ఎ. స్టేషనరీ వివిధ వ్యక్తిగత సమస్యలు అధికారుల దృష్టికితెచ్చి పరిష్కరింపవలసిందిగా కోరటం జరిగింది.

**అమృతలూరు సమితి :** 6-8-78న శ్రీసి.హెచ్. లాజరస్ అధ్యక్షతన తెనాలిలో నూతన కౌన్సిల్ సమావేశమయింది. శ్రీ వై.యల్. నారాయణ (జిల్లాసంఘ ఉపాధ్యక్షులు) పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ సి.హెచ్. లాజరస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకె. నారాయణరావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు పి. ముక్తేశ్వరరావు, కె. రాధాకృష్ణమూర్తి జి. కె. ప్రసాదరావు, కార్యదర్శులుగా శ్రీయుతులు వై. శ్రీధరరావు, పి. వెంకటేశ్వరరావు, బి. సుబ్బారెడ్డి మరి 18 గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**మార్కాపూరు సమితి :** శ్రీ కె.బాలకోటయ్య(ప్రకాశం జిల్లాశాఖ ఉపాధ్యక్షుడు)గారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యం. వి. సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అబ్దుల్ సయ్యద్, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. సి. హెచ్. జక్రయ్య, పి. బుగ్గారెడ్డి, పి. కృపాకరరావు కార్యదర్శులుగా సర్వశ్రీ పి. అల్లూరిరెడ్డి. కె.శ్రీనివాసులు, జి. సి. హెచ్. సుబ్బయ్య, మరి 6 గురు కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు.

**కపిలేశ్వరపురం సమితిశాఖ :** నవంబరు 1977 ఇంక్రిమెంట్ల ఎరియర్లు 15 శాతం కట్ లేకుండా యల్. యఫ్. ఆఫీసుకు కాకినాడ పంపించి టీచర్లకు ఇప్పించాలని, బి.డి.ఓ.గారితోను, శ్రీ యస్. వెంకటరెడ్డి (గనులశాఖామాత్యులు) గారితోను ఆగస్టునెలలో సమితిశాఖ రాయబారం జరిపింది. శ్రీ పి. వెంకటరావు భవననిధికి రు. 58 లు విరాళం ప్రకటించారు.

**మెదక్ జిల్లాశాఖ ;** 2-7-78 న మెదక్‌జిల్లా నూతన కౌన్సిల్ జహీరాబాద్‌లో సమావేశమై జిల్లాశాఖకు అధ్యక్షులుగా శ్రీ యం. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. యస్. ఆర్. సన్యాసిరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. వీరయ్య, కార్యదర్శిగా శ్రీ సి.హెచ్. నారాయణగార్లను ఎన్నుకొన్నారు.

**మంగళగిరి సమితి :** శ్రీ టి. అంజిరెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. సైదారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ జె. కోటిరెడ్డి, శ్రీ జి. అర్లప్ప, కార్యదర్శులుగా శ్రీ బి ఫ్రాన్సిస్, శ్రీ యస్. వీరాంజనేయులు 30-7-78న జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో ఎన్నికయ్యారు.

**తిరుపతి పట్టణ కేంద్ర ఉపాధ్యాయ సంఘం :** 17-6-78 న జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో సెంటర్ కార్యదర్శిగా శ్రీ కె. వెంకటేశ్వర్లు (యు. టి. యఫ్. జిల్లా కార్యదర్శి) సహాయ కార్యదర్శిగా శ్రీమతి పి. లక్ష్మమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**సన్మానం :** ది. 5-8-1978 ఈమని సమితిలోని కొల్లిపర సెంటరులో గత మాసం రిటైరైన ఉపాధ్యాయులగు శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ కె. ప్రకాశరావు, శ్రీమతి ఎ. చంద్రలీలమ్మ, శ్రీమతి బి. జీవామృతంగార్లకు సన్మానసభ జరిగినది.

సదరు సమావేశములో శ్రీ బి. వెంకటేశ్వర్లు ఈమనిరేంజి డి.ఐ. శ్రీ ఎమ్. వెంకట్రావు జె డి.ఐ.గారలు హాజరై సన్మానితుల సేవలను గురించి వివరించిరి. శ్రీ ఎన్. నాగేశ్వరరావుగారు నవ ప్రసూన మాలికను సమర్పించిరి. సభలో శ్రీ ఎస్. వీరభద్రయ్య గారు రెగ్యులర్ పాఠశాల పురోభివృద్ధికి సహకరించుటకు వాగ్దానము చేసిరి. శ్రీ వై. సాంబశివరావు వందన సమర్పణ గావించిరి.

**తుంగతుర్తి సమితి :** నల్గొండ జిల్లా తుంగతుర్తి సమితి యు.టి.యఫ్. శాఖ అడ్‌హాక్ బాడీకి అధ్యక్షులుగా శ్రీ కె. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ జి. సంజీవరెడ్డి, కార్యదర్శులుగా శ్రీ డి. భాస్కర్, శ్రీ కె. సోమయ్యగార్లు ఎన్నికయ్యారు.

**వర్సంపేట సమితి :** 13-8-78న జరిగిన నూతన కౌన్సిల్‌లో సమితి శాఖకు అధ్యక్షులుగా శ్రీ యం. సుందరయ్య,

ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. నమ్మయ్య, శ్రీ డి. వేణుగోపాలాచారి, కార్యదర్శులుగా శ్రీ కె. రామాచార్య, శ్రీ ఆర్. ఉపేందర్ ఎన్నికయ్యారు.

**రాయబారాలు:** 30-8-78 న సమితి శాఖ ఆఫీసు బేరర్లు బి.డి.ఓ.ను ఇతర అధికారులను కలిసి 11 ముఖ్య సమస్యలపై మెమోరాండం ఇచ్చారు. సి. డి. రెండవ వాయిదా, కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, వాటి ఎరియర్లు, అక్రమ బదిలీలు, కంటింజెన్సీ మొదలగు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాబడినవి.

**గన్నవరం సమితి :** 20-8-78 న జరిగిన కృష్ణాజిల్లా గన్నవరం సమితి టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో యు.టి.యఫ్. ఫ్రంట్ అభ్యర్థుల్ని 7గురికి 4గురు గెలిచినందుకు కార్యాకర్తలకు, సొసైటీ ఓటర్లకు సమితి యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ పి.శ్రీరాములు తమ అభినందనలను తెల్పుతున్నారు

**ఆకివీడు సమితి :** 12-8-78 న శ్రీ జి. అర్జునుడు అధ్యక్షతన సమితి నూతనకౌన్సిల్ సమావేశమై అదనపు అర్హతలు గలవారికి అదనపు ఇంక్రిమెంట్లు, 77 జూన్‌లో ఓటరు జాబితా వ్రాసినవారికి ఎరెండ్ లీవు, మ్యూచివల్ రిక్వెస్టు బదిలీలు, తుఫాను అడ్వాన్స్, సి.డి. చెల్లింపులో తేడాలు మొదలగు సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని తీర్మానాలు చేసింది.

**వర్ధన్నపేట సమితి :** 27-8-78న సమితి నూతన కౌన్సిల్ సమావేశంజరిగింది. శ్రీ యం. సుందరయ్య పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ జి. భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. సోమయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. కుమారయ్య, శ్రీ యస్. భద్రయ్య, కార్యదర్శులుగా శ్రీ బి. వెంకటనర్సయ్య, శ్రీ వి. లక్ష్మి నారాయణ, మరినల్గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

వెంటనే సమన్వయ సమావేశం జరపాలని, ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, టి.టి.ఐ. ట్రైనింగుకు 45 శాతం షరతు తొలగించి అందరు ఇన్‌సర్వీసు టీచర్లకు శిక్షణావకాశాలు కల్పించాలని శ్రీ జి. భద్రయ్య అధ్యక్షతన సమావేశం వివిధ తీర్మానాలు చేసింది.

**హైదరాబాద్ నగరశాఖ :** దోమల్‌గూడాలోని వివేకానంద రాష్ట్రీయ విద్యాలయ హైస్కూలుకు, వైదిక ఆశ్రమ కన్యా గురుకులంకు, బేగంపేట యు.పి.స్కూలుకు, మేనేజిమెంటు అక్రమాలఫలితంగా గత నాల్గు సంవత్సరాలనుండి డైరెక్ట్‌పేమెంట్ ఇవ్వబడుతున్నది, కాని 78 మార్చి, ఏప్రియల్, మే నెలలకు గ్రాంటు రిలీజయినా ఆ టీచర్లకు జీతాలు చెల్లించబడకపోవటం దారుణం. ఆ విషయం నగర యు.టి.యఫ్. శాఖ, డైరెక్ట్‌పేమెంట్ స్కూల్సు ఆర్గనైజేషన్, శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావుగార్లు విద్యా మంత్రిగారికి, విద్యాశాఖ డైరెక్టర్‌గారి దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈ జాప్యాన్ని ఖండిస్తూ నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. పుల్లారావు, డైరెక్ట్‌పేమెంట్ టీచర్, ఆర్గనైజేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ విఠల్‌మూర్తి సదరు టీచర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఒక ప్రకటనలో కోరారు.

## మహబూబ్ నగర్ జిల్లాలో కార్డు క్యాంపెయిన్

జిల్లా శాఖ పక్షాన గతంలో జరిపిన రాయబారాలపై అధికారులు అలక్ష్యచర్యకు నిరసనగా ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వస్తుందని కార్డు క్యాంపెయిన్ నిర్వహించబడింది. దాదాపు 500 కార్డులు జిల్లా కలెక్టరుగార్కి అగస్టు, సెప్టెంబరుల్లో పోస్ట్‌చేయబడ్డాయి. ఇది జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో నూతనాధ్యాయం. దీన్ని జయప్రదంచేసిన జిల్లా ఉపాధ్యాయ వర్గానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. యాదగిరాచార్య, శ్రీ ఎస్. విజయ కుమార్ తమ అభినందనలు తెల్పుతున్నారు.

**వరంగల్ జిల్లాశాఖ :** 23-8-78 న జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య, శ్రీ యం. సుదర్శనంగార్లు కలెక్టర్‌గార్ని కలిసి యీమధ్య జరిగిన బదిలీలలోని అక్రమాల్ని తెలిపారు. వాటికి మరింత న్యాయం కలుగజేస్తానని కలెక్టర్‌గారు హామీ యిచ్చారు.

తిరిగి వాటివిషయమై 28-8-78 న జడ్. పి. విద్యాధికారిని కలిసి చర్చించగా త్వరలో బదిలీలను సరిజేస్తూ ఆర్డర్లు యిస్తామన్నారు. పి.యి.టి.ల, హిందీ పండితుల, డ్రాయింగ్ టీచర్లకు రావలసిన ప్రమోషన్లు, అప్‌గ్రేడేషన్, సెలక్షన్‌గ్రేడ్స్ విషయం కూడా అదేరోజు చర్చించారు. డి.యి.ఒ గారిని కలిసి హెచ్. పి. సి. వారి రీ-ఫిక్సేషన్, జి. పి. యఫ్. లోన్స్ విషయం వారిదృష్టికి తెచ్చారు. ఫలితంగా 2-9-78న సంఘాల ప్రతినిధులలో జడ్. పి. ఆఫీసులో సమస్యా పరిష్కారానికి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయబడింది.

**మొగల్తూరి సమితిశాఖ :** సమితి శాఖ నూతన కౌన్సిలు సమావేశం 29-8-78 న నర్సాపురంలో శ్రీ యస్. వెంకటశెట్టి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రనాయకులు శ్రీ ఎ. వెంకటస్వామి జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బి. యస్. గోపాలం, వై. వెంకటరావు, పి. వెంకట్రావుగార్లు దానికి హాజరై సందేశాలిచ్చారు. సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి సమర్పించిన వివేదిక చర్చానంతరం ఆమోదించబడింది. పిదప శ్రీ యస్ వెంకటశెట్టి అధ్యక్షులుగా శ్రీ పి. కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా సర్వశ్రీ వి. శ్రీరామమూర్తి, సి. హెచ్. జేసురత్నం, ఎ.సి.హెచ్. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ యల్. గంగభోగిరాజు, జి. రాఘవయ్య, ఎ. నాగేశ్వరరావుగార్లు కార్యదర్శులుగా మరి 18 మందితో ఎన్నుకోబడింది.

**సమితిశాఖ ఘనవిజయం :** మొగల్తూరుసమితి బి.డి.ఓ నిరంకుశ చర్యల్లో భాగంగా పెరవలి సమితికి సరెండర్ చేసిన శ్రీ యస్. వెంకటశెట్టి, పోడూరు సమితికి సరెండర్ చేయబడిన శ్రీమతి యస్. కామాక్షమ్మ ఆరు మాసాల అనంతరం తిరిగి మొగల్తూరు సమితికి ఎలాట్ కాబడి 10-7-78న ఉద్యోగాల్లో చేరటం జరిగింది. ఈ విజయానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు, యం.యల్.సి.లకు, సమితి స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. వి. భాస్కరరావుగార్కి సమితిశాఖ అభినందనాలు తెల్పుతున్నది. యు టి.ఎఫ్. ఉద్యమాన్ని సమితిలో లేకుండాచేస్తానని ప్రగల్భాలు పలికిన బి.డి.ఓ. గారికే అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్‌పై బదిలీ జరగటం నిరంకుశాధికారులకు ఓ గుణపాఠం.

**కల్వకుర్తి సమితి :** సమితి బి.డి.ఓ. గారి అధ్యక్షతన 19-8-78 న సమన్వయ సమావేశం జరిగింది. యు.టి.యఫ్.తరపున సర్వశ్రీ జి. లక్ష్మారెడ్డి, ఎన్. విష్ణుమూర్తి, అలీఅహ్మద్ గార్లు పాల్గొని వివిధ సమస్యల్ని అధికారుల దృష్టికితెచ్చి చర్చించారు. ఫలితంగా జి. పి. యఫ్. అకౌంట్ నెంబర్లులేనివారికి వెంటనే తెప్పిస్తామనీ, పెండింగ్‌లో ఉన్న ఎల్. ఐ. సి, జి. పి. యఫ్. ప్రీమియమ్స్ సత్వరమే తెప్పిస్తామనీ, సి డి. మూడో వాయిదా సొమ్ము త్వరలో తెప్పించియిస్తామని, ఇంక్రిమెంట్లు మంజూరీలో జాప్యం జరుక్కుండా చేస్తామనీ, 77-78 కంటె జెన్సీలు వెంటనే చెల్లిస్తామనీ, సమావేశ మినిట్స్ అందజేస్తామనీ, మ్యూచువల్ బదిలీలు వెంటనే చేస్తామనీ, ఎ. వ్. బి. టి. ప్రమోషన్లకు పరీక్ష చివరితేదీ నుండి వర్తించేట్లు చేస్తామనీ, బి. డి. ఓ. హామీయిచ్చారు.

**నల్గొండజిల్లా ;** జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ, రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్య 29-8-78 న జిల్లాకలెక్టర్, డి.యి.ఓ. జడ్.పి. కార్యదర్శిగార్లను కలిసి ఇతర జిల్లాలనుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, గుమస్తా పదవులనుండి మారిన ఉపాధ్యాయుల విషయాలపై, సీనియారిటీపై రాయబారం జరిపారు. జిల్లాఅధికారులు ఆ సమస్యల్ని పరిశీలించి న్యాయం కల్గిస్తామన్నారు. ఈ రాయబారాల్లో జిల్లాసంఘ సభ్యులు శ్రీ కొండయ్య, శ్రీరామకోటేశ్వరరావుగార్లు పాల్గొన్నారు.

30-8-78 న నర్సంపేట సమితి బి.డి.ఓ.గారితో చర్చలు జరిపి అనేక పెండింగ్ పేబిల్స్, కంటింజెన్సీస్ అప్పటి కప్పుడే మంజూరు చేయించుకోవటం జరిగింది.

ఈ రాయబారాల్లో సర్వశ్రీ జె కనకయ్య, సి.హెచ్. సుదర్శనం, ఆర్. ఉపేందర్, యం. సుందరయ్య, వీరాస్వామిగార్లు కూడా పాల్గొన్నారు.

## నెహ్రూమెమోరియల్ హైస్కూలు (మలక్‌పేట) టీచర్ల ధర్నా పోరాటం

హైదరాబాద్, మలక్‌పేటలోని నెహ్రూ మెమోరియల్ స్కూలు టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ మొత్తం 28 మంది పూర్తి జీతాలివ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్నిరకాల శలవులు మంజూరు చేయాలని 8 కోర్కెలతో 11-9-78 న స్కూలుముందు ధర్నా చేశారు.

ధర్నా శిబిరాన్ని శ్రీ ఎ శ్యామసుందరరావు (యం.ఎల్.సి) ప్రారంభించారు. శ్రీయుతులు ఎ వెంకటస్వామి (యు టి..యఫ్ ప్రధాన కార్యదర్శి) మైనేని వెంకటరత్నం (ఎడిటర్, ఐక్య ఉపాధ్యాయ) యం. సూర్యారావు (ప్రధాన కార్యదర్శి, ఎ. పి. యన్. జి. ఓ ల సంఘం) విజయప్రసాద్ ప్రధాన కార్యదర్శి, (ప్రభుత్వ కాలేజీ టీచర్స్ అసోసియేషన్) టి. మునిస్వామి (ఉపాధ్యక్షుడు, ఎ. పి. యన్. జి. ఓ ల నగరశాఖ) యమ్. నరహరి (కార్యదర్శి, యు. టి. యఫ్) పి. భాస్కరశర్మ, టి. పుల్లారావు (యు.టి.యఫ్ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు) గార్లు సత్యాగ్రహులకు తమ సహకారాన్ని తెల్పుతూ ప్రసంగించారు.

వినాదాలతో ధర్నాశిబిరం మధ్యాహ్నందాకా సాగింది. పిదప మేనేజిమెంటు దిగివచ్చి ఉపాధ్యాయ ప్రతినిధులతో సంప్రదింపులు సాగించింది. కోర్కెల్ని చాలవరకు అంగీకరించటంతో ధర్నా చాలించబడింది.

**పెద్దాపురం :** పెద్దాపురానికి విద్యాశాఖ మంత్రి వచ్చిన సందర్భాన 3-9-78 న తాలూకా రిటైర్డు టీచర్స్ తరపున సర్వశ్రీ యన్. వెంకయ్య పంతులు, పి. బంగార్రాజు, జె. అచ్యుతరామయ్య డి. సత్యనారాయణగార్లు మంత్రిగారిని కలిసి కోర్కెల పత్రాన్ని సమర్పించారు. విద్యామంత్రి సావధానంగా విని రిటైర్డు టీచర్ల సమస్యల్ని పరిష్కరింపగలనని హామీయిచ్చారు.

**సన్మానం :** వివిధ పదవులు నిర్వహించి 31-8-78 న పదవీ విరమణచేసిన సందర్భాన శ్రీ టి.లక్ష్మయ్యగార్కి ఆదిలాబాద్ జిల్లా యు. టి. యఫ్. కార్యకర్తలు సన్మానసభలు నిర్వహించి వారి సేవల్ని ప్రస్తుతించారు.

**భీమవరం పట్టణ శాఖ :** 2-9-78న పట్టణ కౌన్సిల్ సమావేశం శ్రీ పి. నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ జి. వెంకట్రావు కృషి నివేదిక సమర్పించారు. 'హైద్రాబాద్ ఛలో' ప్రదర్శనలో ఎక్కువమంది పాల్గొనాలని కార్యకర్తలు నిర్ణయించారు. నివేదికపై చర్చల్లో సర్వశ్రీ పి. ఎన్. మూర్తి, జి. వి. రావు, కె. గౌరీపతి, ఎస్. ఎస్. ఎన్. శర్మ, బి. యం. హెచ్. రాజకుమారిగార్లు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా సమన్వయ సమావేశం

27-7-78న జిల్లాకలెక్టర్ ఆఫీసులో ఉపాధ్యాయ సమస్యలపై సమన్వయ సమావేశం జరిగింది. ఇతరసంఘ ప్రతినిధులతోబాటు యు. టి. యఫ్. తరపున శ్రీయుతులు కె నారాయణరావు, యన్. సీతారామాచారి, యన్. రామకోటేశ్వరరావు, యం. యేసురత్నంగార్లు దానికిహాజరై వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

పెన్షన్‌గ్రేడ్స్ నిమిత్తం పంపబడిన సర్వీస్‌రిజిస్టర్‌లు తిరిగి ఉపాధ్యాయులకు పంపుట, సప్లిమెంటరీబిల్సు ఎరియర్లు, పి. యఫ్. స్లిప్పులు, చెల్లించవలసిన పి. డి, టి. టి. ఎ. బిల్లుల ఎరియర్లు, రిటైర్డ్ టీచర్ల పి యఫ్. మొత్తాలు బదిలీలలోని లోపాలు, మొదలైన సమస్యలతోపాటు అనేక వ్యక్తిగత సమస్యలపై చర్చలో జరిపి నిర్ణయాలు తీసుకోబడినవి. ఆ సమావేశానికి చెందిన మినిట్సు అన్ని సంఘాలను పంపబడ్డాయి.

**సూర్యాపేట సమితి ;** 30-7-78 న సూర్యాపేటలో జరిగిన సమావేశంలో యు. టి. యఫ్. సమితిశాఖ అధ్యక్షులుగా శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యన్. భాస్కర రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ డి అరుణకుమార్, కార్యదర్శిగా శ్రీ డి. రవిశంకర వర్మ ఎన్నుకోబడ్డారు.

## తెనాలిలో ఉపాధ్యాయునిపై దౌర్జన్యం

12-9-78న నాజర్‌పేట, మునిసిపల్ ఎలిమెంటరీస్కూలులో విధి నిర్వహణ చేస్తున్న శ్రీ పి. రామమూర్తిని స్థానికులు కొందరు చెప్పులతో, చేతులతో కొట్టడం జరిగింది, ఆ దౌర్జన్యాన్ని ఖండిస్తూ దోషులను విచారించి శిక్షించవల్సిందిగా కోరుతూ తెనాలి పట్టణ యు. టి. యఫ్. శాఖ ఇతర ఉపాధ్యాయ సంఘాల సహకారంతో కలెక్టరుకు, మునిసిపల్ కమీషనర్‌కు సంయుక్త మెమొరాండం సమర్పించడం జరిగింది.

## విద్యారంగంలో పెత్తందారీతనం నశించాలి

### విద్యాబిల్లు వెంటనే చట్టంచేయాలని ఆక్టా ఆందోళన

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే విద్యాబిల్లు చట్టంచేయాలని డిమాండ్ చేస్తూ 9-9-78 న రాష్ట్రవ్యాప్త టెలిగ్రాం క్యాంపెయిన్, సంతకాల కార్యక్రమం చేపట్టి అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం (ఆక్టా) మేనేజిమెంట్ల దురన్యాయాల్ని వివరిస్తూ ఓకరపత్రం వేసింది. దాని సారాంశాన్ని యీ క్రింద యిస్తున్నాం.

అణగదొక్కబడిన బలహీనవర్గాల సముద్ధరణ కోసమూ, నవసమాజ నిర్మాణానికీ పూనుకొంటున్న ఈ రోజుల్లో విద్యారంగంలో పెత్తందారీ తనానికి చోటులేదు. అన్నిరంగాల్లో సామాజిక అదుపు అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థపైకూడా చట్టబద్ధమైన అదుపుకు సమగ్ర విద్యాబిల్లును ప్రతిపాదించటానికి కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నది. కాని కొన్ని స్వార్థపరవర్గాలు ఈబిల్లులోని ముఖ్యాంశాలను నీరుగార్చటానికి నిరంతరం ప్రయత్నిస్తున్నవి. ఈ వత్తిళ్ళకు తలవగ్గక ప్రజాభిప్రాయాన్ని మన్నించి విద్యాబిల్లు తక్షణమే చట్టంగా చేయాలని కోరుతున్నారు.

### ప్రైవేటు యాజమాన్యాల దురాగతాలు

అనేక ప్రైవేటు యాజమాన్యాల అకృత్యాలను ప్రస్తుతం తనకున్న అధికారాలతో అరికట్టడంలో ప్రభుత్వం తన నిస్సహాయ స్థితివెల్లడిస్తోంది. దానికైనాఈబిల్లు తక్షణం చట్టంగావటం అవసరం.

—విద్యాసంస్థల నిధులను ప్రభుత్వ గ్రాంట్లకు తమ పరపతులను పెంచకోటానికి, స్వార్థప్రయోజనాలకు వాడటం

—ఉద్యోగాలను వేలంవేసి నిస్సహాయులైన నిరుద్యోగులను కొల్లగొట్టడం

—సిబ్బంది జీతభత్యాలను సకాలంలో చెల్లించకుండా నెలల తరబడి జాప్యంచేసి హింసించటం

—కక్ష సాధింపు చర్యలతో ఉద్యోగ భద్రత లేకుండా సిబ్బందిని తొలగించటం

— ప్రభుత్వ నిబంధనలను ఖాతరు చేయకపోవటం

— సిబ్బందిని తొలగించే ఉద్దేశంతో కావాలని కొన్ని తరగతులకు, కోర్సులకు, విద్యార్థులకు ప్రవేశాన్ని నిరాకరించటం

— విద్యా సంస్థల్ని వంశపారంపర్య హక్కుగా అనుభవిస్తూ, జేబు సంస్థలుగా దిగజార్చివేయటం

— వేలకొలది ధనం డొనేషన్లరూపంలో విద్యార్థులనుండి వసూలుచేయటం

— సంకుచిత కులప్రయోజనాలకు విద్యాలయాన్ని ఉపయోగించుకోవటం

—విద్యాలయాన్ని శాశ్వతంగా మూసివేస్తామని బెదరించటం

ఇవీ ప్రైవేటు యాజమాన్యాల దురాగతాల్లో కొన్ని మచ్చుతునకలు.

---

వివాహ కానుక : శ్రీ కె. పాపారావు (జడ్.పి.యస్.యస్., సింగరాయపాలెం) బి. సీతారామమ్మ (మేట్రన్, భద్రాచలం) గార్ల వివాహ సందర్భాన భవననిధికి రు. 120/- విరాళం ఇచ్చారు. శ్రీ టి. వి. ఆర్. చంద్రంగారి అధ్యక్షతన జరిగిన యీ వివాహ కార్యక్రమాన్ని రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ ఆర్. శ్రీరాములుగారు జరిపించారు. ఖమ్మంజిల్లా సంఘపక్షాన శ్రీ వి. నర్సయ్య శుభాకాంక్షలు అందించారు.

---

పత్రికా సమీక్ష

## రంగస్థలి

(మా స ప త్రి క)

'కళ కళ కోసం కాదు, ప్రజల కోసం' అని ఆచరణలో చాటిన స్వర్గీయ డా॥ రాజారావుగారి ముచ్చటైన ముఖచిత్రంతో నాటకరంగం, క్రీడారంగం, ఆరోగ్యరంగం, విద్యారంగం, సాహితీరంగం మహిళారంగం యువతరంగం, వివిధ రంగాలకు చెందిన శీర్షికలతో 'రంగస్థలి' ప్రారంభ సంచిక మా కార్యాలయానికి చేరింది. సంపాదకీయంలో పేర్కొన్నట్లు 'మానవ జీవితంలోని విభిన్న రంగాలకు' ఈ పత్రికలో స్థానం కల్పించి సర్వాంగసుందరంగా, ప్రతిభావంతంగా, ఆకర్షణీయంగా, ప్రయోజనకరంగా వెలువరించారు. వ్యాపారసాధనాలుగా అవాస్తవికజీవితాల్ని ప్రతిబింబిస్తూ వెలువడే అనేక పుట్టగొడుగు పత్రికల కంటె సాంఘిక ప్రయోజనం గల ఇటువంటి అభ్యుదయ పత్రికలు అందరూ ఆహ్వానించదగినవీ, పెంచి పెద్దజేయ దగినవి.

వెల రూపాయి. వలయువారు 'ఎడిటర్, రంగస్థలి, మాకావారివీధి, హనుమాన్ పేట, విజయవాడ - 520003 సం॥చందా రు. 12 లు పంపండి.

దాని గౌరవ సంపాదకులు ప్రజావైద్యశాల డాక్టర్ యం. రామారావు. సంపాదకవర్గం సర్వశ్రీ జె. సుందరకృష్ణ వీరశ్రీ పోతురాజు, వి. శిరీష్‌కుమార్‌గార్లు.

---


క్వార్టర్లీ ప్రశ్న పత్రాలు

(నూతన మూల్యాంకనా పద్ధతి ననుసరించి)

| | |
|---|---|
| 2, 3, 4 తరగతులు | 0-25 |
| 5 వ తరగతి (హిందీలో) | 0-30 |
| 6, 7 తరగతులు | 0-40 |

జి. వరలక్ష్మి
W/O జి. వెంకట్రావు
సుంకర పద్దయ్యగారి వీధి
భీమవరం-1 ప గో. జిల్లా.

స్థాపితం : 1939 సం॥ ఫోన్లు : 73467, 77052

# లక్ష్మి జనరల్ స్టోర్సు

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరీతో తయారు చేయబడిన డీలక్సు నండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు బెనారస్, అరణి పట్టుచీరలు 100% టెరినిన్, టెరికాటన్, దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరీవూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఒ.సి.యం. మిల్సు.

తక్కువ ధరలను చూచి నకిలీ రకములను కొని మోసపోకండి. నేత చీరెలు రంగుపోయినచో వాపసు

# లక్ష్మి డిపార్టుమెంటు స్టోర్సు ఫోన్ : 75033

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

అత్యుత్తమమైన ఆహారపదార్థములను సేకరించి పరిశుభ్రముగా బాగుచేయించి ప్రజానీకమునకు సప్లయి చేయవలెననే మహదాశముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుతున్న ఆంధ్ర దేశమునందలి మొట్ట మొదటి డిపార్టుమెంటుస్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్సు, టాయిలెట్లు, ఫ్యాన్సీ సామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయ చేయండి.

# లక్ష్మి షోరూమ్ ఫోన్ : 77055

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక ఆధునిక బిన్నీ బట్టల షాపు.

నాణ్యములో, మన్నికలో, రంగుల గ్యారంటీలో, ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్ని రకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను, ప్రభుత్వము వారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములును లభించును.

కాకిడ్రిల్లు, బ్లూడ్రిల్లు, తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్దమొత్తములు సప్లయి చేయగలము.

# లక్ష్మి సిల్కు హౌస్

## రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింపబడిన ఆధునిక ఫాషన్ వస్త్రములషాపు, అన్నిరకముల నాణ్యమైన గ్యారంటీ కల మిల్లు, చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, వులెన్, టెరివూల్ వస్త్రములు రిటైలుగాను, హోల్‌సేల్‌గాను సరసమైన ధరలకు లభించును.

# M/s. శిష్టా లక్ష్మిపతి శాస్త్రి (ఫరం) ఫోన్ : 77052 Extn.

లక్ష్మి జనరల్ స్టోర్సు మేడమీద 2వ అంతస్థులో

## బ్రాంచి : కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ_2

మావద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్సు, ప్రింటు లాన్సు, చికిన్ ఫుల్‌వాయిల్సు సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు — గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.

# ప్రభుత్వ ఉత్తర్వులు

(బదిలీలపై వివరణ ఉత్తర్వు)

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYATI RAJ DEPARTMENT

Memorandum No. 2280/ESTT.IX/78-1, dt.1-8-78.

Sub: Establishment- Education - Transfer of Teachers working under Panchayat Samithis and Zilla Parishads-Certain Instructions-issued.

Ref: 1) G.O.Ms. No. 57/, P.R. dt: 4-7-77.

2) G O.Ms. No. 704, P.R. dt. 21-6-78

3] Govt. Memo. No. 807/ Estt. IX/78-1. P.R. dt. 19-7-78.

In the G.O. first cited, orders have been issued allowing the Special officers of Panchayat samithis and Zilla parishads to make transfers of teachers as detailed in items 1 to 8 in para 4 of the said order during the period the rules relsting to the transfers of teachers working in Panchayat samithis and Zilla parishads remain in suspension.

According to item 3) in para 4 of the orders issued in G.O, first cited, mutual transfers of teachers between teachers of the same rank teaching the same subject can be effected. But, inspite of the above clear instructions, instances have come to the notice of the Government where some special officers of Panchayat samithis and Zilla parishads have violated the above instructions and resorted to transfers of teachers without keeping in view the subject they teach. It is also observed that special care has not been taken to post subject - wise teachers viz if a mathematics B. Ed. Assistant is transferred, a Mathematics B.Ed. Assistant alone should be posted in his place. Similarly a Social studies Teacher, Science Assistant, Telugu Pandit and Hindi Pandit and so on.

Government reiterate the instructions issued from time to time in this regard and the special officers of Panchayat samithis and Zilla parishads are requested not to resort to irregular transfer of teachers and that transfers should be between the same rank, teaching the same subject. The subject - wise needs of each High school should invariably be kept in view while considering and recommending transfers mutual or otherwise.

The above instructions should be followed scrupulously. Receipt of these instructions should be acknowledged.

Gurudas,
Secretary to Government

To
All Collectors and Special Officers, Zilla Parishads.

---

(జూనియర్ కళాశాల అధ్యాపకులకు తాత్కాలిక సహాయం)

GOVERNMENT OF ANDHRA PRADESH

Intermediate Education- Revision of pay scales of Junior Lecturers - Interim report of the pay revision commissioner - implementation- orders-issued.

Education (v) Department

G.O.Ms. No. 749-Edn. Dated 12-7-1978.

Read the following:-

G.O.Ms. No. 181 G.A. (Spl.A) Depl. dt. 4-3-1978.

ORDER:

The question of Revision of scales of pay of Junior Lecturers has been under consideration of Govt. for the past few months in the Government Order read above, the Government requested the Pay Revision Commissioner to look into the pay structure for the Junior Lecturers and submit and interim report in respect of the pay scales of Junior Lecturers immedialely. The pay revision commisioner has submitted his report recommending an adhoc payment of Rs. 50/- per month on existing scale of pay to each of the Junior Lecturers from 1-4-1978 as an Interim relief.

The Government, after careful consideration, accept the recommendation of the pay revision Rs. 50/- (Rupees fifty only) per month may pe paid to Junior lecturers from 1-4-1978. The interim payment is lumpsum and does not qualify for D.A. and other allowances over it. The adjustment of the interim relief will be considered by the pay revision commissioner for a suitable recommendation to be made in his final report.

3. The orders issued in para 2 above shall be applicable to all the Junior lecturers working in Government and private aided Junior Colleges.

4. The Director of higher education is requested to obtain supplementary grants towards the additional expenditure involved in this regard at the appropriate time.

5 This order issues with the concurrence of Finance &Planning Department U. O. No. 10/JFS/ (PRC) 78. dated 10-7-1978.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

K.M. AHMED,
Secretary to Government.

---

(ఉపాధ్యాయ నియామకాల్లో రేషియో పద్ధతి)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Rules - Municipal Councils and Zilla Parishads-Teachers in econdary Schools - Appointment - Pro. edure-Draft amendment-Published

EDUCATION (G) DEPARTMENT

G. O. Ms. No. 867 dt. 30-8-1978

Read the following:

1. G.O. Ms. No. 417, Panchayat Raj ( Samithi-III ) Dept. Dated 1-4-65.
2. G.O. Ms. No. 1946, Edn , dated 30-10-1968.
3. G.O. Ms. No, 112, Edn., dated 19-2-73.
4. From the Secretary, Chittoor District, Telugu Pandit's - ssociation representation. dt. 19-2-76.
5. From the Director of School Education ( A. P ) Hyderabad. Lr. Rc. No 8 30/G2 75, dt. 15-5-76
6. From tne Director of School Education, ( A. P. ) Hyd Lr. Rc. No. 8330 G2 75 dt. 28-6-1977.
7. From Sri N. Amaranatha Reddy, M. L. A,. letter dated 1-10-1977.

ORDER:

According to rules relating to the constitution of Selection Committee for the posts included in the District cadre as amended in G. O. Ms. No. 417, Panchayat Raj (Samithi. III) Department dt. 1-4-65, issued under the ( A. P. ) Panchayat Samithis and Zilla Parishads Act, 1959 appointment to the posts of all types of teachers in schools under the Zilla Parishads (including specialist teachers), excepting the posts of Headmasters / Headmistress of such schools is by promotion of qualified persons from lower rank (including those working in the primary schools under Panchayat samithis) if they are available and direct recruitment shall be resorted to only when qualified persons in the lower rank in the elementary unit are not available for promotion, and again according to the rules relating to the appointment and punishment of officers and servants under the Municipal Councils has confirmed in G O. Ms. No. 512, Education dated 12-4-78 appointment to the post of a teacher of any category ( including Specialist teachers but excluding Headmasters/Headmistress) in a Secondary School under a Municipal Council is by promotion of qualified person working in the lower Cadre either in the Secondary or Primary School under the Municipal Council An outside can be appointed only when the vacancy cannot be filled up by appointment by promotion of qualified teachers already in service.

2. Several representation have been received by the Government to make a provision in the rules for appointment of teachers by direct recruitment of qualified persons. The Government in consultation with the Director of School Education and after careful examination of the matter hereby order that 50% of the posts of all types of teachers (including specialist teachers but excluding the posts of Headmasters and Headmistress in Secondary Schools under the Zilla Parishad and the Municipal Councils shall be filled in by direct recruitment and the remaining 50% of the posts by promotion of qualified persons from lower ranks (including those working in the primary schools under Panchayat Samithis).

(By order and in the name of the Governor of Andhra Pradesh)

SHAIK MOULA

Deputy Secretary to Government.

---

(ఎన్ ఎస్. ఎ. ఇన్‌స్ట్రక్టర్లకు నూతన వేతనాలు)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Education Department-Supervisors and National Discipline Scheme Instructors appointed by Government of India under National Discipline Scheme-Absorbed into State Government services-Clerification regarding pay scales, and mode of fixation-Amendement to G. O. Ms. No. 1005 Education, dated 30-10-1976- Issued.

Education (S) Department

G.O. Ms. No. 861, dated the 29th August 1978.

Read the following :

i. G.O. Ms. No. 1005-Education Dept dt 30-10-76

ii. G.O. Ms. No. 590-Education Dept. dt. 16-5-78

iii. From the National Discipline Scheme Instructors representation dt. 3-5-1978.

iv. From the Govt. of India Min. of Edn, & S. W., New Delhi, Lr. No. A/12034/15/78-NFC.

ORDER:

The Government have reconsidered the issue of fixing the pay of National Fitness Corps Instructors in the revised D. A. merged scales of pay in view ef the agreement between employees and the Government and in view of the fact, the National Discipline Scheme Instructors (N F.C) have not derived the benefit of the 3rd Pay Commission Recommendations w. e. f. 1-1-73. A decision has since been taken by this Government to suitably amend the orders Issued in para 2 (b) of G. O Ms. No 1005-Education dated 30-10-1976 in supersession of the orders issued in G. O Ms. No. 590 - Education, dated 16-5- 978 and fix the pay of these National Discipline Scheme personnel in the pre-D.A merged scale from the same date under normal rules and to reckon the personal pay element in the pre-D. A. merged scale as pay for the purpose of fixation in the D. A. merged scales.

2. Accordingly, the following amendment is issued to para 2 (b) of G. O. Ms. No. 1005-Education, dated 30-10-76 in supersession of the orders issued in G. O. Ms. No. 590-Education, dt 16-5-78.

AMENDMENT

In G. O. Ms. No, 1005-Education, dt. 30-10-76 for the existing para 2 (b) the following shall be substituted:

"2 (b) (i) their pay shall be fixed tn the State scales of pay under normal rules of pay fixation i. e. F. R 22(a) (ii) by taking into account the service rendered by them under Central Government. If the pay and allowances of any employee after fixation in the State scale of pay are less than the pay and allowances drawn by him on the date of absorption, the difference will be treated as personal pay which will be absorbed into future increase in the emoluments. Further, their pay shall be fixed in the pre-D.A. merged scales initially on 1-11-1975 and then in the D.A. merged pay scales as specified in para 2 (b) (ii) of this order the normal rules and personal pay element in the pre D.A. merged scale shall be reckoned as pay for the purpose of fixation in the D.A. mergsd scales. They shall also be eligible for any increase in pay and allowance which may be granted to the teaching staff under the State Government after 1-11-1975".

2 (b) (ii)

| Name of the post | Revised pay scale (DA merged |
|---|---|
| 1. Physical Education Teachers (N.F.C.) Supervisors. | Rs. 530-30-770-35-1050 |
| 2. Physical Education Teachers (N.F.C. Sr.) Grade-1. | Rs. 530-30-770-35-1050 |
| 3. Physioal Education Teachers )N.F.C. Sr.) Grade-II. | Rs. 320-14-460-15-580 |
| 4. Physical Education Teachers (N.F.C. Jr.) Instructors) | Rs. 290-11-460-15-520 |

3. This orders issues with the cuncurrence of Finance & Planning ( E. E. ) Department-vide their U. O. No 1117/RC.1/78, dated the 26th August 78,

(By order and in the name of the Governor of Andhra Pradesh)
K. M. AHMAD,
Secretary to Government.

———

[ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగుహక్కు గురించి]

Gram: ELECCOM. Telex: No. 3328
NEW DELHI.

SECRETAIAT Of
ELECTION COMMISSION Of INDIA

Niravachan Sadan,
Ashok Road, New Delhl-1.
Dated 25th July, 1978.

No. 16/AP) (2'77 975

To

The General Secretary;
Andhra Predesh United Teachers Federation,
C/o 39-A/Old M.L.A. Quarters,
Hyderabad City, Unit-Hyderabad.
(Andhra Pradesh)

Sir,

I am directed to acknowledge the receipt of your letter dated the 17th July, 1978, regarding the voting right to primary school teachers in biennial election form teachers' constituences to the state legisletive council, addressed to the President of India and copy thereof endorsed to the commission among others.

As the acceptance of your demand may require amendment of the constitution, a copy of your reprsentation has been sent to the Government of India in the Ministry of Law Justice and company affairs (Legislative Department) New Delhi, for necessary action. You may, if you so desire further contact that Ministry in this regard.

Yours faithfully,
(K. GANESAN)
Under Secretary (Legal)

(అడ్వాన్సు ఇంక్రిమెంటు పై వివరణ ఉత్తర్వు)

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION A.P., HYDERABAD

Rc. No. 282/G3/78, Dated: 17-5-1978.

Sub:- Education – Secondary – Revised pay scales of 1974 sanction of advance increments to teachers working Zilla parishad schools for possessing higher qualifications – clarlfication – issued.

Read:- 1. From the Secretary, A.P. Khammam Lr. No. C1/42/1377, dt.23-10-1977.
2. Telegram dated 8-5-7978 from the Secretary, Zilla parishad Khammam.

The Secrtary, Zilla parishad, Khammam has raised the doubts on the following points wiih regard to sanction of advance increments ordered in G.O. Ms. No.928 Education, dated 13-9-1977.

i. Whether the advance increments to the teachers can be sanctioned by the Headmasters of the Zilla parishad secondary schools.

ii. Whether graduate teachers who have been appointed in the S.G.B.T. scale without training qualifications can be given one advance increment or two increments when they acquire B.Ed. Training.

The points raised by the Secretary, Zilla parishad, Khammam are clarified as follows:

Item: 1. The presumption of the secretary, Zilla Parishad, Khammam that the advance increments can be sanctioned by the Headmaster is correct.

Item: 2 The teachers who possess higher training qualifications of B.Ed. are not required to acquire S.G.B.T. qualification to hold the post of secondary grade trained teacher and to earn increments in that post. Therefore such teachers are ellgible for two advance increments (one for B.A. and one for B.Ed) in terms of G O Ms No. 9 28 Education, dated 13-9-77 as indicated under column No 6 against SI. No. 1(c) of of the table in the said G O.

D.V. RAGHAVENDRA RAO,
For Director of School Education.

— —

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Establishment – Education – Panchayat samithis and Zilla parishads – sules relating to the competent authority transfers of teachers – kept in abeyance, secretaries of zilla parishads and Block Dev. officers of panchayat samithis allowed to effect transfer of teachers during the period rules remain in suspension orders issued

PANCHAYAT RAJ (Estt. IX) Department
G. O. Ms. No. 831, Dated 1-8-1978.

Order:

1) G.O.Ms. Nh. 572 P.R. Raj. dt. 4-7-77.
2) ,, 752 ,, 5 8 77.
3) ,, 832 ,, 23-1-77.
4) ,, 1012 ,, 11-10-77.
5) ,, 704 ,, 21-6-78.
6) Govt. Memo No. 2280 Estt. IX/78 – 1 P. R, 1-8-78.

In the G.O.s first to fourth read above orders

allowing the special officers of Zilla parishads and Panchayat samithis to make transfer of during the period when rules relating to transfer of teacher in Panchayat samithis and Zilla parishads remain in suspension have been issued.

Government after giving some thought consider that it would be administrative convenient if the power of transfer is vested with the secretaries of Zilla parishads and Block development officers panchayat samithis. Accordingly Government direct that the secretaries of zilla parishads and Block development officers of panchayat samithis shall henceforth be competent to, effect transfer of teachers within the district panchayat samith to the extent indicated in the Government orders 1st to 4th and 6th read above till the rules in G.O.MS. NO. 429 panchayati raj dated 13-8-1975 are kept in abeyance.

GURUDAS,
Secretary to Government.

---

(ఉద్యోగనియామకమునకు వయసు పొడిగింపు)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Public Services-Recruitment to State and Subordinate Services - Direct Recruitment by the Andhra Pradesh Public Service Commission and Departmental-authorities-Age Concession - Further extension - granted.

GENERAL ADMINISTRATION (SERVICES-A) DEPARTMENT

G.O, Ms, No. 517. Dated the 17th August 1978

Read the fo lowing:

1) G.O. Ms.No. 682, G.A. (Ser.A) dated 18-8-1970
2) G.O. Ms.No. 827, G.A. (Ser.A) dated 21-10-70
3) G.O. Ms.No. 479, G.A. (Ser.A) dated 15-6-1976
4) G.O. Ms.No. 7, G.A. (Ser A) dated 4-1-1977
5) G.O. Ms No. 315, G.A. (Ser.A) dated 27-4-1377
6) G.O, Ms No. 22, G.A, (Ser.A) dated 27-1-1978
7) From the Secretary, A,P. Public service commission, Hyderabad, Lr. No 3935/B1/2/77, dated 4-7-1978.
8) From the secretary, A. P. Public service commission, Hyderabad, Lr. So. 3935 B1/2/77, dated 17-8-1978.

ORDER:

The adhoc rule issued in the G. O. fifth read above relaxing the upper age limits prescribed in the relevant recruitment rules of state and subordinate services uniformly by a period of six years in respect of direct recruitment to be undertaken by the Andhra pradesh public service commission and the departmental authorities ceased to be in force with effect from 1-7-1978. The question whether or not to extend the age concession beyond the said date has been examined in the context of acute unenployment and the adverse effect of the ban on direct recruitment for several years on the unemployed educated youth.

2. Government have, after careful consideration, decided to extend the period of availability of age concession given in the G.O. six cited for a further period of two years on and from 1-7-1978.

3. The following notification will be published in the Andhra Pradesh Gazettee:

NOTIFICATION

In exercise of the powers conferred by the proviso to article 309 of the constitution of India, the Government of Andhra Pradesh hereby makes the following adhoc rule.

RULE

Notwithstanding any thing in the Andhra Pradesh State and subordinate services Rules, or the special rules, the maximum age limit prescribed in the Andhra Pradesh state and subordinate services rules or in the relevant special rules for appointment by direct recruitment to posts in the state and subordinate services (including the posts in the Last Grade Service) under the State Government to be made by the Andhra Pradesh Public service Commission/competent authorities or bodies shall be raised by six years for the purpose of direct recruitment that would be made on or before the 1st July 1980 by the aforesaid authority.

2. The above age concession shall also be made applicable for sponsoring the overaged candidates by the Employment Exchanges who are in their rolle for propose of making temporary appointments provided that the sponsoring of a candidate takes place prior to the terminal date of age concession and that the candidate with the relaxed upper age limit is eligible for the regular direct recruitment.

DILSUKHRAM,
Chief Electroral Officer and Ex-officio Secretary to Government.

---

(పి. యఫ్. నుండి ఎల్. ఐ. సి. ప్రీమియములు కట్టుట గురించి)

PANCHAYATRAJ [PENSIONS-1] DEPARTMENT

Memo No. 203 Pc/78-4. Dated 9-5-1978

The Secretary Zilla Parishad, to Anantapur is informed that through provision for payment of L.I.C premium from G. P. F. accumulation in respect of Government employees was deleted, no such prohibitory order has been issued in respect of the employees in Panchayat Samithis ann Zilla Parishads. Hence the rules issued with G.O. Ms. No. 586 P. R. dated 1-5-65 are deemed to be inforce and as per these rules the Secretary Zilla Parishad, Ananthapur may have to continue to allow the financing of L I.C. policles which were already assigned in the name of the Secretary, Zilla parishad.

He is also informed that in respect of cases were the annual subscriptions to Provident fund accounts are less than the L.I.C. premiums the policies will have to be lapsed at the risk of the employees if the subscribers do not increase their subscriptions to that extents.

GURUDAS,
Secretary to Government.

# సంపాదక లేఖలు

## ప్రమోషన్ అంటే తక్కువ స్కేలు ఫిక్స్ చేయటమా ?

మా జిల్లాలో 1974, 75 సంవత్సరాలకు 281 సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్పెషల్ కేటగిరీపోస్టులు (సెలక్షన్ గ్రేడు)ఇచ్చారు. వీరికి స్కేలు ఫిక్స్‌చేయటంలో ఒక్కొక్క సమితి ఒక్కొక్క విధానం అవలంబిస్తున్నది. శృంగవరపు కోటసమితిలో ఆ ఫిక్సేషన్ ఇలా ఉన్నది. 1974 ఏప్రిల్‌లో పుచ్చుకొంటున్న బేసిక్ జీతం రు340/- అయినప్పుడు వారికి అప్పటి సెలక్షన్ గేడ్ స్టేజి అయిన రు345/-లుగా నిర్ణయించారు. అదే విధంగా 75 ఏప్రిల్‌లో వారికి గూడా రు 350/-లు పుచు కొంటున్న వారికి రు 356/-గా నిర్ణయించారు.

కాని ఆడిట్‌వారు ఈ నిర్ణయాన్ని తప్పుగా చెపుతున్నారు. వారి పద్ధతిప్రకారం కొన్ని సమితుల్లో సెలక్షన్‌గ్రేడ్ వేతననిర్ణయం స్తే ప్రస్తుతం తీసుకొంటున్న దానికంటె తక్కువ వస్తున్నది. నష్టం 1981కి గాని పూడదు. సెలక్షన్‌గ్రేడ్ ప్రమోషన్ అవునా నా? ప్రమోషన్ అయినప్పుడు పాత స్కేలు నుండి కొత్త స్కేలులో తరువాతి స్టేజిలో నిర్ణయించటం న్యాయంకాగా అలా యక తక్కువ స్టేజిలో ఫిక్స్ చేయటం, క్లారిఫికేషన్ల పేరుతో వ్యం చేయటం, టీచర్లను బాధపెట్టడం అన్యాయం.

—మంగిపూడి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి.
శృంగవరపుకోట సమితిశాఖ, విశాఖ జిల్లా.

## న్యాయమా ?

నేను బి.యస్.సి, బి.యిడి. అర్హత గలిగి సెంకడరీ గ్రేడ్ పాధ్యాయునిగా పనిచేయుచున్నాను. మాలాంటి వారికి ప్రారంభ వేతనము రు 250/-గా నిర్ణయించిరి. కాని ఇంటరు ప్యాసు అయి ట్రైనింగ్ అయినవారి ప్రారంభ వేతనము రు290/-గా నిర్ణయించిరి. మేము వారికన్నా ఏ విషయములో తక్కువ? మేము ఇంటర్ చదివిన పిదపే డిగ్రీ చదివి, బి.యిడి. చదివితిమి కదా! ఎక్కువ డబ్బు ఎక్కువ విద్యా సంవత్సరములు మేము చదువుట కొరకే వెచ్చించిన మాకు ఈ అన్యాయమేమిటి ?

—శ్రీ యం శ్రీరామమూర్తి,
యేడిద, తూ. గో. జిల్లా

## రెంటికి చెడిన రేవళ్ళు

తెలంగాణా నుండి 1969 వ సంవత్సరంలో ఆంధ్రప్రాంతా..దిలీ కాబడ్డ ఉపాధ్యాయులు, ఆంధ్ర ప్రాంతంలోని ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు తయారుకాబడినప్పుడు తమ పేర్లు ఆ జాబితాల్లో చేర్చబడకపోవడం వల్లనూ, లేక ప్రత్యేకమైన జాబితాలు తయారు చేయబడకపోవడం వల్లనూ రెంటికీ చెడ్డ రేవళ్ళలా గబ్బిళాల జీవితాలు గడపవలసివస్తున్నది.

తెలంగాణానుండి బదిలీ కాబడే సందర్భంలో "ఉద్యోగుల్లో

# పాఠకుల అభిప్రాయాలు

మనకు స్వాతంత్ర్యం లభించి మూడు దశాబ్దాలు దాటినా, సామాన్య ప్రజానీకం పడే దురవస్థని, పాలకవర్గాల స్వార్థపరతను ఆగస్టు సంచికలో శ్రీ పి. శ్రీహరి, శ్రీ జి. లక్ష్మారెడ్డి తమ తమ గేయాలలో చక్కగా చిత్రీకరించారు వారికి నా అభివందనలు.

—శ్రీ యన్. చక్రపాణి, కల్వకుర్తి.

ఆగస్టు ముఖచిత్రం సెప్టెంబరు 8 ప్రదర్శనను చక్కగా స్ఫురింపజేస్తున్నది. సంపాదకీయం అధ్యాపకులను చైతన్య పూరితుల్ని చేయటానికి దోహదపడింది నియమ నిబంధనల శీర్షిక ప్రతినెలా ఉండాలి. పత్రికకు మేలైన కాగితం వాడండి.

—శ్రీ యన్. విష్ణుమూర్తి, ఎల్లికల్లు.

---

సమైక్యతా సాధన-కృషి సందర్భంగా బదలీలు జరిగే ఉపాధ్యాయులందరికీ తోటి తెలంగాణా - సోదరోపాధ్యాయులకు లభించే సౌకర్యాలు లభించగలవు." అని విద్యాశాఖ ఉన్నతాధికారులు. మంత్రి పుంగవులు వాగ్దానాలు చేసివున్నారు.

ప్రస్తుతం తెలంగాణాలో అర్హత గలిగిన సోదరోపాధ్యాయులు సెలక్షన్‌గ్రేడ్ పోస్టులుగాని ప్రధానోపాధ్యాయులు పదవులు గాని పొందివుండగా వారు నియమింపబడినప్పుడే నియమింపబడి ఆంధ్ర ప్రాంతానికి తరలించబడ్డ ఉపాధ్యాయులు అర్హత పొంది వుండికూడా 'అభివృద్ధి'దశను అందుకోజాలక అనేక యిబ్బందులకు గురికావలసి వస్తున్నది ఈ అన్యాయాన్ని అరికట్టి న్యాయం కల్గింపవలసిందిగా కోరుచున్నాను

—శ్రీ జి. ఆర్. రెడ్డి, పెదకొాదమగుండ్ల,
గుంటూరు జిల్లా


## పాఠ్య పుస్తకాల కొరత – ముద్రణలో నిర్లక్ష్యం

పాఠశాలలు తెరచి మూడునెలలు దాటినా కొన్ని పాఠ్య పుస్తకాలు ఇంతవరకు మార్కెట్‌లో లభించటంలేదు. వ్యాపారులు కొన్ని పుస్తకాలు 'గైడ్స్ కొంటేనే యిస్తామ'ని బాహాటంగా చెపుతున్నారు ఇక ఎక్సర్‌సైజ్ బుక్స్, కాపీలు వెనుకటి సైజు తగ్గించి విపరీత ధరలకు అమ్ముతున్నారు వీటిని కొనలేక పల్లెటూళ్ళలో చదువుకొనే విద్యార్థులు ఎన్నోబాధలకు గురవుతున్నారు.

దొరికిన పుస్తకాలలోకూడా అనేకమైన లోపాలు కన్పిస్తున్నాయ్. పేజీలలో అవకతవకలు, ఎగిరిపోయిన అక్షరాలు, అలికినట్టున్న ముద్రణ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తున్నది. ఓ ప్రక్క ఆలస్యం.... మరో ప్రక్క ముద్రణా స్ఖాలిత్యాలు – ఇదీ పాఠ్య పుస్తకాల తీరు.

—శ్రీ బి రోశయ్య, ప్రధాన కార్యదర్శి,
హుజూర్‌నగర్ సమితి యూనిట్

ublished by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
Editor : M. Venkataratnam



హైద్రాబాదు, పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రులు